


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బుర్ర వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :221 మంగళవారం, డిసెంబర్ 02, 2025, పేజీలు -20 వెల :5/-


# మా దార్శనికతే మా ప్రణాళిక

- ఆదాయాన్ని పెంచుతాం పేదలకు పంచుతాం
- పారదర్శక విధానాలను జాతికి అంకితం చేస్తాం
- మెరుగైన భవిష్యత్ కోసం రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించాం
- కోర్..ప్యూర్.. రేర్‌లుగా తెలంగాణ
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- ఇందుకోసం అన్ని రంగాల్లో ప్రత్యేక విధానాలు
- అందరి భాగస్వామ్యంతో విజన్ డాక్యుమెంట్
- 'తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్'పై ఉన్నతస్థాయి సమీక్ష
- మంత్రులతో కలిసి ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి** :మా పాలసీల ద్వారా ఆదాయాన్ని పెంచుతాం, పేదలకు పంచుతాం' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా పలు రంగాలపై రూపొందించిన పారదర్శక విధానాలను ఈనెల 8,9 తేదీల్లో నిర్వహించబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ -మిగతా2లో



## గ్లోబల్ సమ్మిట్‌కు మోడీ, రాహుల్‌కు ఆహ్వానం

స్వయంగా ఆహ్వానించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అన్ని రాష్ట్రాల సీఎంలు, పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులు, ఇతర రంగాల ప్రముఖులకు కూడా



## హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

**తెలంగాణపత్రికప్రతినిధి:**సీఎం రేవంత్ రెడ్డి సోమవారం వనపర్తి జిల్లాలో పర్యటించారు. మక్తల్ నియోజకవర్గం లోని ఆత్మకూరు(ఎం), అమరచి ంత మున్సిపాలిటీల పరిధిలో రూ. 151.92 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధి లో రూ.15 కోట్లతోమౌలిక వసతు లు, వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం. 2లో




## ఆ రైతుది ఆత్మహత్య కాదు.. ప్రభుత్వ హత్యే

**తెలంగాణపత్రికప్రతినిధి:** కౌలు రైతుల రైతు భరోసాకు సంబంధించి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. కౌలు రైతుల బతుకులకు భరోసా లేకుండా చేస్తోందంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు.ఖమ్మం జిల్లాలో రైతు వీరన్న ఆత్మహత్యపై రియాక్ట్ అయిన మాజీ మంత్రి.. రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రైతుది ఆత్మహత్య కాదని.. ప్రభుత్వ హత్యే అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా2లో

## మేడారం ఆలయ అభివృద్ధి పనులపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

**తెలంగాణపత్రికప్రతినిధి:** మేడారం ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆలయ పనులపై జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ పనులపైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు అధికారులు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు సీఎం రేవంత్‌రెడ్డి. గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. -మిగతా2లో




## తక్కువ రేట్లకే భూములు ధారాదత్తం.. సర్కార్‌పై బీజేపీ నేతల ఫైర్



**తెలంగాణపత్రికప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ సోమవాం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బీజేపీ నేతలు కలిశారు. సర్కార్ తీసుకొచ్చిన హిల్ట్ పాలసీపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు.ఇండస్ట్రియల్‌కు కేటాయించిన భూములను హిల్ట్ పేరుతో రియల్ ఎస్టేట్‌గా మారుస్తూ కోట్ల రూపాయలు అవకతవకలకు తెర లేపుతున్నారని ఆరోపించారు. -2లో

## తొలి రోజు పార్లమెంట్.. అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం



**తెలంగాణపత్రికప్రతినిధి:** విపక్షాల ఆందోళనతో లోక్ సభను మధ్యాహ్నం 12గంటలకి స్పీకర్ ఓంబిర్లా వాయిదా వేశారు. అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రశ్నోత్తరాల సమయంలో కొనసాగించేందుకు సహకరించాలని విపక్ష -2లో



## మరో కేసులో షేక్ హసీనాకు జైలు శిక్ష

**తెలంగాణపత్రికప్రతినిధి:**బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు మరో అవినీతి కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పూర్బాచల్ న్యూ టౌన్ ప్రాజెక్టులో భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఢాకాలోని ప్రత్యేక కోర్టు ఆమెకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. సోమవారం ఈ సంచలన తీర్పును వెలువరించింది.ఇదే కేసులో హసీనా సోదరి షేక్ రెహానాకు ఏడేళ్ల, ఆమె మేనకోడలు, బ్రిటిష్ ఎంపీ తులిప్ సిద్ధిఖీకి రెండేళ్ల జైలు శిక్షను కోర్టు ఖరారు చేసింది. -మిగతా2లో

## గాజాలో ఆగని ఇజ్రాయిల్ మారణకాండ

70 వేల మందికి పైగా మృతి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి** : ఇజ్రాయిల్ మారణకాండ కొనసాగుతూనేవుంది. పాలస్తీనియన్లను లక్ష్యంగా చేసుకొని గాజా స్ట్రిప్‌లో అది సాగిస్తున్న అమానవీయ దాడుల్లో ఇప్పటి వరకు మరణించిన వారి సంఖ్య ఆదివారం నాటికి 7100 దాటింది. క్షతగాత్రుల సంఖ్య 170965కు పెరిగింది. అమెరికా మధ్యవర్తి త్వంతో శాంతి ఒప్పందం అనంతరం కూడా ఇజ్రాయిల్ దాడులు సాగిస్తోంది.ఆదివారం నాటికి గడిచిన 24 గంటల్లో ఇజ్రాయిల్ జరిపిన ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. -మిగతా2లో

## ఫిలిప్పీన్స్‌లో అవినీతికి వ్యతిరేకంగా నిరసనలు

అధ్యక్షుడు రాజీనామా చేయాలని వామపక్షాల డిమాండ్

మద్దతుగా పాల్గొన్న రోమన్ కేథలిక్ మతాధికారులు

**తెలంగాణపత్రికప్రతినిధి:** అవినీతికి వ్యతిరేకంగా నిరసనలతో ఫిలిప్పీన్స్ దద్దరి లి ంది. వామపక్షాల నాయకత్వంలో వేలాది మ ంది భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆదివా రంనాడు దేశ రాజధాని మనీలాలో జరిగినఈ ర్యాలీలో ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి కుంభకోణంలో ప్రమేయం ఉన్న శాసన 2లో




## చందానగర్‌లో అగ్నిప్రమాదం.. గుడిసెలు దగ్ధం

**తెలంగాణపత్రికప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ భవననిర్మాణ సంస్థ వద్ద.. కార్మికులు వేసుకున్న గుడిసెలకు మంటలు అంటుకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.






## ఉమీద్ ఫోర్టల్..జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు నిరాకరణ

**తెలంగాణపత్రికప్రతినిధి:** ఉమీద్ ఫోర్టల్‌తో 'వక్ఫ్ బై యూజర్' సహా వక్ఫ్ ఆస్తులను నమోదు చేసేందుకు గడువు పొడిగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లలో జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే పిటిషనర్లు సంబంధిత వక్ఫ్ ట్రిబ్యునల్‌ను సంప్రదించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. -మిగతా2లో

## హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

-మొదటిపేజీ **తరువాయి:**ప్రియదర్శి జూరాల ప్రాజెక్టు డ్యాం దిగువన హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులకు రూ.121.92 కోట్లతో శంకుస్థాపన.. ఆత్మకూరు మున్సిపాలిటీలో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన.. రూ.15 కోట్లతో అమరచింత మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## మేడారం ఆలయ అభివృద్ధి పనులపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

-మొదటిపేజీ **తరువాయి:** ఆలయ పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దని సూచించారు. మేడారం ఆలయ నిర్మాణంలో చిన్న విమర్శలకు కూడా తావు ఇవ్వొద్దని ఆదేశించారు. గద్దెల సమీపంలో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గద్దెల దగ్గర నాలుగు వైపులా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. గద్దెలకు గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. గుడి చుట్టూరా పచ్చదనం అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు

## తక్కువ రేట్లకే భూములు ధారాదత్తం..

-మొదటిపేజీ **తరువాయి:** మార్కెట్ వాల్యూ కన్నా తక్కువ రేట్లకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. 6 లక్షల 30 వేల కోట్ల విలువైన 9292 వేల ఎకరాల భూములను కేవలం 5 వేల కోట్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా..? పరిపాలన చేస్తుందా.. అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది కాబట్టే ఇండస్ట్రియల్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టి లబ్ధి పొందుతున్నారని వ్యాఖ్యలు చేశారు. హిల్ట్‌కు వ్యతిరేకంగా ఈనెల 7న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపట్టబోతున్నామని ప్రకటించారు. హిల్ట్ పాలసీపై ప్రభుత్వంతో చర్చిస్తానని గవర్నర్ హామీ ఇచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు వెల్లడించారు. హిల్ట్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని.. ప్రభుత్వ వైఫల్యాను వ్యతిరేకంగా 7న నిరసన దీక్ష చేపట్టబోతున్నామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు. కాగా.. రామచందర్ రావుతో పాటు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ ఇతర నేతలు గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## మరో కేసులో షేక్ హసీనాకు జైలు శిక్ష

-మొదటిపేజీ **తరువాయి:** ఢాకా స్పెషల్ జడ్జి కోర్టు-4 న్యాయమూర్తి ఎండీ రబియుల్ ఆలం ఈ తీర్పును ప్రకటించారు. నిందితులు ముగ్గురూ కోర్టుకు హాజరు కాలేదు. కేసులో మరో 14 మంది నిందితులకు కూడా తలా ఐదేళ్ల జైలు శిక్ష పడింది. దోషులైన 17 మందికి లక్ష బంగ్లాదేశ్ టాకాల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. బంగ్లాదేశ్ అవినీతి నిరోధక కమిషన్ (ఏసీసీ) ఈ భూ కేటాయింపుల వ్యవహారంపై మొత్తం ఆరు కేసులు దాఖలు చేసింది. కాగా, ఇదే తరహా అవినీతి ఆరోపణలపై గత నవంబర్ 27న కూడా మరో కోర్టు హసీనాకు 21 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అటు, అల్లర్ల సందర్భంగా మానవత్వానికి వ్యతిరేకంగా ఆదేశాలు ఇచ్చి వందలాది మరణాలకు కారణమయ్యారన్న కేసులో ఆమెకు మరణశిక్ష విధించడం తెలిసిందే.

## గాజాలో ఆగని ఇజ్రాయిల్ మారణకాండ

-మొదటిపేజీ **తరువాయి:** దీంతో శాంతి ఒప్పందం తర్వాతి దాడుల్లో మరణాల సంఖ్య 356కు చేరింది. వాస్తవానికి ఈ ఏడాది అక్టోబర్ 10న కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. కానీ ఇజ్రాయిల్ దాడులు మాత్రం కొనసాగుతూనేవున్నాయి. మరోవైపు గతంలో చేసిన దాడుల వల్ల శిథిలాల కింద చిక్కుకుపోయిన మతదేహాలు బయటకు తీస్తుండడంతో మరణించినవారి సంఖ్య మరింత పెరుగుతోంది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు 70,100 మంది పాలస్తీనీయన్ల ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తరువాత నుంచి లెక్కవేస్తే మొత్తం 352 మంది మరణించినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది.

## తొలి రోజు పార్లమెంట్..అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం

-మొదటిపేజీ **తరువాయి:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ రోజు (డిసెంబర్ 1న) ఉదయం 11 గంటలకు ప్రారంభమైన కొద్దిసేపటికే అధికార -విపక్షాల మధ్య మాటల యుద్ధం చెలరేగింది. బీహార్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో విపక్షాలు ప్రభుత్వాన్ని ప్రశ్నించగా, బీహార్ వైఫల్యానికి పార్లమెంట్ వేదికగా మార్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. విపక్ష పార్టీల నేతల డ్రామాలను దేశ ప్రజలు నమ్మడం లేదు అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ వ్యాఖ్యలపై వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు ప్రస్తావించడం డ్రామానా? పార్లమెంట్ ప్రజల కోసం ఉన్నది.. కీలకమైన అంశాలపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలి అని డిమాండ్ చేసింది. పార్లమెంట్‌లో చర్చలు జరగకుండా డ్రామాలు ఆడేది కేంద్ర సర్కార్ అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

# మా దార్శనికతే మా ప్రణాళిక

-మొదటిపేజీ **తరువాయి:** ఈనెల 8,9 తేదీల్లో నిర్వహించబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా జాతికి అంకితం చేయబోతున్నామని ఆయన తెలిపారు. మెరుగైన భవిష్యత్ కోసం రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్ అనే మూడు భాగాలుగా విభజించామని వెల్లడించారు. 2047 నాటికి మూడు ట్రిలియన్‌ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా అన్ని రంగాలకు ప్రత్యేక విధానాలను, విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని చెప్పారు. వాటి రూపకల్పనలో అందరినీ భాగస్వాములను చేశామని వివరించారు. 'తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ -2047'పై ఆదివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)కి చెందిన ప్రొఫెసర్లు విజన్ డాక్యుమెంట్‌పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులతో కలిసి సీఎం గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ%Ô% గ్లోబల్ సమ్మిట్‌ను ఘనంగా నిర్వహించటం ద్వారా బడా పెట్టుబడులను ఆకర్షిస్తామని, తద్వారా రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తామని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసానిచ్చారు. 2034 నాటికి ఒక ట్రిలియన్, 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. ఇందుకోసం రూపొందించిన ప్రత్యేక పాలసీలను చూసిన వారెవరైనా.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టకపోతే ఏదో కోల్పోయామని భావించే విధంగా పరిస్థితిని కల్పిస్తామని వ్యాఖ్యానించారు. అభివృద్ధిలో పొరుగు రాష్ట్రాలతో కాదు..చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లతో పోటీ పడతామని చెప్పారు. గతానుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలను భవిష్యత్ ప్రణాళికగా మార్చుకుని రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన భవిష్యత్తును అందిస్తామని సీఎం తెలిపారు. సంక్షేమ పథకాలను మరింత మెరుగ్గా అందిస్తామని అన్నారు. తెలంగాణ రైజింగ్ -2047- విజన్ డాక్యుమెంట్ రూపకల్పన కోసం వివిధ రంగాలకు చెందిన నిపుణులు, వివిధ శాఖల అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో పాటు నిటి అయోగ్, ఐఎస్‌బీ సహకారం తీసుకున్నామని చెప్పారు. పాలసీలంటే పారదర్శకంగా ఉండాలిగానీ వాటికి పెరాలసిస్ (పక్షవాతం) రాకూడదు, అలా వస్తే రాష్ట్రానికి నష్టదాయకమని హెచ్చరించారు. పాలసీ పెరాసిస్ వల్ల పెట్టుబడులకు రక్షణ కొరవడి, అభివృద్ధికి విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ, బెంగళూరు, ముంబై తదితర మెట్రో నగరాలు కాలుష్యం, శాంతిభద్రతల వంటి సమస్యలను ఎదుర్కొంటున్నాయని సీఎం గుర్తు చేశారు. భవిష్యత్తులో హైదరాబాద్‌కు, తెలంగాణకు అలాంటి సమస్యలు రాకుండా ఉండేందుకు విజన్ డాక్యుమెంట్‌లో పలు అంశాలు పొందుపరిచినట్టు ఆయన వివరించారు. తెలంగాణ భవిష్యత్‌ను మరింత మెరుగుపరచటం కోసం రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకామని (క్యూర్)గాను, ఓఆర్ఆర్ నుంచి ట్రిబుల్ ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని ఫెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ (ప్యూర్)గాను, ట్రిబుల్‌ఆర్ అవతల నుంచి తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న ప్రాంతాన్ని రూరల్ అగ్రి రీజియన్ ఎకామని (రేర్)గానూ విడగొట్టి, వాటికి అవసరమైన ప్రణాళికలను రూపొందినట్టు తెలిపారు. క్యూర్ ప్రాంతాన్ని పూర్తిగా సర్వీస్ సెక్టార్‌గా మార్చి సంపూర్ణ కాలుష్యరహితంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ఇందుకనుగుణంగా పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలిస్తున్నట్టు చెప్పారు. వరదల సమస్యను తగ్గించేందుకు ఈ ప్రాంతాన్ని ఒక యూనిట్ తీసుకుంటామని, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, మెట్రో విస్తరణ తదితర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నామని వివరించారు. ఇప్పటికే కేంద్రం ట్రిబుల్‌ఆర్‌తోపాటు, బుల్లెట్ ట్రైన్లకు సూత్రప్రాయంగా అంగీకరించిందని సీఎం చెప్పారు. ఒక ప్రాంత అభివృద్ధికి రవాణా కీలకమని, అందుకే రాష్ట్రంలో హైవే, పోర్ట్, ఎయిర్ కనెక్టివిటీని పెంచబోతున్నట్టు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలలో నూతనంగా విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్టు చెప్పారు. దీంతో ఇతర దేశాల నుంచి మన రాష్ట్రానికి దిగుమతులతోపాటు మన ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకు వీలు కలుగుతుందని అన్నారు. ప్యూర్ పరిధి 360 కిలోమీటర్లు కాగా ఇక్కడ మెట్రోతోపాటు ఫార్మా తదితర కంపెనీల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకామనీ (రేర్)లో భాగంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని రేవంత్ రెడ్డి వివరించారు. ఇందుకోసం వ్యవసాయం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహిస్తామని తెలిపారు. విత్తనాలు, కూరగాయలు, పండ్లు పండించటానికి అనువైన భూములు కలిగిన రాష్ట్రం మనదని విశ్లేషించారు. అందుకనుగుణంగా వ్యవసాయానికి అరుదైన పాలసీని ప్రకటించబోతున్నట్టు చెప్పారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తీసుకున్న విధానాలతో దేశంలో ఆకలి సమస్య తీరి, మిగులు ఉత్పత్తి స్థాయికి చేరామన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో పౌష్టికాహార సమస్య ఉందనీ, ప్రతీ పౌరుడికి నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సి ఉందని తెలిపారు. అదే విధంగా విద్య అందరికి అందుబాటులోకి వచ్చిందనీ, ఇక నాణ్యమైన, సాంకేతిక విద్యను అందించాల్సిన తమపై ఉందని చెప్పారు. ఇందుకోసం విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నామని వెల్లడించారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా ఐదు ఉండగా, తాము అనుసరించబోయే విధానాల వల్ల భవిష్యత్తులో అది పది శాతానికి పెరుగుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## గ్లోబల్ సమ్మిట్‌కు మోడీ, రాహుల్‌కు ఆహ్వానం

-మొదటిపేజీ **తరువాయి:** భారత్ ఫ్యూచర్ సిటీలో ఈనెల 8,9 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులను ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యించింది. ప్రధాని మోడీ, పార్లమెం టులో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి ఆహ్వానించనున్నారు. కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులు, దిగ్గజ పారిశ్రామికవేత్తలు, ప్రముఖ ఆర్థికవేత్తలు, క్రీడాకారులు, మీడియా ప్రముఖులు, దౌత్యవేత్తలు, వివిధ రంగాల నిపుణులను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించనుంది. సదస్సుకు ఆహ్వానించే వారి స్థాయికి తగ్గట్టు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు ఆహ్వానాలు అందించనున్నారు. ఇందుకోసం ఆహ్వాన కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేస్తారు. ఎవరిని ఆహ్వానించారు.. ఎవరు ఆహ్వానించారు.. వారి రాకను నిర్ధారించడం, వచ్చే వారికి తగిన వసతులు కల్పించడంతోపాటు వారికి లైజనింగ్ చేసేందుకు ఉన్నతాధికారుల నియామకం ఇలా అన్నింటిని ఆహ్వాన కమిటీ నిర్ధారించనుంది. ఈ ఆహ్వాన కమిటీని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమన్వయం చేయనున్నారు. ఆహ్వానాలకు సంబంధించి వివరాలను డ్యాష్‌బోర్డ్ ద్వారా సీఎం పర్యవేక్షించనున్నారు. వివిధ రంగాలకు సంబంధించి ఇప్పటికే 4,500 మంది ప్రతినిధులకు ఆహ్వానాలు పంపామని.. అందులో వెయ్యి మంది ఇప్పటికే తమ రాకను నిర్ధారించారని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు.

## ఆ రైతుది ఆత్మహత్య కాదు.. ప్రభుత్వ హత్యే: హరీష్ రావు

-మొదటిపేజీ **తరువాయి:** 'కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పి, నేడు వారి బతుకులకు భరోసా లేకుండా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్య అత్యంత బాధాకరం. పురుగుల మందు తాగుతూ.. పండించిన పంటకు ధర రాక, అప్పులు తీర్చే దారిలేక చనిపోతున్నా అని వీరన్న తీసుకున్న సెల్ఫీ వీడియో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు నిదర్శనం. వీరన్నది ఆత్మహత్య కాదు, ప్రభుత్వం చేసిన హత్యనే. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయని ఫలితంగా బతుకులు భారమై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు కౌలు రైతులకు ఏడాదికి రూ. 15,000 రైతుభరోసా ఇస్తామని బాండ్లు రాసిచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేయడం దుర్మార్గం. పండించిన పంటను కొనే దిక్కులేక, మద్దతు ధర రాక, దళారుల దోపిడీకి రైతులు బలవుతున్నారు.సెల్ఫీ వీడియోలో వీరన్న చెప్పిన మాటలకైనా ఈ ప్రభుత్వానికి చలనం వస్తుందా? ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారు? మీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు? రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటనలో కౌలు రైతు బానోతు వీరన్న కుటుంబాన్ని పరామర్శించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులెవరూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని చేతులు జోడించి విన్నవిస్తున్నాం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా పోరాటం చేద్దాం.. మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుంది. వచ్చేది కేసీఆర్ గారి ప్రభుత్వమే.. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయి... ఎవరూ అధైర్యపడకండి' అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ట్వీట్ చేశారు.

## ఫిలిప్పీన్స్‌లో అవినీతికి వ్యతిరేకంగా నిరసనలు

-మొదటిపేజీ **తరువాయి:** అవినీతి కుంభకోణంలో ప్రమేయం ఉన్న శాసన సభ్యులు, ఉన్నతాధికారులపై త్వరగా విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ద్వీప సమూహాల దేశమైన ఫిలిప్పీన్స్‌లో వరదలు, తుపాన్‌లు వంటి ప్రకృతి వైపరీత్యాలు సర్వసాధారణమైతే వీటివల్ల జరిగే నష్టం కన్నా దానికి మించి వాటి పేరుతో జరిగే అవినీతి ప్రజలకు మరింత నష్టం చేస్తుంది. ఇలా అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. వరదలు, తీవ్రమైన తుపాన్‌ల సహాయక చర్యల పేరుతో నాసిరకం, లోపభూయిష్టమైన నియంత్రణ చర్యలు చేపట్టి కోట్ల రూపాయలను శాసన సభ్యులు, అధికారులు దండుకుంటున్నారని, అనేక ప్రాజెక్టులను ప్రకటించి వాటిలో భారీ అవినీతికి పాల్పడుతున్నారని ఆందోళనకారులు విమర్శించారు. దీనికి బాధ్యత వహిస్తూ అధ్యక్షులు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

**భారీగా పోలీసుల మోహరింపు**

మనీలా మహానగరంలో ర్యాలీని అడ్డుకోవడానికి దాదాపు 17 వేలమంది పోలీసులను ప్రభుత్వం మోహరించింది. అడుగడుగునా అనేక ఆటంకాలు సృష్టించినా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ప్రజాస్వామ్య దేశమైన ఫిలిప్పీన్స్‌లో ఈ మధ్య కాలంలో దోపిడీ ఆరోపణలపై ఇద్దరు అధ్యక్షులు పూర్తిగా పదవీచ్యుతులయ్యారు. అయితే దేశంలో జరుగుతున్న ఉద్యమాలపై సైన్యం స్పందించింది. "ఫిలిప్పీన్స్ సాయుధ దళాలు స్థిరత్వానికి స్తంభంగా, ప్రజాస్వామ్యానికి దృఢమైన సంరక్షకుడిగా ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం" అని సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. మరోవైపు దేశవ్యాప్తంగా ఉన్న రోమన్ కాథలిక్ చర్చిలు ఆదివారం జరిగిన అవినీతి వ్యతిరేక నిరసనకు మద్దతు తెలిపాయి. చర్చి మతాధికారులు కూడా నిరసనలో పాల్గొన్నారనీ, చర్చిలకు సంబంధించిన వారు తెల్లటి దుస్తులు ధరించి దాదాపు 5 వేలమంది ప్రదర్శనలో భాగమయ్యారని పోలీసులు తెలిపారు.

## ఉమీద్ ఫోర్టల్..జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు నిరాకరణ

-మొదటిపేజీ **తరువాయి:** అన్ని వక్ఫ్ ఆస్తులను జియో-ట్యాగింగ్ చేసిన తర్వాత డిజిటల్ జాబితాను రూపొందించడానికి జూన్ 6న కేంద్రం యునిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్, ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ (ఉమీద్) పోర్టల్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పోర్టల్ ఆదేశం ప్రకారం.. దేశవ్యాప్తంగా నమోదైన అన్ని వక్ఫ్ ఆస్తుల వివరాలను ఆరునెలల్లోపు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలి. పోర్టల్ లోపభూయిష్టంగా ఉందని, అప్‌లోడ్ చేసినపుడు వివరాలను నమోదు చేయడం లేదని పిటిషనర్లు వాదించారు. డిసెంబర్ 5తో గడువు ముగుస్తుందని, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోకపోతే భారీ ఆస్తినష్టం జరుగుతుందని వారు పిటిషన్‌లో పేర్కొన్నారు. వక్ఫ్ వివరాలను అప్‌లోడ్ చేసే సమయాన్ని మరో ఆరు నెలలు పొడిగించడం ద్వారా యునిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్, ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ యాక్ట్, 1995లోని సెక్షన్ 3బి(1)ని తిరిగి రాయలేమని ధర్మాసనం పేర్కొంది. ఈ ప్రక్రియలో తిరిగి ఇబ్బందులు ఎదురైతే భవిష్యత్తులో సుప్రీంకోర్టులో దరఖాస్తు దాఖలు చేసుకునే స్వేచ్ఛను సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కోరారు. ఏదైనా సమస్య ఎదురైతే సుప్రీంకోర్టును ఆశ్రయించే స్వేచ్ఛ తమకు ఉందని జస్టిస్ దత్తా వ్యాఖ్యానించారు.

# వడ్డేపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉంచుతా

- ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయి.
-పదేళ్ల పాలకుల ఇంటి చుట్టూ ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి పనులు.
-1.65 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే నాయిని..

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్





ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వడ్డేపల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున 60 వ డివిజన్ వడ్డేపల్లిలోనో ముదిరాజ్ కాలనీ, ముస్లిం కాలనీలో మరియు SBH బ్యాంక్ కాలనీలో సుమారు 1.65 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు, సీసీ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన మరియు పూర్తి అయినా సీసీ రోడ్లను ప్రారంభించారు. ఆయా కాలనీలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే నాయిని, స్థానిక ప్రజలను, కాలనీ పెద్దలను మమేకం చేస్తూ పర్యటన చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు.ఎక్కడ కూడా అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి ముఖ్యమైన ఎజెండా గా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.కొన్ని ప్రాంతాల్లో ప్రజల సహాయ సహకారాలు అవసరమని కొద్దిపాటి ఓర్పుకు అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయని గుర్తు చేశారు. ఇప్పటికే 70-80 శాతం మేర పనులు పూర్తయ్యాయని రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉండి వడ్డేపల్లిలో కనీస అభివృద్ధి పనులు చేయకపోవడం వారి అసమర్థతకు నిదర్శనం అని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనతికాలంలోనే మాజీ ప్రతినిధులు కాలనీలను సైతం అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, మాజీ కార్పొరేటర్ నాగరాజు, దివిజన్ అధ్యక్షులు పున్నం, నాయకులు సమ్మయ్య, సుధాకర్, రవీందర్, మేరీ, విజయ్, నవీన్ మరియు అధికారులు, కాలని పెద్దలు పాల్గొన్నారు.

# కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

-కామారెడ్డి లో ఘనంగా పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 01 ( తెలంగాణ పత్రిక )



కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు పున్న రాజేశ్వర్, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గజ్జల బిక్షపతి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో పోలీసు కిష్టయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్, బిక్షపతి లు మాట్లాడుతూ ముదిరాజుల ను బీసీ డీ గ్రూపు నుంచి బీసీ ఏ గ్రూపునకు కు మార్చిన జీవోను పునరుద్ధరించాలని కోరారు. పోలీసు కిష్టయ్య మలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసాడని, తన ప్రాణాలను సైతం తెలంగాణకు అర్పించాడని వారు కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు, బీసీ జేఏసీ కో కన్వీనర్ నీల నాగరాజు మాట్లాడుతూ పోలీస్ కిష్టయ్య ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కామారెడ్డి జిల్లాను పోలీస్ కృష్ణయ్య జిల్లాగా మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు భూపాల్ గోపాల్, బట్టు సుశీల్, కనకంటి రాజు, మాణిక్యరాములు, ముదిరాజ్ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 1

జగిత్యాల పట్టణ 1 వ వార్డులో 5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులను పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.వెంట మాజీ కౌన్సిలర్ కూసరి అనిల్, నాయకులు,వార్డ్ ప్రజలు తదితరులు ఉన్నారు.11 వ వార్డులో 11 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.11 వ వార్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి ఓపీ రిజిస్టర్ పరిశీలించి మందులు,ల్యాబ్ రిపోర్టులు, సదుపాయాలు వివరాలు అడిగి తెలుసుకునీ,ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వ్యాధిగ్రస్తులకు, ప్రజలకు నిత్యం ఎయిడ్స్ వ్యాధి పై తీసుకుంటున్న అవగాహన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ ను సందర్శించి మౌలిక సదుపాయాలు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని,సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంఎల్ఏ సంజయ్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిఇ ఆనంద్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ కౌన్సిలర్ లు బాలే శంకర్,డిష్ జగన్, పంబాల రాము,దుమాల రాజ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసమే నూతన విద్యుత్ ప్రాజెక్టులు

-ఆర్థికాభివృద్ధి విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడింది.
-విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 1



రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి విద్యుత్ ఉత్పత్తి పై ఆధారపడి ఉంది.తెలంగాణ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం.ఉచిత విద్యుత్ అమలుతో వ్యవసాయం విద్యుత్ అధిక వినియోగం అవసరం అని రాష్ట్ర విభజనలో రాష్ట్రం పై భారం వేయకుండా కేంద్రం 2400 మెగా వాట్స్ కేటాయించింది.రాబోయే ఇరవై ఏళ్ల లో అవసరమయ్యే విద్యుత్ వినియోగం పరిగణలోకి తీసుకొని,ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.సోలార్,నీటి వనరులు ద్వారా చేపట్టే విద్యుత్ ఉత్పత్తికి తక్కువ వ్యయం అవుతుంది. థర్మల్ విద్యుత్ అధిక వ్యయం తో కూడుకున్నప్పటికీ గ్యారంటీ విద్యుత్.మెగా పవర్ పవర్ ప్రాజెక్ట్స్ రామగుండం,పాల్వంచ, మక్తాల్ వద్ద ఏర్పాటు చేస్తున్నారు.బొగ్గు లభ్యత ఉన్న స్థానంలో విద్యుత్ ఉత్పాదన ఏర్పాటు చేయాలి. రామగుండంలో జెన్ కో ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలనీ రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేశారు.2014 లో యాదాద్రి పవర్ జనరేషన్ ప్రతిపాదన చేశారు. రామగుండం లో విద్యుత్ ఉత్పతి వ్యయం తక్కువగా ఉంటది.యాదాద్రి కన్నా రామగుండంలో విద్యుత్ నిర్మాణ వ్యయం తగ్గుతుంది.ప్రస్తుత విద్యుత్ యూనిట్ ధర భవిష్యత్ ధరతొ పోల్చడం ఏమిటి.విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాలను ప్రతిపక్షాలు విమర్శిస్తున్నారు.ప్రతి అంశాన్ని విమర్శించడం సరికాదు, నిర్మాణాత్మకంగా ఆలోచించాలి. భవిషత్ తరాల కోసం వినియోగం కోసం రామగుండంలో 2400 మెగా వాట్ ల ఏర్పాటు చేస్తున్నాం.మూసి వేసిన బీ థర్మల్ ప్లాంట్ స్థానంలో మరో ప్లాంట్ ఏర్పాటు రామగుండం ప్రాంత ప్రజల ఆకాంక్ష.రాష్ట్ర ప్రభుత్వం భవిషత్ తరాల అవసరాల కోసం ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తుంటే ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజా పాలన ఉత్సవాలను అడ్డుకునే ప్రయత్నం చేయొద్దు.నిత్యావసరాల వస్తువుల పంపిణీ మాదిరి చీరల పంపిణీ కూడా నిరంతరం కొనసాగుతున్న ప్రక్రియ.చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిలిపి వేయడం సరికాదు.ఎన్నికల సంఘం పునః సమీక్షించి, చీరల పంపిణీ పై ఆంక్షలు తొలగించాలి.చీరల పంపిణీ యధావిధిగా కొనసాగేలా చర్యలు చేపట్టాలని జీవన్ రెడ్డి కోరారు.డిసెంబర్ 25 గడువు లోగా లబ్ధిదారులు ఇళ్ళలోకి చేరాలని లేఖ రాసిన.డబుల్ బెడ్రూం లో అన్ని సౌకర్యాలు కల్పించిన. విద్యుత్ సౌకర్యం, మిషన్ భగీరథ ద్వారా నీటి వసతి కల్పించినాము గత ఎన్నికల కన్న రెండు మాసాల ముందు మౌలిక వసతులు కల్పించకుండానే ఎన్నికల్లో లబ్ది పొందేలా ఇల్లు పంపినీ చేశారు.పట్టణంలో అనుమతులకు భిన్నంగా నిర్మించిన నిర్మాణాలు తోలగించాలని మాజీ మంత్రి జీవన్ అన్నారు.

# క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం

-విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి
-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
-బీరంగూడలో ఘనంగా ముగిసిన 4వ వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలు
-విజేతలకు సొంత నిధులచే రెండు లక్షల రూపాయల నగదు బహుమతులు అందజేత

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక






ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, ఇందుకు తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ బాలాజీ ఫంక్షన్ హాలులో వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 4వ ఓపెన్ స్టేట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు రెండు లక్షల రూపాయల సొంత నగదు తో నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి పోటీలకు పటాన్చెరు వేదికగా నిలవడం సంతోషకరమన్నారు. నేటితరం యువత మొబైల్ ఫోన్లు, డ్రగ్స్, బెట్టింగ్లు, రీల్స్ అంటూ తమ విలువైన యవ్వనాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యం నుండే పిల్లలకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించడంతోపాటు.. నిరుపేద క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఐదు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని.. పటాన్చెరులో ఏడు కోట్ల యాభై లక్షల రూపాయలతో మైత్రి స్టేడియం ఆధునికరించడం జరిగిందని గుర్తు చేశారు. స్వతహాగా క్రీడాకారుడైన తాను.. క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. క్రీడ పోటీల నిర్వహకురాలు ఇంటూరి రేఖను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, శ్రీకాంత్, షకీల్, రాధ, రంజన్, వర ప్రసాద్, క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై మున్సిపల్ పోలీస్, రెవెన్యూల సహకారంతో కూల్చివేతలు

కామారెడ్డి, డిసెంబర్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మున్సిపల్ స్థలాలను అక్రమంగా కబ్జా చేసి కట్టడాలు చేపట్టిన వాటిపై మున్సిపల్ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. అక్రమ కట్టడ దారులకు నోటీసులు జారీ చేసి పోలీసులు, రెవెన్యూ అధికారుల సహకారంతో కూల్చివేత చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం కామారెడ్డి పట్టణంలోని వీక్లీ మార్కెట్లో గల సర్వే నంబర్ 6లో కొంతమంది చేపట్టిన అక్రమంగా కట్టడాలను జెసిబిలతో కూల్చివేశారు. కల్లు దుకాణం, ఇసుక కుప్పల అమ్మకం తదితర వ్యాపారాల కోసం ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్లను తొలగించారు. ఇక్కడ 50 ఏళ్లుగా జీవిస్తున్న తమ దుకాణాలను, రేకుల షెడ్లను తొలగించడం సరైనది కాదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్కు సంబంధించిన స్థలంలోనివే కాకుండా పక్కన ఉన్న దుకాణాలను కూడా తొలగించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## విద్యార్థినులకు రవాణా సౌకర్యం కల్పించాలని వినతి

కామారెడ్డి ,డిసెంబర్ 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా కేంద్రంలోని ఎన్జీవోస్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని సుమారు 50 మంది విద్యార్థినులు ఎస్సీ, ఎస్టీ ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్నారు. ప్రతిరోజు సుమారు 2 కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్తున్నారు. మార్గమధ్యలో సాయంత్రం రద్దీగా ఉండే రోడ్డుని దాటుకుని వెళ్ళాల్సి వస్తుంది. ఈ సమయంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ప్రాథమిక స్థాయిలో ఉన్న విద్యార్థినులకు భద్రత దృష్ట్యా ఇబ్బందులు ఉన్నందున వీరికి రవాణా సౌకర్యం కల్పించాలని సోమవారం బీసీ విద్యార్థి సంఘం నాయకులు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించి రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సభావత్ వినోద్ చౌహాన్ పాల్గొన్నారు.

## ములుగు జిల్లా బీజేపీ ఇంచార్జ్ గా డాక్టర్ కొరదాల నరేష్ నియామకం

కూకట్పల్లి డిసెంబర్ 1 (తెలంగాణ పత్రిక)



భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా ఇంచార్జ్ గా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కొరదాల నరేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నరేష్ ను జిల్లా కార్యదర్శి కళ్యాణి దుర్గాప్రసాద్, లంగటి నరేందర్ రెడ్డి, అరుణ్, నర్సింగ్ రావు, గోపాల్ రావు, అక్కినపల్లి సాయి, వేణు, వీరాచారి, కృష్ణంరాజు, మమత, నీరజ, దేవా, వేణుగోపాల్, శ్రీనివాస్ లతో కలిసి వివేకానందనగర్ 122 డివిజన్ బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి, పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి రేపన్ రాజు ప్రభృతులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ నరేష్ మాట్లాడుతూ, రాష్ట్ర పార్టీ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ములుగు జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం పని చేస్తానని చెప్పారు. కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని నింపడానికి తను ఎప్పుడు ముందుంటానని, పార్టీ నిర్ణయించిన ఏ పనైనా చేయడానికి తాను సిద్ధంగా ఉంటానని తెలిపారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ములుగు జిల్లాలో బిజెపి పార్టీ తరఫున అత్యధిక సంఖ్యలో సర్పంచులను, వార్డ్ మెంబర్లను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. తనకు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం కు, మంత్రులకు ఎన్నికల కోడ్ వర్తించదా?

-ఎలక్షన్ కమిషన్ స్పందించి సీఎం పర్యటనను నిలిపి వెయ్యాలి.
-జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 1

రాష్ట్ర ముఖ్యమంత్రికి,మంత్రులకు ఎన్నికల కమిషన్ నియమావళి వర్తించద అని జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత ఎలక్షన్ కమిషన్ ను ప్రశ్నించారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ నవంబర్ 26 వ తేదీ సాయంత్రం నుండి కోడ్ అమలుపై ఎలక్షన్ కమిషన్ స్పష్టత ఇవ్వగా, రాష్ట్రం లో స్థానిక ఎన్నికల కోడ్ అమలులో ఉండగా సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పేరుతొ జిల్లాల పర్యటన చేయడం ముమ్మాటికీ కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు.రాజ్యాంగ బద్ధమైన కుర్చీలో కూర్చొని రాజ్యాంగ సంస్థలపై కనీసం విశ్వాసం,గౌరవం లేకపోవడం,వాటికి విలువ ఇవ్వకపోవడం సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తులకు తగదన్నారు. ప్రభుత్వ సొమ్ముతో అర్బన్ ఏరియాల్లో అభివృద్ధి పనుల నెపంతో గ్రామాల నుండి జనాలను పోగేసి మీటింగ్ లు పెట్టి,ప్రభుత్వం తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించాలనే ప్లాన్ వేశారని ఆరోపించారు.ఎన్నికల కమిషన్ పనితీరును అపహాస్యం చేసేలా,కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలనే భావనతో కార్యక్రమం రూపొందించుకోవడం సరికాదన్నారు.ఎన్నికల కమిషన్ స్పందించి తక్షణమే సిఎం పర్యటన నిలిపి వేసేలా ఆదేశాలు ఇవ్వాలని కేసీఆర్ నాయకత్వంలో,జగిత్యాల బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు, శీలం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## నాణ్యత ప్రమాణాలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తాం : రోజాదేవి

కూకట్‌పల్లి డిసెంబర్ 1 (తెలంగాణ పత్రిక)



వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ వన్, కమల ప్రసన్న నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో సుమారు 35 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను 122 డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజాదేవి మాట్లాడుతూ, సిమెంట్ రోడ్డు పనులను వీలైనంత తొందరగా నాణ్యతతో వేసి క్యూరింగ్ కూడా చేసే విధంగా చూడాలని ఏఈ నిఖిల్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కుల పెద్ద భాస్కరరావు, శ్రీశైలం గౌడ్, ఆంజనేయులు, వెంకటేష్ గౌడ్, చలమయ్య, జగదీష్ గౌడ్, రవీందర్రావు, విద్యాసాగర్, మోహన్ రావు, జై, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్సీయల్ పాఠశాలల ముందు వెలుస్తున్న వైన్స్ షాప్ల పై చర్యలు తీసోకండి

**-బి ఆర్ ఎస్వీ పోతు అనిల్ కుమార్**

వేములవాడ, డిసెంబర్,01, తెలంగాణ పత్రిక.



బి ఆర్ ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ.వేములవాడ పట్టణంలో వైన్ షాపులు ప్రభుత్వ నిబంధనలకు వెతిరేకంగా వెలుస్తున్నాయిని పాఠశాలల కళాశాలల సమీపంలో పెడితే వాటి పై చర్యలు తీస్కొని వాటి ఎన్ ఓసిలను రద్దు చేయాలిని వేములవాడ కోరుట్ల బస్టాండ్ దగ్గరలో ఒక వైన్ షాప్ రెసిడెన్సీయల్ పాఠశాల కు అతి సమీపంలో వెలుస్తుందిని వెంటనే పరశీలన చేసి షాప్ యొక్క దూరని పెంచి పెట్టుకునేలా చర్యలు తీసుకోవాలిని నిత్యం రాత్రి పూట విద్యార్థులకు ఇబ్బందులు ఎదురుకునేలా పరిస్థితి వచ్చే విధంగా షాపులు వుంటే వాటి పై చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్వి ఆధ్వర్యంలో వినతిపత్రం అబ్కారి శాఖ ఎస్ ఐ కి ఇవ్వడం జరిగిది.చర్యలు తీస్కొని పక్షంలో ఏస్పీ దృష్టికి తీసుకువెళతాంని చెప్పడం జరిగిది కార్యక్రమం తుమ్మల దిలీప్. రాకేష్. గూపు మధు. రాకేష్. శివ లు పాల్గొన్నారు.

## బొల్లారం మున్సిపాలిటీని GHMCలో విలీనం చేయకూడదని కలెక్టర్‌కు వినతి స్థానిక నాయకుల సమగ్ర ప్రతిపాదన

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక



బొల్లారం మున్సిపాలిటీ ప్రజల అభిప్రాయం మేరకు, మున్సిపాలిటీని GHMCలో విలీనం చేయకుండా, స్వతంత్ర మున్సిపాలిటీయే కొనసాగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, బొల్లారం మాజీ చైర్‌పర్సన్ కొలన్ రోజాబాల్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. స్థానిక ప్రజల అవసరాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, బొల్లారం ప్రత్యేక భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని మున్సిపాలిటీ కొనసాగడం అత్యవసరమని ఆమె వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ వినతిపత్రం అందజేసిన కార్యక్రమంలో బొల్లారం మాజీ కౌన్సిలర్లు బి. సంధ్యా జైపాల్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టి. సాయికిరణ్ రెడ్డి, శైలజ పుండరికం, మన్నే సతీష్ ముదిరాజ్, బీరప్ప యాదవ్, వి. శ్రీకాంత్ యాదవ్, ప్రభు నాయక్, బొల్లారం మాజీ ఎంపీటీసీ అరూర్ రత్నం మరియు మాజీ వార్డ్ మెంబర్ శారదా పాల్గొని మున్సిపాలిటీ కొనసాగింపుకు మద్దతు తెలిపారు. స్థానిక ప్రజలు, మున్సిపల్ నాయకుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## భీమేశ్వర స్వామి ఆలయంలో లోక కళ్యాణం, విశ్వశాంతి కోరి ఈవో ప్రత్యేక పూజలు

వేములవాడ,డిసెంబర్, 01, తెలంగాణ పత్రిక.



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో లోక కళ్యాణం, విశ్వ శాంతి కోరి ఆలయ ఈవో రమాదేవి స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శాంతి హోమం కూడా నిర్వహించారు.

# ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికల బరిలో కేతిపెల్లి శిరీష

**- మాజీ ఎంపీటీసీ గా అనుభవం**
**-శిరీష భర్త తిరుపతిరెడ్డి గండ్ర సత్యనారాయణ రావుకు ముఖ్య అనుచరుడు**
**-శిరీషకే పట్టం కట్టేందుకు సుముఖంగా ఉన్న గ్రామస్తులు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (తెలంగాణ పత్రిక, )



30 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన ఆ దంపతులు గ్రామ ప్రజల క్షేమమే వారి ఊపిరిగా..ఎవరికి ఏ ఆపద వచ్చిన తామున్నామంటూ..ప్రజలకు తోడు నీడలా ఉండే కేతిపెల్లి తిరుపతిరెడ్డి విద్యార్థి దశ నుంచే జాతీయ భవాలు కలిగిన ఏబీవీపీలో చేరి విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ..రాజకీయరంగంలో అరంగేట్రం చేశారు. బిజెపిలో క్రియాశీలకంగా పనిచేసిన ఆయన బిజెపి మండల అధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా అనేక హోదాల్లో పని చేశారు. ఆయన మండల అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు దీటుగా సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు సభ్యుల స్థానాలను అధికంగా కైవసం చేసుకొని బిజెపి పార్టీ ప్రతిష్టతను పెంచే క్రమంలో..తన సతీమణి కేతిపెల్లి శిరీషను ఆకినపల్లి ఎంపీటీసీగా భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు. ఇప్పలపల్లి గ్రామపంచాయతీ ఏర్పాటు కోసం ప్రజలతో కలిసి ఉద్యమాలను నిర్వహించాడు. ఉద్యమాలకు తలొగ్గిన నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పలపల్లిని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో గండ్ర సత్యనారాయణ రావు చూపు కేతిపల్లి తిరుపతిరెడ్డిపై పడింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భూపాలపల్లి శాసనసభ్యునిగా పోటీ చేస్తున్న గండ్ర సత్యనారాయణ రావు ప్రజలలో ఇమేజ్, ప్రజాదారణ కలిగిన ఆ ఇద్దరు దంపతులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజల కోరిక మేరకు ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుండి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు ముఖ్య అనుచరుడిగా ఉంటూ..పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ..గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నాడు. కాగా ఇప్పలపల్లి గ్రామపంచాయతీ జనరల్ మహిళకు రిజర్వుడు కావడంతో ఎమ్మెల్యేకు ముఖ్య అనుచరుడుగా ఉన్న కేతిపెల్లి తిరుపతిరెడ్డి సతీమణిని ఎలాగైనా సర్పంచ్ గా గెలిపించుకుంటేనే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని భావించిన ప్రజలు తన సతీమణిని నిలబెట్టేలా తిరుపతిరెడ్డిపై ఒత్తిడి పెంచారు. ప్రజల అభీష్టం మేరకు ఆయన తన సతీమణిని సర్పంచ్ గా ఎన్నికల బరిలో నిలిపారు. రాజకీయ అనుభవం, గండ్ర సత్యనారాయణ రావుకు ముఖ్య అనుచరుడు కావడంతో గ్రామాన్ని సుందరీకరణ చేసేందుకు ఆయనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని, ప్రజలు ఆశీర్వదించి తన సతీమణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామస్తుల సహకారంతో, గ్రామ ప్రముఖుల నిర్ణయం మేరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ..గ్రామంలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని, ముఖ్యంగా ఇప్పలపల్లి గ్రామాన్ని మరో గంగాదేవిపల్లిగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి శిరీష ప్రజలకు హామీనిచ్చారు.

# రసాయన శాస్త్రంలో పనస మహేష్ కు పీహెచ్డీ

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబరు 1 తెలంగాణ పత్రిక



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి పనస మహేష్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'కార్బాక్సమైడ్, సల్ఫోనామైడ్ ఉత్పన్నాల సంశ్లేషణ, లక్షణం, యాంటీప్రొలిఫెరేటివ్, సైటోటాక్సిక్ కార్యకలాపాల మూల్యాంకనం'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ మహేష్ క్యాన్సర్ పరిశోధనలో అంతర్లీనంగా ఉన్న కీలక సవాళ్లను, ముఖ్యంగా క్యాన్సర్ రకాలలో దాని సంక్లిష్టత, వైవిధ్యాన్ని పరిష్కరించడంపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. తేలికపాటి ప్రతిచర్య పరిస్థితులలో వాణిజ్యపరంగా లభించే రసాయనాలను ఉపయోగించి నూతన 1-ఫినైల్ సైక్లోప్రొపేన్ కార్బాక్సమైడ్ ఉత్పన్నాలు, పైరజోల్-4-సల్ఫోనామైడ్ ఉత్పన్నాలను ఉత్పత్తి చేయడానికి లీనియర్ సింథటిక్ వ్యూహాన్ని అభివృద్ధి చేసినట్టు వివరించారు. ఈ సమ్మేళనాలను అధునాతన విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి పూర్తిగా వర్గీకరించారన్నారు. సెల్ టైటర్-గ్లో లుమినిసెంట్ ఎబిలిబిలిటీ అస్సేను ఉపయోగించి యూ937 హ్యూమన్ మైలోయిడ్ లుకేమియా కణాలపై వాటి యాంటీప్రొలిఫెరేటివ్, సైటోటాక్సిక్ కార్యకలాపాల కోసం సంశ్లేషణ ఉత్పన్నాలను మూల్యాంకనం చేసినట్టు తెలిపారు. మైటోమైసిన్-సి సానుకూల నియంత్రణగా పనిచేస్తోందన్నారు. సమ్మేళనాలు విషపూరితం కాకుండా గణనీయమైన యాంటీప్రొలిఫెరేటివ్ కార్యకలాపాలను ఈ ఫలితాలు చూపించాయని, క్యాన్సర్ సంబంధిత అనువర్తనాలలో మరింత అన్వేషణకు వాటి సామర్థ్యాన్ని ప్రదర్శించినట్టు పేర్కొన్నారు. డాక్టర్ మహేష్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బీజేపీ జిల్లా ఇంచార్జ్ గా నియమితులైన కాంతారావుకు శుభాకాంక్షలు తెలిపిన అల్లూరి రామరాజు

కూకట్‌పల్లి డిసెంబర్ 1 (తెలంగాణ పత్రిక)



నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ గా నియమితులైన కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే మాధవరం కాంతారావును వివేకానందనగర్ కాలనీలోని నివాసంలో మేడ్చల్ జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ, బీజేపీ విలువలతో కూడిన పార్టీ అని, పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి తగిన ప్రాధాన్యత లభిస్తుందన్నారు. నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ గా మాధవరం కాంతారావుకు బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు ఈ సందర్భంగా అల్లూరి రామరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వీరమల్ల కేశవరావు, జిల్లా కార్యదర్శి మణిభూషణ్ చారి, హైదర్ నగర్ 123 డివిజన్ బీజేపీ అధ్యక్షులు జి.అరుణ్ కుమార్, సీనియర్ నేత డి.నర్సింగ్ రావు, రాంరెడ్డి, సి.మమత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు బిగ్ షాక్: కేటీఆర్ సమక్షంలో

# బీఆర్ఎస్‌లో చేరిన భక్షి నాయక్

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 01:

ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు మరింత బలం ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జన్నారం మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు భక్షి నాయక్ సోమవారం బీఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి) పార్టీలో చేరారు.

**కేటీఆర్ స్వాగతం:**

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామారావు) సమక్షంలో భక్షి నాయక్ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన భక్షి నాయక్‌కు కేటీఆర్ స్వయంగా గులాబీ ఖండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**జాన్సన్ నాయక్ నాయకత్వంలో చేరిక:**

ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ నాయకత్వంలో ఈ చేరిక జరిగింది. భక్షి నాయక్ పార్టీలో చేరడం ద్వారా ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ మరింత బలపడిందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు.

**పార్టీ నేతల హర్షం:**



ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, భక్షి నాయక్ చేరికతో పార్టీకి మరింత నూతన ఉత్సాహం వచ్చిందని, భవిష్యత్తులో ఆయన అనుభవం పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉన్న భక్షి నాయక్ పార్టీ మారడం స్థానికంగా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

# సర్పంచ్ నామినేషన్ల కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) డిసెంబర్ 1

కల్వకుర్తి నియోజకవర్గం లోని పలు మండలాల్లో రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థులు ఖరారయ్యారు. కొన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ తరపున ఇద్దరు,ముగ్గురు నామినేషన్లు వేయడంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ వేయడానికి పోటీపడుతున్నారని గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి ఒకరే పోటీ చేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. తలకొండపల్లి , కడ్తాల్,ఆమనగల్ మండలాలలో



పడకల్ ,మేడిగడ్డ , శంకర్ కొండ తండాలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న పడకల్ కాంగ్రెస్ అభ్యర్థి డోకూరు సునీత ప్రభాకర్ రెడ్డి, లింగారావుపల్లిలో కాసు శ్రీనివాస్ రెడ్డి, మేడిగడ్ లో మల్లేష్ నాయక్, శంకర్ కొండ తండాలో మంగ్లీ రాములు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్



అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులు ,వార్డ్ మెంబర్స్ అందరూ భారీ మెజార్టీతో గెలుస్తున్నట్లు కసిరెడ్డి తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలపై డిసెంబర్ 3న మహా ధర్నా

# కరపత్రాలు విడుదల చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 1

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల టీయూడబ్ల్యూజే ( ఐజేయు) అధ్యక్షులు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో డిసెంబర్ 3న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జరగబోయే మహాధర్నా కరపత్రాలను సోమవారం రోజున మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నది. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత 12 సంవత్సరాల కాలంలో అత్యంత నిరాదరణకు గురైన వర్గం జర్నలిస్టులేననడంలో ఎంత మాత్రం సందేహం లేదు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టుల జీవితాలు గత పుష్కర కాలంలో ఏ మాత్రం మెరుగు పడలేదు. ఉమ్మడి రాష్ట్రంలో పొందిన ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు సైతం అందకుండా పోయాయి నాడు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక వృత్తి సౌకర్యాలు సైతం మాయమైపోయాయి ఉద్యమ కాలంలోనూ ఆ తర్వాత పదేళ్ల పాలనలోనూ బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైపోయాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో పయనిస్తున్నది నూతన పాలసీని రూపొందించి అక్రెడిటేషన్లు జారీ చేయడం, ఆరోగ్య భద్రత కల్పించడం, ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, అనేక వృత్తి కమిటీలను పునరుద్ధరించడం వంటి కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం తీవ్రమైన అలక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నది. మీడియా విషయాలను పట్టించుకోవాల్సిన సమాచార శాఖ కమిషనర్లను తరచూ మార్చడం, ఆ శాఖను



నిర్వహిస్తున్న మంత్రి దాని మీద దృష్టి సారించకపోవడం జర్నలిస్టులలో ఆందోళన కలిగించింది. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో సమాచార శాఖ పూర్తిగా విఫలమైంది. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందాలు గత రెండేళ్ల కాలంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని అనేక దఫాలు కలిసి జర్నలిస్టుల సమస్యలపైన సంక్షేమంపైన విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. కలిసిన ప్రతిసారీ మంత్రి స్పష్టమైన హామీలు ఇచ్చినప్పటికీ అవి కార్యరూపం దాల్చకపోవడం విచారకరం. అంతేకాకుండా గడిచిన రెండేళ్ల కాలంలో సమాచార శాఖ కమిషనర్లకు పలుమార్లు వినతి పత్రాలు అందించినా ఎలాంటి స్పందన లేదు ప్రభుత్వ వైఖరి పట్ల రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో సహా 33 జిల్లాల్లో జర్నలిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది దీనితో ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడింది మన న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి పోరుబాట పట్టాలని నవంబర్ 6, 2025న జరిగిన యూనియన్ రాష్ట్ర కార్యవర సమావేశం నిర్ణయం తీసుకుంది. ఇందులోభాగంగా మాసాబ్ ట్యాంక్, హైద్రాబాద్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద డిసెంబర్ 3వ తేదీ, ఉదయం 10 గంటలకు మహా ధర్నా నిర్వహించాలని టియుడబ్ల్యూజే నిర్ణయించింది మన డిమాండ్ల సాధన




కోసం ఈ ఆందోళన కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి జర్నలిస్టులు పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం..

మన డిమాండ్లు:

1.అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలి.

2.ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలి.

3.అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలి.

4.వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలి.

5.సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలి. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అబ్దుల్ రహీం ఉపాధ్యక్షులు లింగారెడ్డి గారి అర్జున్ రెడ్డి ప్రధాన కార్యదర్శి అరిగే రమేష్ సహాయ కార్యదర్శి పల్లె శ్రీనివాస్ కోశాధికారి సిరిపురం అంజయ్య కార్యవర్గ సభ్యులు షబ్బీర్ సీనియర్ పాత్రికేయులు పాపగారి యాదగిరి ఎర్ర శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ బొంగు మల్లేశం గుడికాడి శ్రీకాంత్ సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని సన్మానించిన సయ్యద్ వాజిద్ హుస్సేన్




గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 1

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల టీయూడబ్ల్యూజే ఐజేయు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన అబ్దుల్ రహీం ను సోమవారం రోజున జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ వాజిద్ హుస్సేన్ శాలువాతో ఘనంగా సన్మానించి కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ తదితరులు ఉన్నారు

# అమ్మాపురం బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా ముద్ధం సునీత వీరారెడ్డి నామినేషన్ దాఖలు



పాలకుర్తి/తొర్రూరు: (తెలంగాణ పత్రిక ప్రతినిధి) పున్నం సారయ్య

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం అమ్మాపురం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ముద్దం సునీత వీరారెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తనను గెలిపిస్తే గ్రామంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని పేర్కొన్నారు. ప్రజలు నన్ను సర్పంచ్ గా ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తమ్మెర వీరభద్రరావు, కడెం యాకయ్య, మాజీ ఎంపీటీసీలు దోనుక ఉప్పలయ్య, కొత్తూరు బ్రహ్మయ్య, మార్క శ్రీనివాస్, సీనియర్ నాయకులు కదారి నరసింహారెడ్డి, కొత్తూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పాలన అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా జె.వినయ్ ఎన్నిక

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) డిసెంబర్ 01



నాగర్ కర్నూల్ జిల్లా గ్రామ పాలన అధికారుల ఆవిర్భావ సభ తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ మరియు తెలంగాణ తాసిల్దారుల అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా నేతృత్వంలో జరిగిన ఇట్టి ఆవిర్భావ సభలో ఊర్కొండ మండలం రెడ్యాతండాకు చెందిన వినయ్ వెల్దండ మండల కేంద్రంలోని కొట్ర క్లస్టర్ గ్రామ పాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వినయ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వినయ్ గతంలో కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షునిగా ఉంటూ విద్యార్థుల సమస్యలపై తన గళాన్ని వినిపించి గర్జించి పోరాటం చేశారు 2019 లో నిర్వహించిన విలేజ్ రెవెన్యూ అధికారి గా ఉద్యోగానికి ఎంపికయ్యారు. గతంలో ఎన్ఎస్యు ఐ విద్యార్థి సంఘంలో పని చేశారు,వినయ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తారని బలమైన విశ్వాసంతో వినయ్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన.బండి ప్రకాష్

పెద్దపల్లి , ప్రతినిధి డిసెంబర్ 1 ( తెలంగాణ పత్రిక )

కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బుధవారం రోజున బండి ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమీకృత



జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# మేడా భూషయ్య భారత కమ్యూనిస్ట్ పార్టీ ని పెంచడంలో కీలక పాత్ర కూనంనేని సాంబశివరావు

**-ధన్య జీవి మేడా భూషయ్య అతను పార్టీకి చేసిన సేవలు జరామరం**

ఏన్కూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 01:



సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొనియాడారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ ఏన్కూర్ మండల సీనియర్ నాయకులు అమరజీవి మేడా భూషయ్య సంస్మరణ సభ ఏన్కూర్ వారి స్వగృహం లో జరిగింది. ఈ సంతాప సభ సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత్ రావు మాట్లాడుతూ మేడా భూషయ్య భారత కమ్యూనిస్ట్ పార్టీ ని ఏన్కూర్ గ్రామంలో పార్టీని పెంచడంలో కీలక పాత్ర పోషించారు.సర్పంచ్, ఎంపీటీసీ నీ గెలిపించడంలో వారి పాత్ర కీలకం.పార్టీకి గడ్డు పరిస్థితులు వచ్చిన పార్టీకి పెద్ద దిక్కుగా ఉండి కార్యకర్తలకు ధైర్యం నింపుతూ పార్టి అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ఆరోగ్యం బాగా లేనప్పటికీ పార్టీ ఇచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొనే వాడు.సీనియర్ నాయకులుగా పార్టీకి చేసిన సేవలు మరిచిపోలేనివి అన్నారు.వారికి వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సంతాప సభకు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపటి రమేశ్, జిల్లా నాయకులు తెప్పాల సత్యం, అమరణేని వీరభద్రమ్, చంద్ర నరేంద్ర కుమార్,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, దొంతిబోయిన నాగేశ్వరావు కాంగ్రెస్ నాయకులు విజయ బాయి, టిడిపి నాయకులు తాళ్లూరి అప్పారావు, జనార్దన్ మండలం లోని వివిధ పార్టీ ప్రముఖులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల కోడ్ ఉండగా సీఎం ఎట్లా పర్యటిస్తారు: రేగా

పినపాక ఆర్ సి,, డిసెంబర్ 01(తెలంగాణ పత్రిక)



రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉండగా జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా పర్యటిస్తాడు అని సోషల్ మీడియా వేదిక రేగా కాంతారావు హాట్ కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రి పర్యటనపై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తానన్నారు. ఎన్నికల కోడ్ ఉండగా ప్రభుత్వ సొమ్ముతో పర్యటన దుర్మార్గమన్నారు. ఎన్నికలు వస్తే మంత్రులకు, ముఖ్యమంత్రికి భయమని రేగా కాంతారావు సోషల్ మీడియా వేదిక కామెంట్స్ చేశారు.ముఖ్యమంత్రి పర్యటన నిలిపివేయాలని రేగా సోషల్ మీడియా వేదిక గా తెలిపారు.

# సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన కోరుకంటి విజయ

కరీంనగర్ టౌన్,డిసెంబర్01 (తెలంగాణ పత్రిక)



కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లలితపూర్ గ్రామానికి చెందిన కోరుకంటి విజయ సోమవారం రోజున నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు గ్రామాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్తానని గ్రామ ప్రజల ఆశలను వమ్ము చేయకుండా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభివృద్ధికై కృషి చేయాలి : బొడ్డు ఏసుబాబు.

**– పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలి.**

పినపాక ఆర్ సి,, డిసెంబర్ 01(తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు అయినటువంటి తీన్మార్ మల్లన్న ను పార్టీ ప్రధాన కార్యాలయంలో కలవడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల వీరనారాయణ, బొడ్డు ఏసుబాబు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరగబోతున్న స్థానిక ఎన్నికల్లో వివిధ ప్రాంతాలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున అనేక మంది అభ్యర్థులు నిలబడటం జరిగిందని, వారందరి గెలుపే లక్ష్యంగా ఎస్సీ,ఎస్టీ ,బీసీ ,మైనారిటీ ప్రజలందరూ కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 2029 లో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించే దిశగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు అందరూ సమాయత్తం కావాలని, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగించడం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని గ్రామాల వారీగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు అందరూ ప్రజలతో మమేకం అవుతూ మెలగాలని ప్రజల అభిమానం చూరగొన్న ఏ పార్టీ విజయవకాశాలను ఎవరు ఆపలేరు అని, 2029 శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలని కోరారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## మండల విద్యాధికారి ఆకస్మిక తనిఖీ

భిక్కనూరు, డిసెంబర్ 01 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో గల కొత్తపేట ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతృభాషలో విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు, దానిలో భాగంగా రెండవ తరగతి విద్యార్థులు అయిన బోండ్ల రిషిక, మ్యాదరి జయ శ్రీతో పాఠ్యాంశాన్ని చదివించి వారిని అభినందించారు, అంతేకాకుండా విద్యార్థుల మిడ్జెన్ పరీక్ష పత్రాలు, వర్క్ బుక్స్ మరియు రిజిస్టర్లను పరిశీలించారు,పాఠశాల పరిశుభ్రతను పరిశీలించారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేందర్ గౌడ్ సహా ఉపాధ్యాయులు దినేష్ కుమార్ పాఠశాల చైర్మన్ బత్తుల గంగాలక్ష్మి పాల్గొన్నారు.

## వంగర లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

భీమదేవరపల్లి మండల ప్రతినిధి బుగ్గ సుధీర్ కుమార్ నవంబర్ 1 (తెలంగాణ పత్రిక)




ఈసందర్భంగా వంగర పిహెచ్సిలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా, ఏఎన్ఎంలు మరియు గ్రామ ప్రజలు చురుకుగా పాల్గొని హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ, ముందస్తు పరీక్షలు, మరియు ఎయిడ్స్ బాధితులకు అండగా నిలవాలనే సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. ర్యాలీ సందర్భంగా హెచ్ఐవి సంక్రమణ మార్గాలు, నివారణ చర్యలు, ప్రమేయ పరీక్షల అవసరం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన ఇచ్చారు. అదనంగా, వంగర పిహెచ్సీలో హెచ్ఐవి పరీక్షలు సులభంగా అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా సూపర్వైజర్ మోహన్ ఏఎన్ఎం ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్వాలపురం సర్పంచ్ అభ్యర్థిగా పోతురాజు సత్యనారాయణ నామినేషన్ దాఖలు



కోదాడ : డిసెంబర్ 01(తెలంగాణ పత్రిక)

కోదాడ మండల పరిధిలోని అల్వాలపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి పోతురాజు సత్యనారాయణ అల్వాల్ పురం నుండి ర్యాలీ నిర్వహించి సోమవారం గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి బత్తిని హనుమంతరావు మాట్లాడుతూ వాల్ పురం గ్రామ ప్రజలు. పోతురాజు సత్యనారాయణ ను గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాడని తెలిపారు గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు పరిష్కారానికి నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కోదాడ కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి బతినేని హనుమంతరావు సహాయ కార్యదర్శి పోతురాజు రాజేశ్వరరావు, ఇర్ల నర్సిరెడ్డి పోతురాజు హరికృష్ణ, గొటేముక్కల కోటి నారాయణ, బద్రి శెట్టి వెంకటనారాయణ ,కంబాల స్వామి, బండారు శ్రీను ,మాతంగి ప్రభాకర్ రావు, గోసు గోపి, కంబాల అప్పారావు, గోసు నాగరాజు , రాయపూడి కాటమరాజు, గోసు నగేష్ తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

-బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 1



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 5 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## తొగర్రాయి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బాలేబోయిన ఉమా పెద్ద వెలాద్రి నామినేషన్ దాఖలు

కోదాడ: డిసెంబర్ 01(తెలంగాణ పత్రిక)





కోదాడ మండల పరిధిలోని తోగరాయి గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి బాలే బోయిన ఉమా పెద్ద యాలాద్రి సోమవారం తొగర్రాయి నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తొగర్రాయి మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. బాలేబోయిన ఉమా పెద్ద వేలాద్రి ని గ్రామప్రజలు గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు ఏర్పాటుకు నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బాలే బోయిన ఉమా పెద్ద వేలాద్రి, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ గాయం శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు బాలే బోయిన బాలరాజు తొగర్రాయి మాజీ సర్పంచ్ రామారావు ఎస్ కే లాలు అమరబోయిన ఉపేందర్, తిరుపతయ్య, మునగ మధు

## భిక్యా తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వాంకడోత్ లక్ష్మి నాగేశ్వరరావు

కోదాడ : డిసెంబర్ 01(తెలంగాణ పత్రిక)



కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాలుగా పార్టీ జెండా పట్టుకొని నడిచినటువంటి వ్యక్తి మాజీ సర్పంచ్ వాంకుడోత్ భాషా వారి కోడలు బిక్యా తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా వాంకడోత్ లక్ష్మీ నాగేశ్వరరావు సోమవారం గణపవరం గ్రామం నందు మాజీ సర్పంచ్ అంబేద్కర్ ఆధ్వర్యంలో మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా వాంకుడోత్ లక్ష్మీ నాగేశ్వరావు మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధికై కృషి చేస్తానని మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధికై పోరాడి గ్రామ అభివృద్ధికై నడుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భానోత్ రెడ్యా నాయక్, వాంకుడోత్ భాష నాయక్, గుగులోతు రాంసింగ్, గూగుల్ కోటేశ్వరరావు, భూక్య వెంకటేశ్వర్లు, వాంకుడోత్ సైదా తదితరులు మహిళలు వాటి కార్యకర్తలు నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి.

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 1 ( తెలంగాణ పత్రిక).



భారతీయ జనతా పార్టీ వీణవంక మండలం శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల మండలం కార్యశాల లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... మండలంలోని 26 గ్రామాలలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన బిజెపి సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు నుంచే గ్రామాల అభివృద్ధి జరుగుతున్నాయి. కావున ప్రజలు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. మండలంలో 26 గ్రామాలు పంచాయతీలకు ప్రతి గ్రామపంచాయతీ నుంచి పోటీ చేసే అభ్యర్థులు పేరులు స్వీకరించడం జరిగింది. ప్రతి గ్రామంలో నుంచి భారీగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.పార్టీకి కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి వారికి టికెట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్,జిల్లా కార్యదర్శి నరసింహరాజు, మాజీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, అడిచర్ల రాజు, ముత్యాల రవీందర్ వివిధ గ్రామాల నుంచి పోటీ చేసే అభ్యర్థులు బూతు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు

- అధికారికంగా పోలీస్ కిష్టయ్య వర్ధంతిని చేయాలని డిమాండ్.

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 1.



కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీస్ కిష్టయ్య 16వ. వర్ధంతి వేడుకలను మండల ముదిరాజ్ సంఘం ఇంచార్జ్ కోటగిరి సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి సందర్భంగా కోటగిరి మాజీ సర్పంచ్ హంగార్గ స్వరూప గంగాధర్ జిల్లా యూత్ అధ్యక్షులు కప్ప గణేష్ మండల ముదిరాజ్ సంఘ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... ప్రభుత్వం తరఫున అధికారికంగా పోలీస్ కిష్టయ్య వర్ధంతిని నిర్వహించాలని మండల ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసాడని, తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ తెలంగాణ సాధించడం కోసం ఆయన ప్రాణాలను అర్పించాడని వారు కొనియాడారు. ఉమ్మడి మండలాలలోని ముదిరాజ్ సంఘం నాయకులు ముదిరాజ్ కులస్తులందరూ కలిసి పోలీస్ కిష్టయ్య ఆశయాలను కొనసాగించాలని ఆయన సేవలను ఎల్లవేళలా గుర్తు చేసుకోవాలని వారు పేర్కొన్నారు. ముదిరాజులను బిసి"డి" గ్రూపు నుంచి బిసి "ఏ" గ్రూపునకు మార్చిన జీవోను పునరుద్ధించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘ ఇన్చార్జి కోటగిరి సుదర్శన్ మాజీ సర్పంచ్ లు స్వరూప గంగాధర్ బర్ల గంగారాం జిల్లా ముదిరాజ్ సంఘ యూత్ అధ్యక్షులు కప్ప గణేష్ 3 మండలాల ఇంచార్జ్ డాక్టర్ దేవుడు సాయిలు కొత్తపల్లి గంగారాం సతీష్ కోటగిరి గణేష్ రాంపూర్ గ్రామ ముదిరాజ్ సంఘ నాయకులు మండలంలోని వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు కోటగిరి మండల కేంద్రంలోని పోచారం కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా కాసాని సంధ్య వెంకటేశ్వర్లు నామినేషన్ దాఖలు



కోదాడ: డిసెంబర్ 01(తెలంగాణ పత్రిక)

కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి కాసాని సంధ్యా వెంకటేశ్వర్లు సోమవారం కూచిపూడి నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా కాపుగల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి కాసాని సంధ్య వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామప్రజలు గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు ఏర్పాటుకు నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శేషు, శెట్టి బాబురావు,చాప తిరుపతి, శెట్టి చంద్రయ్య, రామకృష్ణ, రాముడు, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, తెలగోర్ల గంగయ్య, తెలగోర్ల కొండా, పురం శెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి తగలబెట్టడం పై రైతులకు అవగాహన

-పాలకుర్తి ఏ డి ఏ పరశురాం నాయక్



దేవరుప్పుల, డిసెంబర్ 1 (తెలంగాణ పత్రిక):

వరి కోత తర్వాత గడ్డిని తగలబెట్టడంపై రైతులకు కలిగే నష్టాలపై అధికారులు అవగాహన కల్పించారు. సోమవారం మండలంలోని సింగరాజు పల్లి లో వరి కోయలు, గడ్డిని తగలబెట్టడంపై కలిగే నష్టాలపై మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఏ డి ఏ పరశురాం నాయక్ హాజరై మాట్లాడుతూ వరి కోయలు, గడ్డి పై నీరు పెట్టి దున్నితే మురిగి పోతుందని, దానివల్ల పంట దిగుబడి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో నీర్మాల ఏఈఓ సాయి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
మంగళవారం
డిసెంబర్ 2 2025
కరీంనగర్



# మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు గానుగ ప్రారంభించిన - మాజీ ఎంపీ నామ

-దేశంలో తొలి సారిగా టన్ను చెరుకు సరఫరాోసిన రైతుకు అరకిలో పంచదార ఉచితం

- మాజీ ఎంపీ నామ

-రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలుసు-రైతన్నలకు అండగా ఉంటా - మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





నేలకొండపల్లి మండలం, రాజేశ్వరపురం గ్రామంలోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2025%-%26 సీజన్ చెరకు గానుగ సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, కర్మాగార వ్యవస్థాపకులు నామ నాగేశ్వరరావు, చిన్నమ్మ దంపతులు ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని చెరకు గానుగ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులను నామ ఆప్యాయంగా పలకరించి, వారి బాగోగులు గురించి తీసుకున్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ కర్మాగారం కొన్నప్పటి నుండి ఆర్థికంగా భారీ నష్టాలు వస్తున్నప్పటికీ ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలిసిన వాడిగా రైతన్నలకు అండగా ఉంటూ రైతు శ్రేయస్సు దృష్ట్యా కర్మాగారాన్ని నడిపిస్తున్నాము అని తెలిపారు. దేశంలోనే తొలి సారిగా రైతు సోదరుల కోరిక మేరకు టన్ను చెరుకు సరఫరా చేసిన రైతులకు అరకిలో పంచదార 2026-27 గానుగ సీజన్లో ఉచితంగా ఇస్తామని నామ ప్రకటించారు. ఈ కర్మాగారం అభివృద్ధికి మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య అహర్నిశలు కృషి చేస్తూన్నారని, భవిష్యత్తులో కూడా సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. కర్మాగారాన్ని నమ్ముకొని దాని వెనుక వేలాది మంది రైతులు, వందలాది కుటుంబాల జీవనం ఉందని, అందుకే ఎన్ని కష్టాలు, నష్టాలూ వచ్చినప్పటికీ నిబద్ధతతోనూ ఈ కర్మాగారాన్ని ముందుకు తీసుకుపోతున్నామని నామ స్పష్టం చేశారు. రైతు సోదరులందరూ చెరకు విరివిగా సాగు చేసి కర్మాగారం అభివృద్ధికి తోడ్పడటంతో పాటు రైతు సోదరులు అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామన్నారు. రైతులు అభివృద్ధి తనకు ముఖ్యమని, రైతులతోనే కర్మాగారం ముందుకు సాగుతుందని నామ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఏ చెక్కర కర్మాగారం ఇవ్వని విధంగా టన్నుకు అత్యధిక మద్దతు ధర ఇవ్వడంతో పాటు, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీకి కంటే మధుకాన్ చెక్కర కర్మాగారం అధిక సబ్సిడీ ఇవ్వడం విశేషంగా చెప్పుకోవచ్చు. దేశీయంగా అనేక రాష్ట్రాల్లో చెక్కర పరిశ్రమలు మూతబడుతున్నప్పటికీ తెలంగాణ బిడ్డగా చెరకు రైతుల సంక్షేమం కొరకు కర్మాగారాన్ని నడిపిస్తూ కృషి చేస్తున్న నామను రైతన్నలు పెద్ద ఎత్తున అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల చెరకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని చెరకు గానుగ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కెన్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రావు, ఏవిపి వై. కోటయ్య, డీజీఎం కేన్ అప్పారావు, ఏజీఎం హెచ్ఆర్ నరేష్, విభాగాధిపతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులుతో పాల్గొని కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు : పోలీస్ కమిషనర్

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. అదేవిధంగా అర్ధరాత్రి సమయాల్లో తీరుగుతున్న అనుమానిత వ్యక్తుల వివరాలు, వేలిముద్రలను పోలీస్ అధికారులు తనిఖీ చేస్తున్నారని తెలిపారు. విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు నియంత్రణలో వుంటాయాని, అందులో భాగంగానే అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు పోలీస్ గస్తీ పెంచి, పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, హెూటళ్ళు, లాడ్జీలపై పోలీసులు సోదాలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా కట్టడి చేసేలా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు.

# విద్యా సంస్థలు పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించాలి

కోదాడ డిసెంబర్ 01( తెలంగాణ పత్రిక)



జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా బడుగుల సైదులు సామాజిక ఆర్థిక విశ్లేషకులు కోదాడ డబల్యూ హెచ్ ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం 2025 నాటికి ప్రపంచంలో అత్యంత కలుషితమైన 30 నగరాలలో 21 నగరాలు భారతదేశంలోనే ఉన్నాయి. అత్యంత కాలుష్య దేశాలలో భారతదేశం 5 వ స్థానంలో ఉన్నది . దేశంలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా ఉన్నది, దీని కారణంగానే దేశంలో ప్రతి సంవత్సరం 20 లక్షలు మంది మరణిస్తున్నారు. చిన్నపిల్లల మరణాలకు పోషకాహార లోపం తర్వాత వాయు కాలుష్యమే ప్రధాన కారణం. ప్రపంచ జనాభాలో 36 శాతం మంది వాయు కాలుష్యం గురవుతున్నారు. సంవత్సరానికి 9 మిలియన్ మంది అకాల మరణం పొందుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ కాలుష్యం వలన 1.3 కోట్లపైగా ప్రజలు మరణిస్తున్నారని డబ్ల్యూహెచ్వో నివేదిక తెలియజేస్తున్నది. ప్రపంచీకరణ, పారిశ్రామిక, వాహన, నిర్మాణ పనులలో దుమ్ము దూళి, వ్యవసాయ వ్యర్థాలు, అతిగా ప్లాస్టిక్ వినియోగం, రసాయన ఇంధనాలు వినియోగం వలన వాయు కాలుష్యంతో పాటు ధ్వని ,నీరు ,నేల, కాంతి ఉష్ణం రేడియోధార్మికత ప్లాస్టిక్ కాలుష్యం పెరుగుతున్నది. కాలుష్య కారణంగా మానవ ఆరోగ్యం, పర్యావరణం క్రమంగా దెబ్బతింటున్నాయి శ్వాసకోశ వ్యాధులు, చర్మవ్యాధులు, క్యాన్సర్ ,గ్లోబల్ వార్మింగ్, ఆమ్ల వర్షాలు , ఓజోన్ క్షీణత వన్యప్రాణుల ప్రమాదం, నేల పోషకాలు కోల్పోవడం, వృక్ష సంపదక్షీణించటం, పర్యావరణం దెబ్బతినటం మొత్తంగా మానవ మనుగడకే ముప్పు వాటిల్లుతున్నది. హానికరమైన పదార్థాలు మరియు శక్తుల విడుదలను పరిమితం చేయడం ద్వారా పర్యావరణానికి కలిగే నష్టాన్ని తగ్గించడంలో ప్రభుత్వాలు సంస్థలు ప్రజలు చట్టాలు చేయడంతో పాటు వాటిని పటిష్టంగా అమలు పర్యవేక్షణ చేయడం నియంత్రణ చర్యలు తీసుకోవడం అవగాహన కల్పించడం చేయాలి. కాలుష్యానికి కారణమైన వ్యక్తి లేదా సంస్థ కాలుష్య నియంత్రణ ఖర్చులను భరించేటట్లు చూడాలి. దశలవారీగా కాలుష్యకారకాల ఉత్పత్తి నిలిపివేయడం, తగ్గించడం ఉత్పాదక ప్రక్రియలో వ్యర్థాలను తొలగించడం వాటి విష ప్రభావాన్ని తగ్గించడం కాలుష్య కారకాలకు ప్రత్యామ్నాయంగా సౌరశక్తి పవనశక్తి పునరుత్పాద క ఇందనాల వాడకాన్ని ప్రోత్సహించాలి. వ్యక్తిగత వాహనాల వాడకాన్ని తగ్గించి ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించాలి. భారతదేశ స్వచ్ఛమైన శక్తి వాడకాన్ని పెంచాలి వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచాలి పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాల నియంత్రణపై పర్యావరణ అవగాహన పెంచాలి ఇల్లు బడి గుడి ప్రభుత్వ కార్యాలయాలలో రహదారుల వెంట వీలైన ప్రదేశాలలో వృక్ష సంపద ను పెంచడానికి చర్యలు తీసుకోవాలి. కాలుష్యం అధికంగా ఉండే సమయాల్లో పిల్లలను ఇండోర్ గేమ్స్ నిర్వహణలో ఉండేటట్లు చూడాలి. ప్రతి వాహనం పియుసి సర్టిఫికెట్ కలిగి ఉండేటట్లు చూడాలి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోనూ వాయు కాలుష్యం ఆందోళనకరంగా ఉన్నది. వాయు కాలుష్యం కారణంగానే ప్రతి సంవత్సరం 1500 మంది మరణిస్తున్నారు. కొత్తూరు రామగుండం పటాన్చెరు హైదరాబాద్ కరీంనగర్ సంగారెడ్డి నిజామాబాద్ నగరాలు పట్టణాలలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల పరిమితులకు మించి వాయు కాలుష్య తీవ్రత పెరుగుతున్నది గాలి నాణ్యత క్షీణిస్తున్నది. తక్షణమే కాలుష్యం నమోదు కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేసి నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నది. రైస్ మిల్లులు, రసాయనిక పరిశ్రమలు, నిర్మాణరంగం ప్రాంతాలలో కాలుష్య నియంత్రణ చర్యలు చట్టాల అమలు విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలి. 2047 నెట్ జీరో , భారత్ ఫ్యూచర్ సిటీ లక్ష్యసాధన కోసం కాలుష్య నియంత్రణపై దృష్టి పెట్టాలి. విద్యాసంస్థలలో కాలుష్య నియంత్రణ అవగాహన, పర్యావరణ అనుకూల పద్ధతుల అభివృద్ధి చర్యలను ప్రోత్సహించాలి. విద్యార్థులు పరిశుభ్రత పద్ధతులు పాటించేటట్లు కార్యక్రమాలు నిర్వహించాలి. కాలుష్య నియంత్రణ పర్యావరణ పరిరక్షణ అంశాలను పాఠ్యాంశాలతో సమ్మిళితం చేసి అవగాహన కల్పించాలి. సేంద్రీయ పద్ధతిలో బడి తోట కిచెన్ గార్డెన్ పెంపకం, మొక్కలు నాటడం సంరక్షణ బాధ్యతలను బలోపేతం చేయాలి. విద్యార్థులు పుట్టినరోజు శుభ సందర్భాలలో మొక్కలు నాటడం సంరక్షణ బాధ్యతలను అమలు చేసేటట్లు చూడాలి. పాఠశాలలో వ్యర్థాలను తగ్గింపు నిర్వహణ ,నీటి పొదుపు, శక్తి పొదుపు వంటి చర్యలు విద్యార్థులలో కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ సంసిద్ధతను పెంపొందిస్తాయి.

# వివిధ పార్టీలకు రాజీనామా ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిక

నల్లబెల్లి డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక



నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి, అందిస్తున్న పథకాలకు ఆకర్షితులై నేడు నందిగామ గ్రామ బీజేపీ అధ్యక్షులు చెట్టుపల్లి విజేందర్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు మోర్తాల మనోహర్ రావు, బీజేపీ మండల కార్యదర్శి మద్రి నాగరాజు, బీజేపీ నాయకులు గుగులోతు బిక్షపతి, భూక్య ప్రభాకర్, గ్రామ బీజేపీ యూత్ అధ్యక్షులు మేడిపల్లి ప్రవీణ్, కానిగంటి రాజు, దూడల శ్రీనివాస్, చిట్యాల హరికోటి, కానిగంటి అశోక్, తోపాటు మరి కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరారు, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో నందిగామ గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి మోహన్, నల్లబెల్లి మండల మాజీ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతి రావు, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దురి తిరుపతి రావు, నల్లబెల్లి మండల సీనియర్ నాయకులు సమ్మయ్య నాయక్, నందిగామ మాజీ సర్పంచ్ దూడల సుమన్, మాజీ వార్డు సభ్యులు చిట్యాల సురేష్, భూక్యా భాస్కర్, మూడు స్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వేలేరు గ్రామ సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన సద్దాం హుస్సేన్

-నామినేషన్ ర్యాలీతోనే సద్దాం హుస్సేన్ గెలుపు తథ్యమైంది.
-జన సంద్రోహంతో నామినేషన్ ర్యాలీ నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి
-యువనాయకత్వాన్ని ముందుకు తీసుకొస్తున్న వేలేరు గ్రామ ప్రజలు.





తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 1

తొలుత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి పూలమాల వేసి సద్దాం హుస్సేన్ నామినేషన్ ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ కారం రాజిరెడ్డి. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో హన్మకొండ జిల్లా వేలేరు మండల కేంద్రానికి చెందిన సద్దాం హుస్సేన్ వేలేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేయడం జరిగింది. సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో యువతకు చదువుకున్న వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని నేటి బాలలే రేపటి పౌరులుగా, భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే సత్తా యువకులకు మాత్రమే ఉంటుందని గ్రామపంచాయతీని అభివృద్ధి పతంలో తీసుకెళ్లడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని 10 సంరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా కింద మాత్రమే పనిచేశానని నేను విద్యార్థి దశ నుండి రాజకీయాల్లోకి వచ్చానని గతంలో వార్డు మెంబర్గా గెలిచి ఉప సర్పంచ్ గా చేసినటువంటి అనుభవంతో నేడు సర్పంచ్ గా నామినేషన్ వేశానని అందుకు గ్రామ ప్రజలు నన్ను భారీ మెజార్టీతో వేలేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిపిస్తారని . పిలిస్తే పలికేలా ఎల్లవేళలా వేలేరు గ్రామ ప్రజలకి అందుబాటులో ఉంటానని, ప్రజాసేవ కోసం గ్రామభివృద్ధిలో పాలుపంచుకుంటానని తెలియజేయడం జరిగింది. ఈ నామినేషన్ కార్యక్రమంలో వేలేరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జుర్రు సంపత్, రెడ్డి సంఘం అధ్యక్షుడు పిన్నింటి తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు అక్కల శంకర్, కాయిత రాంరెడ్డి, మాజీ వార్డు సభ్యులు గుండు రమేష్, చాంద్ ఖాన్, బైరిఅనిల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగుల రణధీర్ రెడ్డి, NSUI మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, మహిపాల్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్, యువ నాయకులు, కూరపాటి శ్రీకాంత్, అజయ్, శివ, కృపాసాగర్, అక్కల శ్రీకాంత్, జిల్లెల కుమార స్వామి, కొయ్యడ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళ సంఘాలు యువకులు వాణిజ్య, వ్యాపార వేత్తలు మేధావులు, సద్దాం హుస్సేన్ గారి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణపవరం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పిడమర్తి రోజా శ్రీనివాస్ నామినేషన్ దాఖలు





కోదాడ : డిసెంబర్ 01(తెలంగాణ పత్రిక)

కోదాడ మండలం గణపవరం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పిడమర్తి రోజా శ్రీనివాస్ గణపవరం మాజీ సర్పంచ్ పొట్ట విజయ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఊరేగింపుతో విచ్చేసి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా సోదరిమణులు పాల్గొని వారి ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థిగా పిడమర్తి రోజా శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో పొట్ట శ్రీ విజయ కిరణ్ కుమార్ మాజీ సర్పంచ్, పోశం ఏడుకొండలు, పోశం నరసింహారావు, ముడియాల వెంకటరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు, పోశం పూర్ణయ్య, వల్లపుదాసు రామకృష్ణ, పొట్ట నరేష్, సురగాని కొండల్, బొర్రా దుర్గారావు, పెడమర్తి ప్రసాద్, సాయిని వెంకటేశ్వర్లు, బాల బోయిన సైదా, మహిళా సోదరులు, వరలక్ష్మి, కవిత, అరుణ, కర్ణ, విజయ శ్రీ, నాగమణి, శృతి, విజయలక్ష్మి, మరియు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రబిసీజన్ కు కొత్త రకం సీడ్ గురించి రైతులకు అవగాహన కల్పించిన

-ఆపరేషన్ హెడ్ శ్రవణ్ మేనేజర్ రాజు



నల్లబెల్లి డిసెంబర్ 1 (తెలంగాణ పత్రిక)

వరంగల్. జిల్లా,నల్లబెల్లి మండలం,కన్నారావుపేట గ్రామంలో, టాయి కన్జర్వ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యం లో వరి సాగు చేయడానికి కొత్తరకం అయినట్టు వంటి డి ఆర్ ఆర్ ధన్-48 సీడ్,ఇ%శీ%దులో 23పిపిఎం జింక్ ఐరన్ కలిగి ఉంటుంది. ఈసీడ్ 2016సంవత్సరంలో కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగింది. ఎకరాకు 25 కేజీలు సీడ్ 130నుండి 135 రోజులపంటకాలం,సన్నగ పొడవాటి గింజ తో 30నుండి40 బస్తాలు దిగుబడి కలిగినట్టి వంటి సీడ్ గురించి ట్రాయి కన్జర్వ్ సర్వీసెస్ సంస్థ తరపున ఆపరేషన్ హెడ్ శ్రవణ్ మేనేజర్ రాజు వివిధ గ్రామాల నుండి వచ్చిన 50మంది రైతులతో వరంగల్ జిల్లా,నల్లబెల్లి మండలం,కన్నారావుపేట గ్రామం,రైతువేదికలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ లో సంస్థ నుండి 50 ఎకరాలకు సరిపడా విత్తనాలు రైతులకు ఈ రబి సీజన్ కి ఇస్తామని అలాగే కంపెనీ వారు సూసించిన విదముగా పంట వేయాలని చెప్పడం జరిగింది. ఇట్టి అవగహన సదస్సుకు ముఖ్య రైతులు అయినట్టు వంట్టి తంగెళ్ళ,రవీందర్ రెడ్డి, బొద్దిరెడ్డి,ప్రతాప్ రెడ్డి,గోనే,శ్రీదేవి, ఎరుకల,రవీందర్,గోనె, రాజయ్య,కదురు, కొమురయ్య పలువురు రైతులు పాల్గొనడం జరిగింది.

# రెడ్లకుంట కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోలంపల్లి మస్తాన్ నామినేషన్ దాఖలు



కోదాడ: డిసెంబర్ 01(తెలంగాణ పత్రిక)

కోదాడ మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోలంపల్లి మస్తాన్ సోమవారం రెడ్లకుంట నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా కాపుగల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పోలంపల్లి మస్తాన్ మాట్లాడుతూ గ్రామప్రజలు గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు ఏర్పాటుకు నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కనగాల నాగేశ్వరరావు సాదినేని అప్పారావు కునుగుంట్ల శ్రీనివాసరావు మల్లెల పుల్లయ్య కొండా మురళీకృష్ణ జాస్త రామారావు పెడమర్తి బ్రహ్మం కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్‌లో పలువురు నేతలు కాంగ్రెస్‌లోకి

జుక్కల్ ఆర్సి, డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక)



బిచ్కుంద మండలంలోని పెద్దదేవాడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ భీమయ్య తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పీసీసీ డెలిగేట్ విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ పార్టీ కండువా కప్పి నూతనంగా చేరిన నాయకులను ఆహ్వానించారు. అదే సందర్భంలో జుక్కల్ మండలం పెద్దగుల్ల గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ మాదారావు దేశాయ్, నాయకులు కిషన్ సావ్కర్, దత్త సావ్కర్, బాలాజీ పటేల్, మాణిక్ రావు పటేల్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుల్ల తాండాకు చెందిన బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు కార్యకర్తలు కూడా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు అందరూ ఏకతాటిపై పని చేయాలి. ప్రజా సేవ కోసం కాంగ్రెస్ పంథాలో ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ





ముథోల్:01డిసెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముథోల్ కు చెందిన గడ్డమొల్ల రమేష్ ఇల్లు ఇటీవలే షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమై రూ. 6లక్షల ఆస్తి నష్టం జరిగింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్ సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చాడు. షార్ట్ సర్క్యూట్ గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇంట్లో కిరాణా దుకాణ సామాగ్రి రూ . 2లక్షలు,నగదు రూ.4 లక్షలు పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటానని పటేల్ తెలిపారు. కిరాణా దుకాణ కోసం బ్యాంక్ ద్వారా లోన్ మంజూరు అయ్యేవిధంగా చేస్తానని కుటుంబ సభ్యులు హామీని ఇచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రావుల శ్రీనివాస్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, నాయకులు కిషన్ పటేల్, రావుల శ్రీనివాస్, పతంగి కిషన్, ప్రేమ్ నాథ్ రెడ్డి, పల్లె నాగేష్, అజీజ్,గడ్డం సుభాష్ తోపాటు తదితరులు ఉన్నారు

# స్నేహా సొసైటీ జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే





విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 1, తెలంగాణ పత్రిక

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఏడవ అంతస్తులో గల సెమినార్ హాల్లో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు.. జాతీయ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్,తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జిల్లా ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్ స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్నేహ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు... ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ హాజరై ప్రసంగించారు...ఎయిడ్స్ వ్యాధి నివారణ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని తెలిపారు...తప్పని పరిస్థితుల్లో వృత్తిని ఎంచుకొని జీవనోపాధి పొందుతున్నారని అన్నారు...మీ కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు...ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ తో పాటు సరైన పోషకాహారాన్ని తీసుకోవాలని సమయానుకూలంగా మందులు వాడాలని సూచించారు...ప్రతి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు...సెక్స్ వర్కర్ల సంక్షేమం వారి మంచి కోసం కృషి చేస్తున్న స్నేహ సొసైటీ నిర్వహిస్తున్న స్నేహ టార్గెటెడ్ ఇంటర్వేన్షన్ ప్రాజెక్ట్ నిర్వాహకులు ఎస్.సిద్దయ్య పౌష్టికాహార కిట్ లను అందజేశారు...ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల వైద్య అధికారులు, ఆస్పత్రి అధికారులు, వైద్యులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# నేషనల్ హైవే-65 అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య







- NH-65 పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

సంగారెడ్డిడిసెంబర్ 01(తెలంగాణపత్రిక)న్యూస్ ప్రతినిధి...

జిల్లాలో NH-65 పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులకు ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో జరుగుతున్న జాతీయ రహదారి-65 ) విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నేషనల్ హైవే అథారిటీ విభాగం (NHAI), విద్యుత్, ట్రాఫిక్, పోలీసు , తదితర అనుబంధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ NH-65 పనులు జిల్లాలో కీలకమైనవని, ఏవిధమైన జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రాజెక్టు పనులను ముందుగానే సమగ్ర ప్రణాళికతో అమలు చేయాలని, ఆయా శాఖల మధ్య సమన్వయం అవసరమని తెలిపారు. హైవే పనుల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైన్ డిపార్ట్మెంట్స్ అన్ని సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. హైవే పనులను త్వరిత గతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. అధికారులు ఈ సందర్భంగా చేపట్టిన పనుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న పనులు, భూ సేకరణ, యుటిలిటీల మార్పిడి వంటి అంశాలను కలెక్టర్‌కు వివరించారు. ఆయా అంశాలకు సంబంధించి కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) మాధురి, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, నేషనల్ హైవే అథారిటీ ఎస్ ఈ ధర్మారెడ్డి, ఈఈ రమేష్, ఎగ్జిక్యూటివ్ కన్సల్టెంట్ శాస్త్రి, సంగారెడ్డి ఆర్ డి ఓ రాజేందర్, వక్స్ బోర్డ్, దేవాదాయ, విద్యుత్, ట్రాన్స్పోర్ట్ తదితర విభాగాల అధికారులు, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# జి.ఎం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారిచే పులిగుట్ట తండా ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టీవీ మరియు ప్రింటర్ బహుకరణ







వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,01 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా మాసాయిపేట మండల పరిధిలోని పులిగుట్ట తండాలో జి.ఎం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు ప్రాథమిక పాఠశాల పులిగుట్ట తండా విద్యార్థులకు స్మార్ట్ తరగతులు నిర్వహించడానికి ఉపయోగపడేలా 50000/- రూపాయల విలువైన స్మార్ట్ టీవీ మరియు ప్రింటర్ ను జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ ఉపాధ్యాయురాలు సింధుజ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలన్నీ స్మార్ట్ తరగతులు నిర్వహిస్తున్నామని ప్రచారం చేస్తూ పిల్లల సంఖ్యను పెంచుకుంటున్నాయి అలాగే ప్రభుత్వ పాఠశాలలు కూడా స్మార్ట్ తరగతులు నిర్వహిస్తూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తయారు కావడానికి మా వంతు సహకారాన్ని అందించాలనే ఉద్దేశంతో మండల ప్రాథమిక పాఠశాల పులిగుట్టతాండ కి 50000 /-రూపాయల విలువైన స్మార్ట్ టీవీ ని మరియు పాఠశాల ఆఫీస్ కార్యక్రమాలకు ఉపయోగపడేలా ప్రింటర్ను అందించడం జరుగుతుందని, భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలపడం జరిగింది.. ఈ కార్యక్రమానికి హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ మరియు ఉపాధ్యాయురాలు సింధుజా పెద్ద సంఖ్యలో హాజరైన తాండ ప్రజలు జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది.

# అయ్యప్పస్వామి దేవాలయంలో వైభవంగా పడిపూజ

-18 వ రోజుకు చేరుకున్న మహా అన్నదాన కార్యక్రమాలు

-కన్నుల పండుగగా అయ్యప్పస్వామి అభిషేకాలు

-వేలాదిగా హాజరైన మలాదారులు, భక్తులు

నర్సంపేట డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక





నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో 25 వ రజతోత్సవ మండల పూజలు ప్రారంభమైన నేపథ్యంలో సోమవారం అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ వైభవంగా జరిగింది. నర్సంపేట శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,అధ్యక్షుడు సైపా సురేష్,ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా సమక్షంలో నర్సంపేట పట్టణానికి చెందిన అన్నదమ్ములు మల్యాల శ్రీలత రాజు,సాగరిక ప్రవీణ్ కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు పడిపూజను చేపట్టగా దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా వేదమంత్రాలతో అయ్యప్పస్వామి పడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు.ఉదయం గర్భగుడిలో సుప్రభాతంతో మొదలై గణపతిహోమం కార్యక్రమం,ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు కళాశాభిషేకాలు చేయగా భక్తులు ఎంతగానో తరించిపోయారు.అయ్యప్ప స్వామిపైన వివిధ రకాల పుష్పాలతో సామూహిక పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం దేవాలయం పదునెట్టాంబడిపై కర్పూరలో వెలిగించగా జ్యోతిరూపంలో కనిపించగా ఆలయ ప్రాంగణం చుట్టుపక్కల అయ్యప్పస్వామి నామస్మరణతో మారుమ్రోగింది.మండల పూజల్లో భాగంగా నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం సోమవారం నాటికి 18 వ రోజుకు చేరుకున్న తరుణంలో అన్నదాతలుగా తుమ్మ రజిత రమేష్, సాయికిరణ్, బ్రాహ్మణపల్లి సునీత సుమన్, సింగరికొండ సుష్మ సతీష్ అభిరామ్ లు ఉన్నారు.

**వేలాదిగా హాజరైన మాలాదారులు,భక్తులు**

దేవాలయంలో నిర్వహిస్తున్న సిల్వర్ జూబ్లీ మహోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న పడిపూజలు అన్నదాన కార్యక్రమాలకు రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతున్నది.సోమవారం మల్యాల శ్రీలత రాజు,మల్యాల సాగరిక ప్రవీణ్ కుమార్ దంపతుల చేపట్టిన మహా దివ్య పడిపూజకు సుమారు 3 వేల మంది భక్తులు,అయ్యప్ప మాలాదారులు భక్తులు హాజరుకాగ ఆలయం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దోమకుంట్ల నందయ్య గురుస్వామి,శ్రీరాం ఈశ్వరయ్య భూపతి లక్ష్మీనారాయణ,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్,దొడ్డ వేణు,అనంతుల రాంనారాయణ, బీరం నాగిరెడ్డి,గురుస్వాములు సంజీవ రావు,బొట్ల నాగరాజు,యాదగిరి, రాయసాబ్,అంకూస్ గౌడ్, ఆలయ గుమస్తా దేశి రాము అర్చకులు ఫ్రాన్స్,శివాంకిత్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజలలో అవగాహన కల్పించాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక







ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజ్ గేటు నుండి ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఐఎంఏ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపాల్ జడ్జి నిర్మల గీతాంబా , సెకండ్ అడిషనల్ జడ్జి/ డిస్టిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ శ్రీ సాయి కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించడం జరిగినది. ఐఎంఏ హాల్లో నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారదా వేదిక నలంకరించిన పెద్దలందరితో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పూర్వకాలంలో కుటుంబ వ్యవస్థ సమష్టిగా ఉండడం వలన ఆ కుటుంబంలోని సభ్యులు ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా చూసుకునేవారని తెలిపారు. ఆధునిక కాలంలో మానసిక ఒత్తిడికి గురి అవుతున్న వ్యక్తులు మత్తు పానీయాలకు డ్రగ్స్ కు అలవాటు పడి క్షనికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని ఎయిడ్స్ కు గురి అవుతున్నారని తెలిపారు. అందుకుగాను కుటుంబములోని పెద్దలు తప్పనిసరిగా వారి కుటుంబ సభ్యుల ప్రవర్తనను గమనించి వారిని సక్రమ మార్గంలో పెంచాలని, సమాజానికి హానికలుగకుండా బాధ్యత వహించాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజలలో అవగాహన కల్పించి వ్యాధి లక్షణాలు ఉన్నవారికి తగిన పరీక్షలు చికిత్సలు అందించి వారిని సమాజంలో మంచి పౌరులుగా జీవించడానికి అందరూ సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా ఎయిడ్స్ నియంత్రణ కొరకు ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగస్తులకు ఎన్జీవో సంఘాల సభ్యులకు ప్రశంసా పత్రాలు అందించి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ హరి చందర్ రెడ్డి ఎంజీఎం సూపరింటెండెంట్, డాక్టర్ లక్ష్మీదేవి సి కె ఎం ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్ సూర్య ప్రకాష్ సీనియర్ వైద్యాధికారి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ విజయకుమార్ , డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్ వంశీకృష్ణ, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజీజ్ అహ్మద్,పల్లె దావఖాన వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, సిబ్బంది, వరంగల్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది డి పి ఎం సుధాకర్ డిఐఎస్ రామకృష్ణ ఎన్జీవోస్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, వర్డ్ ట్రక్కర్స్, వర్డ్ మైగ్రేట్స్, ఆర్ డి ఎం ఎం, మారి వరంగల్, మారి టు ,కరుణమిత్ర పీపుల్స్ సొసైటీ, లింకు వర్కర్స్, వన్ స్టాప్ సెంటర్, ఎంజీఎం విద్యార్థులు మొదలగువారు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లో పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్ వాహనదారులకు ఇబ్బందులు ఆందోళన

సంగారెడ్డి డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఐటిఐ సీఎస్ఐ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ గత కొన్ని రోజులుగా పనిచేయడం లేదు. దీంతో వాన దారులకు వేగాన్ని నియంత్రించడానికి ట్రాఫిక్ సిబ్బంది కూడా లేకపోవడంతో ప్రయాణికులకు రోడ్డు ప్రమాదాల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రజలు ఉన్నత అధికారులను స్పందించి ట్రాఫిక్ సిగ్నల్ ను సరిచేయాలని వాహనాల వేగాన్ని రద్దీని నియంత్రించడానికి ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని తెలిపారు. అసలు జంక్షన్ల దగ్గర ట్రాఫిక్కు పెట్టరు కానీ ఎక్కడో ఒక జాగాలో పెట్టి పదిమంది కానిస్టేబుల్ లో ఉండి డ్రంక్ అండ్ డ్రైవ్ అంటూ లైసెన్సులంటూ పేపర్ లంటూ అందరూ అదే పని మీద ఒకే దగ్గర ఉంటున్నారు. అలాంటప్పుడు



మరి నాలుగు జంక్షన్లో ఉన్న జాగల ఎవరు ఉండాలి అనే ప్రశ్న మిగిలిపోయింది. మై ట్రాఫిక్ ఎస్ఐలు సీఐలు ట్రాఫిక్ సిబ్బంది ఏం చేస్తున్నట్లు సంగారెడ్డి పట్టణంలోని సరి చేయని ట్రాఫిక్ సిబ్బంది ఇక వేరే గ్రామాల్లో ఎలా చేస్తారని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ సిబ్బంది వైజాగ్ సన్ గాని త్రీ ఫోర్ సెక్షన్ గాని బస్టాండ్ ఏరియాలో రాణి, సంబంధిత టర్నింగ్ పాయింట్లలో ట్రాఫిక్ సిబ్బంది ఉండాలి తప్పకుండా



సిబ్బంది లేకపోతే సిగ్నల్స్ మాత్రం కంపల్సరీ ఉండాలి. పని చేయని సిగ్నల్స్ తో వారి పని వాళ్ళ చేసుకుంటూ పోయే ట్రాఫిక్ సిబ్బందితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అలాంటప్పుడు ఈ అవస్థలు పడకుండా ట్రాఫిక్ సిబ్బంది ఎక్కడ జంక్షన్లు ఉంటే అక్కడ తప్పకుండా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బిజెపితోనే గ్రామపంచాయతీలు అభివృద్ధి

-ఎన్నికలలో బిజెపి వైపే ప్రజలు
-స్థానిక ఎన్నికలలో కాషాయ జెండా ఎగరాలి
- బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 1

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం పంచాయతీల కు అందించే నిధులు మళ్లీ పోతున్నాయని ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు వెళ్లిందని అన్నారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న గుర్తుకురానీ పంచాయతీ ఎన్నికలు ఇప్పుడు గుర్తుకొచ్చింద అని ఏద్దవ చేశారు అదే రకంగా గత పది సంవత్సరాల పరిపాలన చేసిన బిఆర్ఎస్ పార్టీ ఇదే గ్రామపంచాయతీలను ఏకగ్రీవంగా చేస్తే ఐదు లక్షలు ఇస్తానన్నది అభివృద్ధి చేస్తామని చెప్పి గ్రామ సర్పంచ్ లకు బిల్లులు రాక ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలో ఉన్నారనీ గుర్తుచేశారు దీన్ని గ్రామీణ ప్రాంతం యొక్క ప్రజలు గుర్తించాలి. ఇక్కడున్న శాసనసభ్యులు ప్రత్యేకమైన వ్యక్తి వాళ్ళ ప్రభుత్వం అధికారంలో లేదు కనుక ఆయనతోటి ఏ పని కాదు.



ఈ శాసనసభ్యుడు రెండు దఫలుగా పది సంవత్సరాలలో ఇక్కడ చేసిందేమి లేదు మొన్న నర్మాల ప్రాంత ప్రజలు చూశారు రైతులకు నీళ్లలో చిక్కుకొని ఇబ్బంది పడితే ఎవరితోటి ఏ పని అయిందో ప్రజలకు తెలుసు బిఆర్ఎస్ కాంగ్రెస్ వాళు ౹ ఫోటో దిగడానికి వచ్చారు తప్ప చేసిందేమీ లేదు బాధితులను బయటకు తీసుకురావడానికి ఎవరు వచ్చారు అనేది ప్రజలు గమనించాలి పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ గారు ప్రాతినిధ్యం వహిస్తూ మండలంలో లింగన్నపేట నుండి కోరుట్ల పేట మధ్య 17 కోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరి చేసి డబుల్ రోడ్డు పనులు చేశారు గంభీరావుపేట మల్లారెడ్డిపేట మధ్య బ్రిడ్జి నిర్మాణం చేయడానికి నిధులు మంజూరి చేసి నిధులు సరిపోకపోతే సిఎస్సార్ నిధులనుండి కూడా గ్రాండ్



ఇప్పించారుఅదే రకంగా పదవ తరగతి విద్యార్థులకు గవర్నమెంట్ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ ఇక్కడ సైకిల్ పంపిణీ కార్యక్రమం చేసింది ఒక సామాన్యమైన వ్యక్తి పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోన్నాల తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మాజీ మండలాధ్యక్షుడు గంట అశోక్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వజీద్ హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం యాదవ్ నాయకులు పత్తి స్వామి రాజ్ లక్ష్మిపురం రాజు గౌడ్ మద్దుల రాజురెడ్డి గుర్రం నాగరాజు దేవేందర్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల్లో దర్జాగా విద్యుత్ చౌర్యం మామూళ్ల మత్తులో విద్యుత్ అధికార గణం

-బహిరంగ విద్యుత్ చోరికి అడ్డుకట్ట వేయడం అసాధ్యమా..?

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక

ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వరం బండ గ్రామ శివారు ప్రాంతంలో ఇటుక బట్టీల్లో ప్రత్యక్ష లైన్లకు కొండీలు వేసి అక్రమంగా విద్యుత్ వినియోగం కొనసాగుతోంది. బహిరంగంగా జరుగుతున్న ఈ దర్జా విద్యుత్ చోరీ అందరికీ కనబడుతుంటే%౫% విద్యుత్ శాఖ అధికారులకు మాత్రం కనిపించకపోవడం ప్రజల్లో తీవ్రమైన సందేహాలను రేకెత్తిస్తోంది. ఇటుక బట్టీల వద్ద వేలాడదీసిన అక్రమ వైర్లు ఎప్పుడైనా ప్రమాదానికి దారితీసే పరిస్థితి ఉన్నప్పటికీ, ఈ బహిరంగ విద్యుత్ చోరికి అధికారులు అడ్డుకట్ట వేయడంలో పూర్తిగా విఫలమయ్యారా? లేక మామూళ్ల మత్తులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా? అనే ప్రశ్నలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఇది ఒకటే ప్రాంతంలో జరుగుతున్న దుస్థితి కాదని కూడా వెలుగు చూస్తోంది. పటాన్చే?? నియోజకవర్గంలోని పలు ఇటుక బట్టీల్లో ఇలాంటి విద్యుత్ చౌర్యం కొనసాగుతుండగా, శాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అనుమానాలు పెంచుతోంది. "సాధారణ వినియోగదారులపై మాత్రం కఠిన చర్యలు, డిస్కనెక్షన్లు, బకాయిలపై ఒత్తిడి%౫% మరి ఇటుక బట్టీల్లో బహిరంగంగా జరుగుతున్న ఈ భారీ విద్యుత్ దోపిడీపై మాత్రం ఎలాంటి చర్యలు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని చర్యలు తీసుకుంటారా? లేక ఇదే విధంగా బహిరంగ చోరీ





కొనసాగుతూనే ఉంటుందా? అధికారులు పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో కూడా చూడాలి అని ప్రజలు వేచి చూస్తున్నారు.

# ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సన్మానించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 1

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఇటీవల టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు



అధ్యక్షులుగా అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షులు లింగారెడ్డి గారి అర్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరిగే రమేష్, సహాయ కార్యదర్శి పల్లె శ్రీనివాస్, కోశాధికారి సిరిపురం అంజయ్య కార్యవర్గ సభ్యులుగా షబ్బీర్ సంతోష్ చారి ఎన్నిక అవ్వగా సోమవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రెడ్ బోయిన గోపి తో పాటు జిల్లా ఇన్చార్జి పొన్నాల తిరుపతిరెడ్డి మండల అధ్యక్షులు కోడె రమేష్ మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు వాజిత్ హుస్సేన్ జిల్లా అధికార ప్రతినిధి దేవస్థాని కృష్ణ పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ ఎక్కల దేవి చంద్రం సర్వోత్తమ్ నరేష్ దేవేందర్ యాదవ్ నర్సింలు రాజు తోపాటు ఇతరులు పాల్గొన్నారు

# పోలీస్ కిష్టయ్య త్యాగం మరువలేనిది:

-నీలం మధు ముదిరాజ్
-ఘనంగా కిష్టయ్య వర్ధంతి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధన కోసం ప్రాణాలను అర్పించిన పోలీస్ కిష్టయ్య త్యాగం మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి నీలం



మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్‌లో ఉన్న ఎన్ఎంఆర్ కార్యాలయంలో పోలీస్ కిష్టయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టయ్య చిత్రపటానికి నీలం మధు ముదిరాజ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా తనని తాను బలిదానం చేసిన వీరుడు కిష్టయ్య. రాష్ట్ర ప్రజలు ఆయన త్యాగాన్ని ఎన్నటికీ మరువరుబీ కిష్టయ్య తెలంగాణ గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోయారు." అని అన్నారు. కిష్టయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ పరిపాలన ముందుకు సాగుతుందన్నారు.

# శ్రీరామ్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా భానోత్ వెంకటేష్ ఏకగ్రీవం

అక్కన్నపేట తెలుగు కె న్యూస్.01

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం శ్రీరామ్ తండా గ్రామం బానోత్ వెంకటేష్ ని సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రజలు నా మీద పెట్టుకొన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని శ్రీరాం తండా గ్రామ ప్రజలందరికీ నా ధన్యవాదాలు ఎప్పుడు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని, ఊర్లో ఇలాంటి సమస్యలు ఉన్న తెలుసుకొని అందరికీ ఉపయోగపడేలా చూస్తాను. గతంలో ఊర్లో ఎన్నో ప్రజా సేవ లో పాల్గొన్నారు.



# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో, కలశాలలో హెల్త్ క్యాంప్.

భిక్కనూరు,డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో గల సిద్ధి రామేశ్వర్ నగర్ లో గల ప్రభుత్వ గురుకుల విద్యాలయంలో మరియు కళాశాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య కళాశాల విద్యార్థులకు మరియు పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలకు మందులు పంపిణీ చేశారు, అనంతరం హాస్టల్లో వంటశాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ రఘు, వైస్ ప్రిన్సిపాల్ బి కిషన్, ఉపాధ్యాయ బృందం, హెల్త్ సూపర్వైజర్ రాజు, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎం యాదమ్మ, ఆశవర్కర్ నీలిమ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలి

-అదనపు కలెక్టర్ నాగేష్

నార్సింగి డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామ పంచాయితీ సర్పంచ్ వార్డ్ మెంబర్ల రెండో విడత నామినేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ నాగేష్,తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, రామయంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజు గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలను,నామినేషన్‌ల స్వీకరణ విధానాన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆర్.ఓ.ఏఆర్.ఓ.లతో మాట్లాడి నామినేషన్ పత్రాల పరిశీలన రికార్డుల నిర్వహణ,అభ్యర్థులకు అందించే మార్గదర్శకాలపై సూచనలు ఇచ్చారు. నామినేషన్ దాఖలు చేసేవారు గడువులోగా చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీనిలో భాగంగా తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ అక్కడ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించి సిబ్బందికి సూచనలు చేశారు నామినేషన్ వేయడానికి అభ్యర్థితో పాటు ఇద్దరు మద్దతుదారులకు మాత్రమే నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని చెప్పారు. ఎవరైనా అభ్యర్థులను బెదిరింపులకు పాల్పడి నామినేషన్ వేయకుండా అడ్డుకుంటే చట్టారీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. నేడు నామినేషన్ల ఎక్కువగా ఉన్నందున భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు.ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు అభ్యర్థులు ప్రజలు సహకరించాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గ్రేస్ బాయ్,ఎంపీడీవో ప్రీతి రెడ్డి,ఎస్సై సృజన తదితరులు పాల్గొన్నారు.



# 111 ప్రభుత్వ భూమిని సర్వే చేసి గుడిసేవాసులకు పట్టాలు ఇవ్వాలి

-డిబిఆర్పి వ్యవస్థాపకులు ఇమ్మడి బాబు

నర్సంపేట డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక

నర్సంపేట దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వ్యవస్థాపకులు ఇమ్మడి బాబు ఆదివారం రోజు గుడిసె వాసుల ఆధ్వర్యంలో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటలు నిలబెట్టుకొని రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణములో ఇండ్లు లేని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళితులకు గుడిసెలు వేసుకున్నవారికి స్థలము ఇచ్చుకుంటూ ఇల్లు నిర్మించి ఇస్తామన్న మాట కు కట్టుబడి మరి సర్పంచ్ ఎన్నికలకు ముందు నెరవేరిస్తే మాటకు కట్టుబడినట్టు అనిపిస్తుంది ఈ విషయంలో రెవెన్యూ అధికారులు గుడిసెలు వేసుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళితులకు ఇండ్లు నిర్మించివ్వాలని గుడిసెలు వేసుకున్న వారిపై గతంలో పోలీసులు పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు డిమాండ్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో డిబిఆర్పి తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ ఎలుగేటి భాస్కర్ డిబిఆర్పి తెలంగాణ రాష్ట్ర మహిళా కన్వీనర్ ఎండి రజియా, డిబిఆర్పి వరంగల్ జిల్లా కన్వీనర్ ఎండి జక్రిషన్ ,విషయం కమిటీ సభ్యులు కల్తీ వీరస్వామి కొలిపాక వెంకన్న మేక అశోక్ అల్లం రాజక్క కారం వాసు మీడియం జ్యోతి పడిగ నాగేశ్వరరావు గట్టి దశరథం తదితరులు పాల్గొన్నారు



# హనుమంత్ షిండే ఆధ్వర్యంలో నరసింహరావుపల్లి నేతలు బీఆర్ఎస్‌లో ప్రవేశం





జుక్కల్ ఆర్స్సి, డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక)

నిజాంసాగర్ మండలం నరసింహరావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, భాజపా పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే, మండల సీనియర్ నాయకులు దుర్గారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు కొత్తగా చేరిన నాయకులకు గులాబీ కండువాలు కప్పి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం అందరూ కలిసి నామినేషన్ సెంటర్‌కు వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి గోగుల శోభ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఎయిడ్స్ దినోత్సవం

ముధోల్:డిసెంబర్(తెలంగాణ పత్రిక)




మండల కేంద్రమైన ముధోల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో డిసెంబర్ 1న ఎయిడ్స్ డే దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఫరత్ బేగం ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ చర్యలు, యువతలో అవగాహన అవసరమని సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఎయిడ్స్ డే అని అక్షరాల ఆకారంలో కూర్చొని సామాజిక అవగాహన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్‌తో కట్టు బానిసలుగా మారనున్న కార్మిక వర్గం

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, శాండ్విక్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. పాండురంగారెడ్డి

-సిఐటియు రాష్ట్ర ఐదవ మహాసభలను జయప్రదం చేయండి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌తో కార్మికులు కట్టు బానిసలుగా మారే పరిస్థితి నెలకొనబోతోందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. పాండురంగారెడ్డి విమర్శించారు. సోమవారం పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7, 8, 9 తేదీల్లో మెదక్‌లో జరగనున్న సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. యాజమాన్యాలకు అనుకూలంగా, కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చిందని, ఇవి అమల్లోకి వస్తే కార్మికులు పూర్తిగా బానిసత్వంలోకి వెళ్లిపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి కార్మిక వర్గానికి మేలు జరగాలంటే నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని ఈ నెల 7వ తేదీ ఆదివారం జరిగే బహిరంగ సభకు కార్మికులు వేలాదిగా హాజరై సభను విజయవంతం చేయాలని పాండురంగారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎమ్. మనోహర్, ఎ. వీరారావు, హెచ్. వెంకట్రావు, వి. సదాశివరెడ్డి, ఎమ్. సత్తిబాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 1.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామ ఓటర్లు తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మండల పరిధిలోని వెలువర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చెముడాల అనిత నర్సింగ్ నర్సింగ్ అన్నారు సోమవారం వెలువర్తి క్లస్టర్ లో తన నామినేషన్ సమర్పించి అనంతరం మాట్లాడుతూ తనను ఆదరించి గెలిపిస్తే గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను తీర్చడానికే స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరిచి రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా నిలుపుతానని ఆమె తెలిపారు

# మెదక్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా డిసెంబర్ 1 నుండి 31 వరకు అమల్లో పోలీస్ యాక్ట్

-ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని

-శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,01 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా డిసెంబర్ 01 నుండి 31 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ %-% 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని



జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# మహేష్ గౌడ్ షబ్బీర్ అలీ సమక్షంలో బాధ్యతల స్వీకరణ







విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 1, తెలంగాణ పత్రిక

నూతనంగా నియామకమైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ నిజామాబాద్ కాంగ్రెస్ భవన్ లో బాధ్యతలు స్వీకరించారు.. అనంతరం లక్ష్మీ కళ్యాణ మండపం లో ప్రమాణ స్వీకార సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్లు జిల్లా చైర్మన్లు, నియోజకవర్గ బాధ్యులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు లభించడం ఎంతో అపూర్వ అవకాశమన్నారు. పార్టీకి కష్టపడ్డ వారికి పదవులు తప్పకుండా వస్తాయని చెప్పుకొచ్చారు. పదవులు ఆశించి రాని వాళ్ళకు భవిష్యత్తులో మంచి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారు పార్టీ సిద్ధాంతాలను, విలువలను, ఆశయాలను గౌరవిస్తూ, జిల్లాలో పట్టణంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలనీ సూచించారు. జిల్లాలోని ప్రతి కార్యకర్తను కలుపుకొని పోయి వారి సలహాలు, సూచనలు తీసుకోవాలని పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని సూచించారు. పంచాయతీ ఎన్నికలతో పాటు రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. అందరినీ కలుపుకొని అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీని జిల్లాలో మరింత ముందుకు తీసుకువెళ్లాలి ఎల్లవేళలా మా సహకారం మీకు ఉంటది అన్నారు..

# "పంచ పాండవుల" ఆధ్వర్యంలో భారీ అక్రమ వైద్య దందా

-అమాయక గిరిజనులపై నిరంతర మోసాలు

-అధికారులు కఠిన విచారణకు సిద్ధం చేయాలి

పినపాక ఆర్ సి,, డిసెంబర్ 01,(తెలంగాణ పత్రిక)

కరకగూడెం మండలంలో ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో ఆరోగ్య సేవల పేరిట జరుగుతున్న అనధికార కార్యకలాపాలపై భారీ చర్చ నడుస్తోంది. స్థానికుల ఆరోపణల ప్రకారం, మండలంలోని ఐదుగురు వ్యక్తులు కలిసి "పంచ పాండవుల ఆధ్వర్యంలో మెడికల్ షాప్ దందా" నడుపుతున్నారని ఆరోపణలు తెరపైకి వచ్చాయి. వీరు ఆర్ఎంపీ పేరుతో మెడికల్ షాపులు నిర్వహిస్తూ, గిరిజన ప్రాంతాల్లో అమాయకులను లక్ష్యంగా చేసుకుని భారీ దోపిడీ చేస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మందులు – మంత్రాలు – మూఢనమ్మకాల మిశ్రమం: "ఏ చికిత్సైనా చేస్తాం బాబు!" స్థానికుల మాటల్లో "వాళ్ల మాట ఒకటే 'రండి బాబు రండి మీకు ఎటువంటి చికిత్సైనా చేస్తాం. జ్వరం వస్తే సూదేస్తాం, దయ్యం పట్టిందనిపిస్తే వదిలిస్తాం,ఆయుర్వేదం కావాలా, అల్లోపతి కావాలా,హోమియో కావాలా, సాంబ్రాణి చికిత్స కూడా చేస్తాం!, ఇలా చెప్పి అమాయకులను తప్పుదారి పట్టిస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ఇది చూసి మోసం చేస్తున్నారన్న భావనతో కొంతమంది గ్రామస్తులు భయపడి కూడా చికిత్సలు చేయించుకుంటున్నారని చెబుతున్నారు. లక్షల్లో దందా – గిరిజనులపై మాయాచూపులు ఆరోపణల ప్రకారం, ఈ "పంచ పాండవులు" కాలం చెల్లిన మందులు అమ్మడం తప్పు ఇంజెక్షన్లు వేయడం సాంప్రదాయ పూజలు, మంత్రాలు కూడా వైద్య సేవలలో కలపడం భూతాలు,, జాతకాలు పేరుతో భయపెట్టి డబ్బు వసూలు చేయడం ఆశ్రమ వైద్యం పేరుతో తాయెత్తులు పెట్టడం లాంటి అక్రమాలు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఒకే షాపులో "మందులూ – మంత్రాలూ – మూఢనమ్మకాలూ" మూడు కలిసి నడుస్తున్నాయని గ్రామస్థులు ఆగ్రహిస్తున్నారు. పిల్లల్లో సమస్యలు, పెద్దల్లో దుష్ప్రభావాలు – ఆరోగ్య సమస్యల పెరుగుదల గ్రామ ప్రజలు చెబుతున్నట్లు "జ్వరం వచ్చిందని వెళ్లిన పిల్లలకు రెండు ఇంజెక్షన్లు వేస్తారు. కొన్ని సందర్భాల్లో అత్యవసర పరిస్థితులు వచ్చినట్లు కూడా గ్రామస్తులు చెబుతున్నారు. అధికారుల స్పందన రావాలి– "పంచ పాండవుల దందా పోవాలి ప్రత్యేక బృందంతో విచారణ" చేపట్టాలి . ప్రజల డిమాండ్ – అమాయక గిరిజనులకు రక్షణ కల్పించండి. మండలంలోని గిరిజన ప్రాంతాల ప్రజలు మాట్లాడుతూ "మా ప్రాంతాల్లో ఆసుపత్రులు దూరంగా ఉన్నాయి. ఆ అవకాశం చూసుకుని ఈ పంచ పాండవులు మా మీద మోసాలు చేస్తున్నారు. మా పిల్లలు ప్రమాదంలో పడుతున్నారు. వెంటనే చర్యలు తీసుకోండి." అని అధికారులు కోరుతున్నారు.



# ఉప్పల్ సర్కిల్-2 లో జోరుగా అక్రమ నిర్మాణాలు

-ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజు కు ప్రజావాణిలో పిర్యాదు చేసిన రాగిడి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక






ఉప్పల్లో అక్రమ నిర్మాణాలపై ఇసుక కమిషనర్ రాజుకు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన టిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జ్ లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ జీహెచ్ఎంసీ వారు పేదవారికి ఒక న్యాయం ఉన్నవారికి మరొక న్యాయంగా వ్యవహరిస్తున్నారు. పేదవారు రెండు రూముల కడితే కూల్చితారు ఉన్నవారు ఎన్ని అంతస్తులు నిర్మించిన వారిని పట్టించుకోరు ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు హై కోర్టు ఆర్డర్ ను కూడా ధిక్కరిస్తున్నారు. హైకోర్టు ఆర్డర్ ప్రకారం తూతూ మంత్రంగా ఇల్లీగల్ బిల్డింగ్ ను సీజ్ చేస్తారు. మరుసటి రోజు బిల్డింగ్ యధావిధిగా ఓపెన్ అవుతుంది స్పష్టంగా హైకోర్టు ఆర్డర్ ను ఉప్పల్ జీహెచ్ఎంసీ అధికారులు ధిక్కరిస్తూ కొందరి కను చూపుల్లో పనిచేస్తున్నారు. ఉప్పల్ జీహెచ్ఎంసీ కి వచ్చే కోట్లాది రూపాయల ఆదాయం ఇల్లీగల్ గా ఎవరికి పోతుందో డిప్యూటీ కమిషనర్ ను నిలదీసాము ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు గండి కొట్టే విధంగా ఉప్పల్ లో బారీగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని, హైకోర్టు ఆర్డర్ ప్రకారం అధికారులు నడుచుకుంటూ, ప్రభుత్వానికి ఆదాయం చేకూరే విధంగా ఉప్పల్ జీహెచ్ ఎంసీ అధికారులు నడుచు కోవాలన్నారు

# ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 1.



ప్రజలు ఆదరించి తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా రాష్ట్రస్థాయిలోనే నిలుపుతానని మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎంఏ వెంకటేశం అన్నారు సోమవారం వెలువర్తి క్లస్టర్ లో నామినేషన్ దాఖలు చేసి ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామ ఉపసర్పంచిగా పనిచేసిన అనుభవంతో గ్రామంలోని సమస్యలపై రాజీలేని పోరాటం చేసి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఆయన తెలిపారు ఆయనతోపాటు దయ్యాల బీరమ్మ బర్మా గీత వలమల్ల అమరేందర్ జువ్వగాని కృష్ణ రెడ్డి దయ్యాల మంజుల బండారి రాములు వార్డు సభ్యులుగా నామినేషన్ వేశారు ఈ కార్యక్రమంలో గుణగంటి బాలరాజు కళ్లెం సత్తిరెడ్డి అచ్చిరెడ్డి సుదర్శన్ రెడ్డి పోల యాదయ్య కందగట్ల సత్తిరెడ్డి గుణగంటి సత్తయ్య దయ్యాల ఐలయ్య జువ్వ గాని అంజయ్య కళ్లెం నరసింహారెడ్డి కోల వెంకటేష్ దయ్యాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# ఏడు సంవత్సరాల తర్వాత ఏబీవీపీ సాధించిన అద్భుత విజయం

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 01.



ఏబీవీపీ నేతృత్వంలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ( హెచ్ సి యు ) స్టూడెంట్స్ యూనియన్‌కు 28 నుండి 30 నవంబర్ వరకు 71వ ఏబీవీపీ జాతీయ మహాసభ, దేహరాదున్ లో ఘన సన్మానం జరిగింది. 7 సంవత్సరాల తర్వాత ఏబీవీపీ సాధించిన ఈ అద్భుత ఎన్నికల విజయాన్ని సభ చర్చించి, గొప్ప విజయం అని కొనియాడింది. స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు సివా పాలేపు మరియు ఇతర యూనియన్ సభ్యులకు నిర్వహించిన ఈ సన్మానం ఏబీవీపీ – హెచ్ సి యు కార్యకర్తలందరికీ అపారమైన ఆనందాన్ని ఇచ్చింది. ఈ సన్మానం ఏబీవీపీ జాతీయ అధ్యక్షుడు Dr. రఘురాజ్ కిషోర్ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి Dr. వీరేంద్ర సోలాంకి చేత నిర్వహించబడింది.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 1.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామ ప్రజలు తనను ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని మండల పరిధిలోని మొగిలిపాక కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పులిపలుపుల రాములు గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో వెలువర్తి క్లస్టర్ లో తన నామినేషన్ దాఖలు చేసి ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి దూరంగా ఉందని, పాఠశాలను అభివృద్ధిపరిచి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతానని, పాఠశాల ప్రహరీ గోడను తన సొంత నిధులతో నిర్మిస్తానని ఆయన హామీ ఇచ్చారు.%ఎ% అదేవిధంగా గ్రామంలో పేరుకుపోయిన సమస్యల పైన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మొగిలిపాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో కృత నిశ్చయంతో రాజీలేని అభివృద్ధి చేసి చూపిస్తానని మొగిలిపాక గ్రామ ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు ఆయనతోపాటు వార్డు సభ్యులుగా గుండెపురి నరసింహ మొగిలి పాక లక్ష్మి మహంకాళి ఆనంద్ చారి జక్కుల గీత సయ్యద్ అబ్దుల్ జక్క పద్మ లు నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ మండల నాయకులు సత్తిరెడ్డి ముద్దసాని నరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## పటాన్‌చెరు నియోజకవర్గంలో పలు శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజల్లో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్

**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక**

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన పలు శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాల్లో మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని స్వామి వారి దివ్యదర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో కాజు గురుస్వామి ఆధ్వర్యంలో, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగి గ్రామంలో నర్సింహామూర్తి స్వామి ఆధ్వర్యంలో, జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని గడ్డపోతారం గ్రామంలో అక్షయ స్వామి ఆధ్వర్యంలో అలాగే పటాన్‌చెరులోని చైతన్యనగర్‌లో రవి నివాసంలో నిర్వహించిన మహా పడిపూజల్లో భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి అనుగ్రహం భక్తులందరికీ శాంతి, శక్తి, ధైర్యాన్ని ప్రసాదిస్తుందని తెలిపారు. అయ్యప్ప దీక్షలోని నియమం, స్వచ్ఛత, భక్తి మనిషిని మంచితనపు మార్గంలో నడిపిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి పవిత్ర కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం దక్కడం తన భాగ్యమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి భక్తుని కుటుంబంపై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.





## గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా కృషి చేద్దాం

-ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలి.

-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు

**వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,01 (తెలంగాణ పత్రిక):**

గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించేందుకు ప్రతి ఓటరు, ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, విజ్ఞప్తి చేశారు.మెదక్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... గ్రామాల్లో గొడవలు, గుంపుల తగాదాలు, ఉద్రిక్తతలకు దారితీసే చర్యలు పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందన్నారు. అభ్యర్థులు, పార్టీ చిహ్నాలపై వాదనలు, ప్రేరేపించే వ్యాఖ్యలు చేయరాదని తెలిపారు. ఎవరినైనా బెదిరించి ఓటు వేయమని ఒత్తిడి చేయడం నేరమని, డబ్బు, మద్యం, ఉచితాలు ఇచ్చి ఓటర్లను ప్రభావితం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో మద్యం నిల్వ, పంపిణీ, వినియోగం కనిపిస్తే వెంటనే కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రాణహాని కలిగించే ఆయుధాలు తీసుకురావడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం అనుమతి లేకుండా లౌడ్‌స్పీకర్ల వినియోగం, గోడలపై పోస్టర్ల అతికించడం, ప్రభుత్వ లేదా ప్రజల ఆస్తుల ధ్వంసం చేయడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలింగ్ రోజు ఓటర్లు క్యూలో ప్రశాంతంగా నిలబడి ఓటు వేయాలని, పోలింగ్ బూత్‌లో మొబైల్ ఫోన్లు తీసుకురావడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియాలో పుకార్లు, నకిలీ వార్తలు షేర్ చేయడం ప్రమాదకరమని వారి నిఘా ఉంటుందని అన్నారు. ఏవైనా అక్రమ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. మీ ఓటు మీ హక్కు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేయాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు

**వేములవాడ, డిసెంబర్,01, తెలంగాణ పత్రిక.**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు పోతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. వేములవాడ రూరల్ మండలంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు.కందువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. రాజన్న జిల్లా వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు గుడ్ల మైసయ్య సుమారు 20 మందితో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాకులభరణం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ సాయినేని కర్ణాకర్ ,గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం మల్లేశం,గంగ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..





## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా

# పటిష్ట బందోబస్తు ఏర్పాటు ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక**

పాల్వంచ,నవభారత్ లోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు పోలీసు అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు.అదనపు ఎస్పీ-01, డీఎస్పీ-05,సిఐలు-30,ఎస్సైలు-62,ఏఎస్ఐ/హెడ్ కానిస్టేబుళ్లు -300,హోంగార్డ్స్-160 మరియు 07 స్పెషల్ పార్టీలు,02 ఏఆర్ ప్లాటూన్స్ మొత్తం 900 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును 15 సెక్టార్లుగా విభజించి,ఆయా సెక్టార్లకు డీఎస్పీలను ఇన్‌ఛార్జీలుగా నియమించడం జరిగిందన్నారు. ప్రత్యేక భద్రతా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తాయన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులను గమనిస్తే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని ఎస్పీ అన్నారు. తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సమావేశంలో పాల్గొన్న అధికారులకు ఎస్పీ సూచించారు.





## రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక**



ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన పాలోత్ రఘు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని ఎమ్మెల్యే జిఎంఆర్ సోమవారం పటాన్చెరు లోని తన కార్యాలయంలో రఘు కుటుంబ సభ్యులకు అందజేశారు.

## బోడెపూడి ట్రస్ట్ ద్వారా ఏకగ్రీవం ఆయన సర్పంచులకు ఆర్థిక సహాయం

**(తెలంగాణ పత్రిక డిసెంబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**



జిల్లాలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులకు యువజన కాంగ్రెస్ నాయకుడు బోడెపూడి రాజా తన సొంత రాజా ట్రస్ట్ ద్వారా 5,000 ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ప్రజా సేవ పట్ల నిబద్ధతతో, గ్రామీణ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని సంకల్పించిన రాజా, పోటీ చేస్తున్న అభ్యర్థులకు ప్రారంభ దశలోనే ఉపయోగపడేలా ఈ సహాయాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి కలిగిన నేతలను ముందుకు తీసుకురావడమే లక్ష్యమని రాజా తెలిపారు. అభ్యర్థులు తమ ప్రాథమిక ప్రచారపు కార్యకలాపాలకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.రాజా ట్రస్ట్ తరఫున అందిస్తున్న ఈ సహాయం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## విద్యుత్ వినియోగదారుల సదస్సును సద్వినియోగం చేసుకోండి

- సిజిఆర్ ఆఫ్ చైర్పర్సన్ వేణుగోపాల చారి..

**వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 1 ( తెలంగాణ పత్రిక).**



తేది 03.12.2025 న జమ్మికుంట సబ్ డివిజన్ పరిధిలోని ఇల్లంతకుంట సెక్షన్ ఆఫీస్ దగ్గర కన్స్యూమర్ గ్రీవెన్స్ పోరం కోర్టు జరగనుంది. కావున జమ్మికుంట సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సదస్సును సద్వినియోగించు కోగలరని వరంగల్ సిజిఆర్ ఆఫ్ చైర్ పర్సన్ ఎన్ వి వేణుగోపాల చారి ఓ ప్రకటనలో తెలియజేశారు.

## మల్లికార్జున ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ఆత్మీయ స్వాగతం





**జుక్కల్ ఆర్సి డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక)**

నిజాంసాగర్ మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎస్సీ కాలనీ నాయకులు, కార్యకర్తలు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ నేతలు కొత్తగా చేరిన వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అందరూ కలిసి నిజాంసాగర్ మండల కేంద్రంలోని చంద్రమౌళేశ్వర ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నామినేషన్ సెంటర్‌కు చేరుకుని బంజపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మాతృమూర్తి ఏలే సుగుణమ్మ నామినేషన్‌ను దాఖలు చేశారు.

## గంగారం తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా నామినేషన్ వేసిన లవుడ్యా జగన్

తెలంగాణ పత్రిక డిసెంబర్ 1 కొడిమ్యాల మండల్




సర్పంచి పదవి కోసం పల్లె సేవకై దుబాయ్ నుండి గంగారం తండాకు పయనమైన లావుడియా జగన్ నేటికీ 35 సంవత్సరాల గల్ఫ్ జీవితాన్ని గడిపినటువంటి లావుడియా జగన్ సాధారణ కూలీగా దుబాయిలో పనిచేసినటువంటి ఇతను అంచెలంచెలుగా ఎదిగి నేడు ఫిట్నెస్ ఫస్ట్ కంపెనీలో ఫిజికల్ ట్రైనర్ గా పనిచేస్తూ తనకు మంచి భవిష్యత్తు ఉన్న పుట్టిన ఊరికి సేవ చేయాలనే తపనతో గంగారం తండాకు బయలుదేరిన వ్యక్తి తండా ప్రజల కోరిక మీద పుట్టిన ఊరికి సేవ చేయడానికి సర్పంచ్ గా తన వంతు కృషి చేయడానికి సిద్ధమైన జగన్కు తండా ప్రజల ఆశీర్వాదం మద్దతు పూర్తిగా ఉంది

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా జమ్మికింది బలరాం గౌడ్ ను ప్రకటించిన ఎమ్మెల్యే

తెలంగాణ పత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం కేంద్రంలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మద్దతుతో జమ్మకింది బలరాం గౌడ్ ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మకింది బలరాం గౌడ్ మాట్లాడుతూ చారకొండ గ్రామంలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ టికెట్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం పరిచారు. ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదములు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలని కాపాడుకుంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని ఆయన అన్నారు. ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును వెయ్యాలని ప్రజలను కోరారు.

## పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని ప్రభుత్వమే అధికారంగా నిర్వహించాలి

-ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.01



పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 16వ వర్ధంతి సభ ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ లో అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది పొన్నబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరులైన అమరవీరులకు జోహార్లు తెలియజేస్తూ పోలీసు కిష్టయ్య ముదిరాజు గారు పోలీసు వృత్తిలో కానిస్టేబుల్ ఉద్యోగ ఉన్నప్పటికీ భావితరాలు బాగుండాలంటే విద్యా ఉద్యోగం ఉపాధి రంగాలలో పేద ప్రజలు బాగుండాలని తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలంటే ఉద్యోగులు కూడా ఉద్యమంలో మరింత ఉత్సాహంతో పాల్పంచుకోవాలని పిలుపునిస్తూ జై తెలంగాణ నినాదంతో సెల్ టవర్ పైకెక్కి తన సర్వీసు రివాల్వర్తో పాయింట్ బ్లాక్లో కాల్చుకొని రాష్ట్రం కోసం తన భవిష్యత్తును భార్యా పిల్లలను వదిలి ప్రాణ బలిదానం చేసుకోవడం జరిగినదని కాబట్టి ఆయన మరణానికి గుర్తింపునిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని ప్రతి సంవత్సరం నిర్వహించాలని కోరుతున్నాను ఈ కార్యక్రమంలో పొన్నం మల్లయ్య, రాగుల శ్రీనివాస్, పిట్టల బాలయ్య, కాశబోయిన సహదేవ్, గీకురు సంపత్, మౌటం ఐలయ్య పొలవేణి శ్రీను, పి.నారాయణ లు పాల్గొన్నారు

## స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన ఎంపీపీ ఎస్ నెహ్రూ నగర్

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 01, తెలంగాణ పత్రిక



ఎస్ హెచ్ వి ఆర్ 2025 లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ కార్యక్రమంలో మన జిల్లాలో 650 పాఠశాలలకు సర్వే నిర్వహించడం జరిగింది .ఇందులో కేటగిరి-1 అర్బన్ విభాగంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూనగర్ అత్యధిక స్కోర్ తో మొదటి స్థానంలో నిలిచి జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ అందుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, ఎస్.ఓ. పి.సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల మహా ధర్నాను విజయవంతం చేయండి టి యు డబ్ల్యూ జే ఐ జే యు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక



జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ టీయూడబ్ల్యూజే - ఐజేయు ఆధ్వర్యంలో డిసెంబర్ 3న రాష్ట్ర సమాచార శాఖ ఐజేయు కమిషనర్ కార్యాలయం ముందు చేపట్టనున్న జర్నలిస్టుల మహాధర్నాను విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీది బాలరాజ్ దొంతుల వెంకట్రాంరెడ్డి లు పిలుపునిచ్చారు ఈ మేరకు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిసెంబర్ 3న తలపెట్టిన మహా ధర్నా కు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతం నుంచి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు అత్యంత నిరాధారణకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టులకు అమలైన సంక్షేమ పథకాలను సైతం తెలంగాణ రాష్ట్రం వచ్చాక అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టులకు అమలైన హెల్త్ స్కీమును ప్రస్తుత ప్రభుత్వాలు తుంగలో తొక్కయని టిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితం అయ్యాయని అన్నారు ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో పయనిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు జర్నలిస్టుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రెండేళ్లు గడిచిన జర్నలిస్టులకు చేసిందేమీ లేదన్నారు రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు గుర్తింపు కార్డులకు సంబంధించి అక్రిడేషన్ పాలసీ తీసుకురావడంలో ఆరోగ్య బీమా పథకం, వృత్తి కమిటీల పునరుద్ధరణ జర్నలిస్టుల భద్రత ఇండ్లు ఇండ్ల స్థలాల మంజూరు చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకునే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా నిర్లక్ష్యం వహించడంపై జర్నలిస్టులను ఆందోళనకు గురి చేస్తుందన్నారు రెండేళ్లుగా సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని అనేక దఫాలుగా కలిసి జర్నలిస్టుల సమస్యలు విన్నవించిన ఎలాంటి ఫలితం లేకపోయిందన్నారు. దీని ఫలితంగానే జర్నలిస్టుల హక్కులను సాధించుకునేందుకు పోరాట బాట పట్టక తప్పలేదని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి జాతీయ కౌన్సిల్ సభ్యులు నాగేంద్ర చారి జిల్లా స్టాఫర్ లు కృష్ణ రవి రామారావు రచ్చ శ్రీనివాస్ రవికిరణ్ రెడ్డి రామకృష్ణ యాదగిరి జిల్లా కమిటీ నాయకులు మహేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి నర్సింగ్ రావు గిరి బాబు రవి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ గౌరవెల్లి ప్రాజెక్టు గురించి మాట్లాడుతుంది

-బి ఆర్ యస్ ప్రభుత్వ హయాంలో నే గౌరవెల్లి ప్రాజెక్టు 98 శాతం పనులు పూర్తి చేసింది...
- హుస్నాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.01




హుస్నాబాద్ పట్టణం లో ఈ నెల 3 వ తేదిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాల పేరిట నిర్వహించే బహిరంగ సభ కేవలం సర్పంచ్ ఎన్నికల ప్రచారం కోసమే నిర్వహిస్తున్నట్టు స్పష్టంగా కనబడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకు పూర్తికానున్నది ఈ రెండు సంవత్సరాల్లో హుస్నాబాద్ ప్రాంతానికి ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాల కోసం ఎందుకు రాలేదు అని ప్రశ్నిస్తున్నాం గతం లోనే మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పేరిట నిధులు తీసుకొచ్చినం అని చెప్పి పనులకు శంకుస్థాపనలు చేసినారు తిరిగి మళ్ళీ అవే పనుల అవే నిధులు కోసం ముఖ్య మంత్రి బహిరంగ సభ పెట్టి పనులకు శంకుస్థాపన చేస్తారు అని చెప్పుతున్నారు మూడవ తేదిన నిర్వహించే ముఖ్య మంత్రి బహిరంగ సభ ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రచారం కోసమే అని బి ఆర్ యస్ పార్టీ ఆరోపిస్తుంది మంత్రి పొన్నం ప్రభాకర్ సర్పంచ్ ఎన్నికల కోసమే గౌరవెల్లి ప్రాజెక్టు గురించి మాట్లాడు తున్నారు తప్ప గౌరవెల్లి ప్రాజెక్టు పనుల గురించి మంత్రి ఏనాడు ప్రత్యేక శ్రద్ధగా తీసుకొని పని చేయలేదు ప్రాజెక్టు కాలువల పనుల కోసం దాదాపు 430 కోట్ల రూపాయల నిధులు తీసుకోచ్చిమని గొప్పలు చెప్పుకున్నారు అవే నిధులు మళ్ళీ మంజూరు చేస్తారు అని ప్రకటిస్తున్నారు హుస్నాబాద్ ప్రాంత ప్రజలను మభ్య పెట్టడం కోసమే ప్రచారం చేసుకుంట్టున్నారు తప్ప గౌరవెల్లి ప్రాజెక్టు పనులు చేసింది ఏమి లేదు హుస్నాబాద్ పట్టణం లో ప్రతి వార్డు కు 50 లక్షల రూపాయలు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేస్తాం పనులకు శంకుస్థాపనలు చేసినారు కానీ సంవత్సరం గడిచిన ఆ పనులు కొన్ని వార్డు ల్లో పనులు కుడా ప్రారంభం చేయలేదు అదేవిధంగా అకాల వర్షాలతో పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకుంటాం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గతం లో కుడా ఒక్క రూపాయి కుడా ఇవ్వలేదు మళ్ళీ నష్టపరిహారం ఇస్తాము ప్రకటించి ఇప్పుడు కుడా దాదాపు నెల గడిచిన కుడా పరిహారం ఇచ్చే పరిస్థితి లేదు మరియు సన్నం రకం వడ్ల కు బోనస్ ఇస్తాము అని ఇప్పటి వరకు ఇవ్వలేదు గతం లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నేర వేర్చలేదు మళ్ళీ సర్పంచ్ ఎన్నికల్లో గెలువడం కోసం అభివృద్ధి కార్యక్రమాల పేరిట జిల్లాల ముఖ్య మంత్రి గారు బహిరంగ సభలు పెడుతున్నారు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు ఓడిస్తారు అనే భయం పట్టుకుంది ప్రజలకు ఇచ్చిన హామీలను ఎప్పుడు నేరవేస్తారో ముఖ్య మంత్రి బహిరంగ సభ లో చెప్పాలని బి ఆర్ యస్ పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ విలేకరుల సమావేశం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య,అయిలేని మల్లికార్జున రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎం ఏ అన్వర్ పాషా,బి ఆర్ యస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురాం, అక్కన్నపేట ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాస శ్రీనివాస్ పట్టణ యువత అధ్యక్షులు వికా,స్ యాదవ్, పట్టణ విద్యార్థి అధ్యక్షులు బొజ్జ హరీష్, సీనియర్ నాయకులు మల్కి రెడ్డి మోహన్ రెడ్డి,భూక్యా రాజు నాయక్,శ్యాంసుందర్ గౌడ్, గూళ్ల పైడిద్ద రాజు,గూళ్ల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గూడెం సర్పంచ్ అభ్యర్థిని కిడ్నాప్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

-కిడ్నాప్ కు పాల్పడ్డ వారిని పోటీ చేసే అర్హత లేకుండా ఎన్నికల అధికారి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు...
-ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ యాదవ్,
-యాదవ సంఘం డివిజన్ నాయకులు గాదం రవి యాదవ్,
-బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు కడారి సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో
-అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించారు....

నర్సంపేట డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక





నర్సంపేట నియోజకవర్గం లో యాదవ బీసీ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం లోని ఎల్లమ్మ గూడెం గ్రామానికి చెందిన మామిడి లక్ష్మి యాదవ్ అనే మహిళ స్థానిక సర్పంచ్ ఎన్నికలలో నామినేషన్ ఉపసంహరించుకోవాలని ఆమె భర్త మామిడి యాదగిరి ని ఆ గ్రామం ఆధిపత్య కులాలకు చెందిన వ్యక్తులు అతని ని కిడ్నాప్ చేసి, రెండు రోజులు గా తిప్పుకుంటూ నోట్లో మూత్రం పోసి, చిత్రహింసలు పెట్టి కొట్టడం ను తీవ్రంగా గా కండి స్తున్నాము. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరికి మధుకర్, యాదవ సంఘం డివిజన్ నాయకులు గాదం రవి యాదవ్ , బీసీ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు కడారి సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ ల కు రాజ్యాంగం బద్ధమైన ఎన్నికలలో పోటీ చేసే అర్హత లేదా, బీసీ లు ప్రజలు కాదా అని మేము అడుగుతున్నాము. ఎందుకు మీరు అరాచకం చేస్తున్నారు. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన అంటూ బీసీ లకు రిజర్వేషన్ లు ఇస్తున్నాము అంటున్నారు, మరి గ్రామాలలో బీసీ వ్యక్తులు పై దాడి చేయడం, చాలా దుర్మార్గం మైన చర్య అని వారు తెలిపారు. మేము ఒక్కటే అడుగుతున్నాము ప్రజాస్వామ్యం లో ఎవరికైనా ఎన్నికలలో పోటీ చేసే హక్కు ఉంటది. ప్రజలు ఎవరు ఎన్నుకోవలో, ఎవరు ప్రజలకి అందుబాటులో ఉంటారో ప్రజల మద్దతు ఉన్నవాళ్లు గెలుపొందుతారు. కానీ ఎవరిని పోటీ చేయకుండా, భయభ్రాంతులకి గురి చేయడం సమాజం సిగ్గు పడే సంఘటన అని అన్నారు. అగ్రవర్ణ ఆదిపత్యహంకారాన్ని మంచివేయాలని మీ దమ్ముంటే ఎన్నికల్లో గెలిచి చూపించాలి కాని ఇలాంటి పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే ఊరుకునేది లేదని మండిపడ్డారు, అలాగే కిడ్నాప్ కు పాల్పడ్డ సర్పంచ్ అభ్యర్థి ని ఎన్నికల కమిషనర్ సర్పంచ్ పోటీ చేసే అర్వత కల్పించొద్దని ఎన్నికల అధికారిని కోరినారు.బీసీ మేధావులు, విద్యార్థులు, కులాలు స్పందించాలి అని వారు తెలిపారు. బాధిత కుటుంబం కి చట్ట ప్రకారం న్యాయం చేయాలి అని స్థానిక జిల్లా ఎస్పీ ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం జి ఎం పి ఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరికి మధుకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు కడారి సురేష్. జిల్లా కోశాధికారి జక్కుల మల్లేష్, యాదవ సంఘం మండల నాయకులు గండు శ్రీనివాస్ ,జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, మండల కార్యదర్శి దాడి రాజు, మండల నాయకులు కుక్కల రాజు, రెడ్డిబోయిన సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## బీసీ సర్పంచ్ అభ్యర్థి భర్తను కిడ్నాప్ చేసి హింసించిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- దారుణాన్ని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం
- సందీప్ రెడ్డిని సర్పంచ్ పోటీ నుంచి తొలగించాలని డిమాండ్
- బీసీ జెఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం, గొర్ల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధూకర్, నర్సంపేట డివిజన్ నాయకులు గాధం రవి యాదవ్ ల ఆధ్వర్యంలో బీసీ సర్పంచ్ అభ్యర్థి భర్త యాదిగిరి యాదవ్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులు దారుణంగా కొట్టడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి మామిడి నాగలక్ష్మి భర్త యాదిగిరి యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులైన బోళ్ల వెంకట్ రెడ్డి, ఉట్కూరి సందీప్ రెడ్డి లు కిడ్నాప్ చేసి నోట్లో మూత్రం పోసి దారుణంగా కొట్టి నువ్వు నీ భార్యను సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనీయవద్దని మీరు వేసిన నామినేషన్లను ఉపసం హరించుకోవాలని బెదిరింపులకు గురి చేయడంపై తీవ్రంగా మడ్డిపడ్డారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన యాదవ బిడ్డ మామిడి లక్ష్మి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులైన గొల్ల వెంకట్రెడ్డి సందీప్ రెడ్డి లు సర్పంచ్ అభ్యర్థి లక్ష్మి భర్త యాదగిరిని కిడ్నాప్ చేసి నీ భార్యను మా మీదే సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయిస్తావా అంటూ యాదగిరి నోట్లో మూత్రం పోసీ దారుణంగా కొట్టడం మరీ దారుణం అంటూ ఈ ఇంతటి దారుణానికి ఒడిగట్టిన దుర్మార్గులను పోలీసు ఉన్నతాధికారులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఓవైపు కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామంటూ మరోవైపు బీసీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అగ్రవర్ణ ఆధిపత్య నాయకులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనరల్ స్థానాల్లో బీసీ లు పోటీ చేయకుండా అగ్రకులాలకు చెందిన నాయకులు తమ అనుచరులతో పోటీ చేసే బిసి అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్న సంఘటనలను రాష్ట్రంలో పునరావృత్తం కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూడాలని అన్నారు. ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన సర్పంచ్ అభ్యర్థి సందీప్ రెడ్డినీ రాష్ట్ర ఎన్నికల సంఘం తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ యాదవ్, నర్సంపేట డివిజన్ నాయకులు గాధం రవి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, దుగ్గొండి మండల బీసీ నాయకులు దండు రాంబాబు లతో పాటు బీసీ సంఘం నాయకులు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులకు లిక్కర్ ఇవ్వకండి.. వైన్స్ షాప్‌లో పర్మిట్ రూములు ఏర్పాటు చేయండి

- మేదరమెట్ల నాగేశ్వరరావు, తెలంగాణ పార్లమెంట్ హడక్ కమిటీ సభ్యులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి.

మణుగూరు డిసెంబర్ 1, తెలంగాణ పత్రిక..





బడి గుడి హాస్పిటల్స్ ఉన్నచోట బెల్ట్ షాపులు పెట్టి విద్యార్థులకు, దైవ దర్శనానికి వచ్చిపోయే భక్తులకు, ప్రజలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారని తెలంగాణ పార్లమెంటరీ హడక్క మిటీ సభ్యులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మేదరమెట్ల నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిండికేట్ సభ్యులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ, ఎక్కడపడితే అక్కడ పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులను పెట్టించి ఎమ్మార్పీ కంటే 20 నుంచి 30 రూపాయలు క్వాటర్ బాటిల్ పై అధిక రుసుము వసూలు చేస్తూ లాభాలు పొందుతున్నారు, కానీ బెల్ట్ షాపుల వల్ల సాధారణ ప్రజలు కూలి చేసుకునే రోజువారి కూలీలు మద్యం కు బానిసలై తమ ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. కొందరు మద్యం ప్రియులు పీకలదాకా తాగి రోడ్డుమీద వచ్చిపోయే వారిని, ముఖ్యంగా మహిళలను వేధిస్తున్నారని అన్నారు. అదేవిధంగా మద్యం ప్రియులు రోజువారి కూలీ పనులకు వెళ్లి, తిరిగి వస్తూ సరాసరి బెల్టు షాపులలో కూర్చుని మద్యం సేవించి, వచ్చిన డబ్బులని మొత్తం మద్యానికి ఖర్చు చేస్తూ, కుటుంబ సభ్యులను ఆకలికి అలమటింప చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో వైన్ షాపుల నుండి మద్యం గుట్టు చప్పుడు కాకుండా కొనుగోలు చేసి జనరల్ కిరాణా షాపులలో అమ్మకాలు చేయాలంటే ఎక్సైజ్ పోలీసులు వచ్చి పట్టుకుంటారని భయపడే వారని, అలాంటిది ఎక్సైజ్ పోలీసులంటే ఎక్కడుంటారు ఎలా ఉంటారు అని ఆశ్చర్యం కలుగజేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ నేపథ్యంలో రోజువారి కూలీలు, సామాన్య ప్రజలు కు అందుబాటులో ఉండే విధంగా వైన్స్ షాపులలోనే పర్మట్ రూములు ఏర్పాటు చేసి ఎంఆర్పి రేట్లకే మధ్యాన్ని విక్రయించాలని పేర్కొన్నారు. అదేవిధంగా బెల్ట్ షాపులను ప్రోత్సహించకుండా , వైన్ షాపులలోనే అన్ని బ్రాండ్ల మద్యం అమ్మకాలు చేయాలని కోరారు. అలా కాకుండా యధావిధిగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ మద్యం విక్రాలు జరిపితే, మద్యానికి బానిసై తమ కుటుంబాల బాధితులతో అంబేద్కర్ సెంటర్ వద్ద ఆమరణ నిరాహార దీక్షలు చేపడతామని సిండికేటు కమిటీ సభ్యులను మేదరమెట్ల నాగేశ్వరరావు హెచ్చరించారు.

## పీఎం శ్రీ ఇల్లందకుంట పాఠశాలలో ఘనంగా క్రీడల నిర్వహణ

హుజురాబాద్ డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక)



పీఎం శ్రీ. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాల బాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్, షాట్ పుట్, రన్ మరియు వివిధ ఆటలను ఆడించడం జరిగినది. ఇందులో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రాంచ్ మెడల్ ని బహూకరించడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో క్రీడలు శారీరక దారుణ్యానికి మానసిక ఉల్లాసానికి అలాగే విద్యాభ్యాసానికి సహకరిస్తాయని తెలియజేశారు .ఆటలతో పాటుగా చదువు పై కూడా శ్రద్ధ వహించాలని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు సిహెచ్. వేణు,కే. సత్యం, ఎం. సమ్మిరెడ్డి,జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, ఎం.ఐలయ్య, యు.లక్ష్మీనాచారి, విశ్వతేజ పాల్గొన్నారు.

## ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ బాలు

కామారెడ్డి ,డిసెంబర్ 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే 2025 ను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు ఉత్తమ రక్తదాతగా ప్రశంస పురస్కారాన్ని జిల్లా డిఎమ్ హెచ్ఓ విద్యారాన్ వల్కర్, నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ శరత్ లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రశంస పురస్కార గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ వ్యక్తిగతంగా 78 సార్లు రక్తదానం చేయడమే కాకుండా, 2007వ సంవత్సరం నుండి ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరుగుతుందని, ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం, 350కు పైగా రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరిగిందని,2023 వ సంవత్సరం నుండి తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ ఐదు వేల యూనిట్ల రక్తాన్ని తక్కువ సమయంలో సేకరించి ప్రతిష్టాత్మకమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గుర్తింపు దక్కించుకున్న సంస్థలుగా కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) సంయుక్తంగా నిలిచాయని అన్నారు.రక్తదానానికి సహకరించుచున్న రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ నాగరాజు,డిఆర్పి సుధాకర్,వర్డ్ ఆర్గనైజేషన్,యస్ యస్ కె సిబ్బంది పాల్గొన్నారు

## ఉప్పల్ సర్కిల్ బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడిగా వినయ్ కుమార్ యాదవ

- నియామక పత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక



బి ఆర్ ఎస్ వి ఉప్పల్ సర్కిల్ అధ్యక్షుడిగా వినయ్ నీ ప్రకటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చంద్రధర్ ఉపాధ్యక్షుడిగా మోహన్ క్రాప్రా ఉపాధ్యక్షుడిగా, వరుణ్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు మీరు అందరూ విద్యార్థుల హక్కుల కోసం మరియు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేయాలని ఆశిస్తున్నాను అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 16 వ వర్ధంతి వేడుకలు



ఓదెల డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక)

ఓదెల మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు కిష్టయ్య ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి జోహార్ ముదిరాజ్ కిష్టయ్య ముదిరాజ్ అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమ తొలి అమరుడు అమరజీవి పుట్టకొక్కుల పోలీస్ కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్న ముదిరాజ్ ముద్దుబిడ్డ కానిస్టేబుల్ కిష్టయ్య అని చెప్పుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతాచారి ఆత్మహత్యకు ప్రయత్నించి హాస్పటల్లో చికిత్స పొందుతున్న తరుణంలో చలించిపోయిన పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ డిసెంబర్ 1న తన సర్వీస్ రివల్ వారితో కాల్చుకొని ఆత్మబలిదానం అయ్యారని చెప్పారు 19 సంవత్సరాల సర్వీస్ లో 17 సార్లు పోలీస్ శాఖ ద్వారా ప్రశ్నసల అవార్డు అందుకున్న కిష్టయ్య తెలంగాణ ఆకాంక్ష నెరవేరాలన్న సంకల్పంతో అమరత్వం పొందాడని అన్నారు ఈ కార్యక్రమంలో ఓదెల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పని సుదర్శన్ ముదిరాజ్ సంఘం జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ ఓదెల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మంద కొమరయ్య ముదిరాజ్ సురేష్ ముదిరాజ్ సంఘం సెక్రటరీ ఓదెల తూడి మదనయ్య ముదిరాజ్ తుడి శ్రీధర్ ముదిరాజ్ తోపాటు బీరం రవి జి మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## భగవద్గీత పుస్తకాలు పంపిణీ



ములకలపల్లి డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక

ములకలపల్లి మండల గ్రామపంచాయతీలో సోమవారం గీతా జయంతి సందర్భంగా జడ్పీ స్కూలు కస్తూర్బా గురుకులం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను ప్రముఖ వ్యాపార వేత్త పద్దం నరసింహారావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ జిల్లా సామాజిక సమరసత ప్రముఖులు గొడ్ల రాజయ్య, గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు సుధారాణి, కస్తూర్బా స్కూలు పురుషోత్తం తదితరులు పంపిణీలో పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉండగా సీఎం ఎట్లా పర్యటిస్తాడు.

- రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉండగా జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా పర్యటిస్తారు. ఇది కోడ్ ఉల్లంఘన కాదా
- ముఖ్యమంత్రి పర్యటన పై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తాం



కొత్తగూడెం ఆర్ సి డిసెంబర్ 1 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఎన్నికల కోడ్ ఉండగా ప్రభుత్వ సొమ్ముతో పర్యటన చేయడం దుర్మార్గం,ఎన్నికలు వస్తే మంత్రులకు, ముఖ్య మంత్రికి భయం అవుతుంది.,రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాలు ముఖ్య మంత్రి పర్యటన ను ఆపేందుకు చర్యలు తీసుకోవాలి..మున్సిపాలిటీలో పర్యటన పేరుతో గ్రామీణ ఓటర్లను సభకు తరలిస్తున్నారు. జిల్లాలో ఉన్న ఎన్నికల అధికారులు, గ్రామీణ ప్రాంతాల నుంచి జనం తరలించడాన్ని అడ్డుకోవాలి. ఇందిరమ్మ చీరలు కట్టుకొని ఓట్లు వేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చినా ఎన్నికల సంఘం పట్టించుకోలేదు.ఏ ఎన్నిక ఓడిపోయినా ముఖ్యమంత్రి పదవి పోతుందన్న భయం లో రేవంత్ రెడ్డి ఉన్నాడు.

## కామారెడ్డి జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

- కామారెడ్డిజిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర.



భిక్కనూరు, డిసెంబర్ 01( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు డిసెంబర్ 01వ తేది నుండి 31వరకు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు,అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని, అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఏస్పీ రాజేష్ చంద్ర తెలియజేశారు.

## వడ్డేపల్లి సర్పంచ్ అభ్యర్థిగా మజీద్ కాడి విట్టల్ నామినేషన్



జుక్కల్ ఆర్సి డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక)

నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మజీద్ కాడి విట్టల్ తన నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆశీర్వాదించి అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెడతానని మజీద్ కాడి విట్టల్ వెల్లడించారు.

## గిరిజన రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి




అక్కన్నపేట మండల్. తెలంగాణ పత్రిక.01

అక్కన్నపేట మండలం నందారం రెవెన్యూ పరిధిలోని కపూర్ నాయక్ తండాకు చెందిన గిరిజన రైతుల భూ సమస్యను పరిష్కరించాలంటూ సోమవారం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ నిరసన చెప్పటం జరిగింది తరాలు మారుతున్న తీరని భూ సమస్య వెంటనే తమకు చెందినటువంటి భూమి దాదాపుగా 1500 ఎకరాలు తప్పుడు రిజిస్ట్రేషన్ అయ్యాయని ఆరోపించారు సీలింగ్ను ఎత్తివేయాలని తక్షణమే ఈ భూములను రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతున్నాము భూములను రిజిస్ట్రేషన్ చేయని యెడల సర్పంచ్ ఎలక్షన్లు బహిష్కరిస్తామని గ్రామ ప్రజాప్రతినిధులు అందరూ కలిసి ఎన్నికలలో బహిష్కరిస్తామని నిర్ణయించడం జరిగింది కార్యక్రమంలో గిరిజన రైతులు యువకులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పిలుపు

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 01, తెలంగాణ పత్రిక



జిల్లాలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీస్ యాక్ట్-1861ను ఈ నెల మొత్తం అమలులో ఉంచుతున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ప్రకటించారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఈ యాక్ట్ విధులు కొనసాగుతాయని తెలిపారు.ఎస్పీ మహేష్ వివరించిన ప్రకారంపోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఏ విధమైన ధర్నాలు, రాస్తారోక్షోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా డీజే వినియోగం పూర్తిగా నిషేధితమని తెలిపారు.ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు, ప్రభుత్వ ఆస్తులను దెబ్బతీయే చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. జిల్లాలోశాంతి, సౌహార్ద వాతావరణం కొనసాగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ సత్య నారాయణ అధ్యక్షత వహించగా డా.జి.తిరుతయ్య ప్రధాన ప్రసంగం చేశారు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ జీవితం మనది అందులో హెచ్.ఐ.వికి చోటు లేదని



పేర్కొన్నారు ప్రధాన వక్త డా.జి.తిరుతయ్య మాట్లాడుతూ నిశ్శబ్దాన్ని ఛేదిద్దాం ఎయిడ్స్ ని నిర్మూలిద్దాం అని పిలువు నిచ్చారు ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ అంతరాయాలను అధిగమిద్దాం ఎయిడ్స్‌ని ఎదుర్కొనే పద్ధతులను సమర్థవంతంగా మార్చుదాం అని పిలుపుని ఇచ్చారు. కార్యక్రమ నిర్వాహకులైన ఎన్ఎస్ఎస్ రెడ్ రిబ్బన్ క్లబ్‌ని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ సహ సమన్వయకర్త డా.ఆర్.చంద్రసాగర్ డా.ఎన్.రాజశ్రీ, అకడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత, డా.ఎస్ యమునా రాణి డా.వి.శ్రీనివాసరావు ఎం.స్రవంతి కె.శ్రీలత ఎల్ అనూష తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

- అడ్వర్టయిజ్మెంట్ల బకాయిలను చెల్లించాలి
- జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన
- టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్ మామిడి సోమయ్య

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 01, తెలంగాణ పత్రిక

తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు సోమవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్ (సమాచారభవన్) ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెంది అనేక మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని జర్నలిస్టులు ముక్తకంఠంతో నిరసించారు.సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ధర్నానుద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా... జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని అటకెక్కించారని, చిన్న మధ్య తరహా పత్రికలను సంక్షోభంలో పడేసారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు గత





ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందంటే...అంతకంటే ఎక్కువగా ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేశారని విమర్శించారు. సుప్రీకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పోరేట్ స్కూళ్ళలో ఉచిత విద్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలను ఎంపానెల్ లో చేర్చాలని, అడ్వర్టయిజ్మెంట్ పెంటింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య కోరారు. ఈ ధర్నాలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, ఆర్. వెంకటేశ్వర్లు, కుడుతాడి బాపురావు, ఎం.యాదగిరి, కె.పాండురంగారావు, వివిధ జిల్లాల నాయకులు కంతేటి రమాదేవి, పద్మనాభరావు, ఉదయ్ భాస్కర్ రెడ్డి, గిరిబాబు, అక్బర్ పాషా, పంతాటి రవీందర్, పి.గోపాల్, ఎం.గోపాల్, జక్కుల విజయకుమార్, స్వామిదాస్, మిట్టపల్లి మధు, సత్యగౌడ్, సత్య నారాయణ, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు, నీల నరేష్ , మల్లేష్, అశోక్,శంకర్, డప్పు రామస్వామి, శాంతి, సౌభాగ్యవతి, సుష్మ, మంజులారెడ్డి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ డీ ఎస్ జగన్‌కు అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.

# గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, సూచించారు, శశాంక ఐఏఎస్..

రంగారెడ్డి జిల్లా. డిసెంబర్ 01, (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి పూర్తి కానీ పనులను వేగవంతగా పూర్తి చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక ఐఏఎస్, సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8 మరియు 9వ తేదీలలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ పై ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక ఐఏఎస్, రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు, అడిషనల్ డిజి డి.ఎస్.చౌహాన్ లతో కలిసి అన్ని విభాగాల హెచ్ఓడిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. వివిధ దేశాల నుండి, రాష్ట్రాల నుండి వచ్చే అతిథులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్నీ రకాల సదుపాయాలను కల్పించాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా తమకు కేటాయించిన పనులను ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు.





విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని, ఇంటర్నెట్ సౌకర్యంలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. రవాణా సౌకర్యం, త్రాగు నీరు, మరుగుదొడ్లు, హెలిప్యాడ్లు, పార్కింగ్ స్థలాల ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. మెడికల్ సిబ్బందితో అవసరమైన వద్ద శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ కు వివిధ ప్రాంతాల నుండి దేశాల నుండి డెలిగేట్స్ వస్తున్న సందర్భంగా విమానాశ్రయం నుండి గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రాంతం వరకు రోడ్లు పరిశుభ్రంగా ఉండాలని, గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రాంతంలో పారిశుద్ధ్యం చేపట్టాలని చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని, రోడ్లపై ఎక్కడ ఎలాంటి చెత్త లేకుండా చూడాలని సూచించారు. మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అగ్నిపక శాఖ అధికారులు ఎలాంటి సంఘటనలు జరగకుండ చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లుకు తావ్వివకుండా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ విధులని బాధ్యతో నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో ప్రోటోకాల్ సెక్రటరీ నర్సింహా రెడ్డి, అధికారులు ప్రేమ్ రాజ్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా బోర్డు ఎండి కె.అశోక్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, ఆర్ అండ్ బి, ఫైర్ సేఫ్టీ, ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, టిజిఎస్పీడిసిఎల్, టూరిజం, ఆరోగ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది..

# గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తాలి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 1.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామ ప్రజలు తనను ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని మండల పరిధిలోని లోతుకుంట గ్రామ సర్పంచి అభ్యర్థిగా సంకబుడ్డి శ్రీను నామినేషన్ దాఖలు చేసినారు. వలిగొండ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ దగ్గర నామినేషన్ దాఖలు చేసి ఆయన మాట్లాడుతూ గ్రామంలో సమస్యల పైన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో లోతుకుంట గ్రామ శాఖ ఆధ్వర్యంలో కృత నిశ్చయంతో రాజీలేని అభివృద్ధి చేసి చూపిస్తానని లోతుకుంట గ్రామ ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆయనతో పాటు వార్డు నెంబర్లు నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# గ్రామాల్లో కాకరేపుతున్న పంచాయతీ ఎన్నికలు

**- అసలు సర్పంచి జీతం ఎంతో తెలుసా?**
**- సర్పంచిలకు గౌరవ వేతనం నెలకు రూ.6,500 చెల్లిస్తున్న ప్రభుత్వం,**
**- ప్రభుత్వ అధికారిక కార్యక్ర మాల్లో ప్రోటోకాల్ ప్రకారం సర్పంచికి ప్రత్యేక ఆహ్వానం,**
**- గ్రామానికి ప్రథమ పౌరుడి, పౌరురాలిగా గౌరవం,,,**

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 30:(తెలంగాణ పత్రిక):-




గ్రామ పంచాయతీకి ఎన్నికయ్యే సర్పంచి అంటే గ్రామానికి ప్రథమ పౌరుడి,పౌరు రాలిగా మంచి గౌరవం దక్కుతుంది,ప్రభుత్వం నిర్వహించే అధికారిక కార్యక్ర మాల్లో ప్రోటోకాల్ ప్రకారం సర్పంచిని తప్పకుండా ఆహ్వానిస్తారు, గౌరవ వేతనం కింద ప్రభుత్వం నెలకు రూ.6,500 వారి బ్యాంకు ఖాతాలో వేస్తుంది, సర్పంచి పదవిలో ఉన్నవారికి కొన్ని అధికారాలతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయి, నెలకోసారి పంచాయతీ పాలకవర్గంతో కలిసి సమావేశం ఏర్పాటు చేయించాల్సి ఉంటుంది, రెండు నెలలకోసారి గ్రామసభ తప్పనిసరిగా నిర్వహించాలి, గ్రామాభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించాలి, పంచాయతీ లోని ఆదాయ, వ్యయాల ఖాతాలను సర్పంచి తనిఖీ చేయించాలి,గ్రామాభివృద్ధి నిధులను సక్రమంగా వినియో గించేలా చర్యలు తీసుకోవాలి, గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించడం కోసం మొక్కలు నాటించాలి,వీటిలో 85 శాతం మొక్కలు బతికేలా చర్యలు చేపట్టాలి, గ్రామంలో నర్సరీని ఏర్పాటు చేయించాలి,ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించుకొని వాడుకునేలా గ్రామ ప్రజలకు ప్రోత్సహించాలి, చెత్తా చెదారం రోడ్డుపై వేస్తే రూ.500 జరిమానా విధించే అధికారం సర్పంచికి ఉంటుంది, పారిశుద్ధ్యం బాగుండేలా చర్యలు తీసుకోవాలి, ఉప సర్పంచి, వార్డు సభ్యులకు పారితోషికం, గౌరవ వేతనం లాంటివి ఏమి ఉండదు, గ్రామానికి సేవ చేసి ప్రజల మన సుల్లో స్థానం సంపాదించుకోవటానికి మాత్రమే ఈ పదవులు ఉపయోగ పడతాయి, వార్డు సభ్యులు మూడు సమావేశాలకు, మహిళా సభ్యులు ఆరు సమావేశాలకు వరుసగా హాజరు కాకపోతే జిల్లా కలెక్టర్ వారిని పదవికి అనర్హులుగా ప్రకటిస్తారు, సర్పంచి తన విధులను సక్రమంగా నిర్వహించక పోయినా, రెండు నెలలకు ఒకటి చొప్పున మూడు సార్లు గ్రామ సభలు జరపక పోయినా చట్టంలోని సెక్షన్-33 ప్రకారం సర్పంచి తన పదవిని కోల్పోయే అవకాశం ఉంది,అవినీతి ఆరోపణలు నిరూపితమైతే ప్రజాప్రతినిధ్య చట్టం-1951లోని సెక్షన్-8 కింద పదవి నుంచి తొలగిస్తారు, గ్రామ పంచాయతీ ఆడిట్, లెక్కలు పూర్తి చేయక పోతే సెక్షన్-23 ప్రకారం తప్పకుండా వేటుపడుతుంది, మూడంచెల పంచాయతీరాజ్ విధానంలో మొదటిది గ్రామ పంచాయతీ, దీనికి గ్రామ సర్పంచ్ రాజకీయ అధిపతి, సర్పంచ్‌కు పరిపాలనలో సహకరించేందుకు పంచాయతీ కార్యదర్శి ఉంటారు, వీరిని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది, వీరిద్దరి సమన్వయంతోనే గ్రామ పంచాయతీ తన అధి కారాలు విధులను సమర్థవంతంగా నిర్వహిస్తుంది సర్పంచి అధికారాలు, విధులు, గ్రామ పంచాయతీ,గ్రామసభ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు, గ్రామంలో ప్రథమ పౌరులుగా వ్యవహరిస్తారు, పంచాయతీ స్థాయిలో రాజకీయ అధిపతిగా ఉంటారు, పంచాయతీకి సంబంధించిన రికార్డుల తనిఖీలు నిర్వహిస్తారు, పంచాయతీ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల నుంచి సమాచారం తీసుకోవచ్చు, పంచాయతీ వార్షిక ఖాతాలను ఏటా క్రమం తప్పకుండా ఆడిటింగ్ చేయించాలి, పంచాయతీ సెక్రటరీపై పరిపాలనా పరమైన నియంత్రణ కలిగి ఉంటారు, పంచాయతీ చేసిన తీర్మానాల అమలుకు కట్టుబడి కృషి చేస్తారు, తన పరిధిలోని ప్రాథమిక పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాలు,ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం,మొదలైన వాటిని సందర్శించి,వాటి పనితీరును పరిశీలిస్తారు, గ్రామ పంచాయతీలోని వార్డు సభ్యుల అనర్హతలను జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకెళ్తారు, తొలగింపు, సర్పంచ్ అధికార దుర్వినియోగానికి పాల్పడినా, ప్రభుత్వ చర్యలను ఉద్దేశపూర్వ కంగా అమలు చేయక పోయినా జిల్లా కలెక్టర్ పదవి నుంచి తొలగిస్తారు, ఇలా పదవికోల్పోయిన వారు రెండేళ్ల వరకు సంబంధిత పదవులకు తిరిగి పోటీ చేసే అవ కాశం కోల్పోతారు.

# బాన్సువాడ పట్టణంలో నూతన ట్రాఫిక్ విధానం ప్రారంభం

**- కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

కామారెడ్డి ,డిసెంబర్ 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాబాన్సువాడ పట్టణంలో నూతన ట్రాఫిక్ విధానం ప్రారంభం రోడ్డు నియమాలు పాటించండి, సురక్షితంగా ఇంటికి చేరండి ప్రజల ప్రాణ భద్రతకై జిల్లా పోలీస్ శాఖ మరో ముందడుగు %-% బాన్సువాడ పట్టణంలో నూతన ట్రాఫిక్ విధానం ప్రారంభం ప్రతి ప్రాణం విలువైనది ట్రాఫిక్ భద్రత అత్యవసరం. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలే నిజమైన ఆయుధాలు. జిల్లా ఎస్పి శ్రీ యం రాజేష్ చంద్ర. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణ భద్రతను కాపాడాలనే దృఢసంకల్పంతో జిల్లా పోలీస్ శాఖ మరొక ముఖ్యమైన ముందడుగు వేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా బాన్సువాడ పట్టణంలో కూడా ప్రత్యేక ట్రాఫిక్ వ్యవస్థను అమలు చేయడం జరిగింది. ఒక ట్రాఫిక్ ఎస్సైతో పాటు నలుగురు కానిస్టేబుళ్లను నియమించి పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణను మరింత బలపర్చారు. ఈ మొత్తం వ్యవస్థ బాన్సువాడ టౌన్ ఎస్ హెచ్ ఓ శ్రీధర్ కుమార్ పర్యవేక్షణలో పని చేయ బడుతుంది. ప్రజలు సురక్షితంగా ప్రయాణించేందుకు ట్రాఫిక్ బృందం నిరంతరం పర్యవేక్షణ చేస్తుంది. రహదారి నియమాలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రయాణించే ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరేలా అన్ని చర్యలు తీసుకుంటోంది. జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర మాట్లాడుతూ ప్రతి ప్రాణం కూడా విలువైనదే. బాన్సువాడలో ట్రాఫిక్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం కోసం ముందు అడుగు వేశాం. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా మీరు మీ కుటుంబానికి రక్షణ కల్పించగలరు.” మనమందరం రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటిస్తూ, ఇతరులలోనూ అవగాహన పెంపొందించి, ప్రమాదాల బారిన పడకుండా మన అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవాలి అన్నారు. స్థానిక సీఐఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేయండి : డీసీసీ అధ్యక్షుడికి మంత్రి పొంగులేటి పిలుపు

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం సంజీవ్ రెడ్డి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి నూతన అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలందరికీ భరోసా ఇస్తూ. వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఇదే విధంగా ఖమ్మం జిల్లాలో నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీకి అట్టిపెట్టుకుని ఉన్న నాయకులు, కార్యకర్తలందరికీ సమ ప్రాధాన్యత ఇచ్చి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డీసీసీ మాజీ జిల్లా అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్స్యకారులు ఉచిత చేప పిల్లలు పెంచి ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**- సంతోష్ కుమార్ ఎఫ్ ఎఫ్ ఓ**

వెల్దుర్తిమండల ప్రతినిధి, డిసెంబర్,01 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా చెరువుల్లో చేపలు పిల్లను వదులుతున్నామన్నారు. ఇందులో భాగంగా సోమరినాడు మండల కేంద్రమైన వెల్దుర్తి లోని కుడి చెరువు. దేవత ల చెరువుల్లో ఉచితంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని జిల్లా మత్స్యశాఖ అధికారి సంతోష్ కుమార్ అన్నారు. దీంతో వచ్చేశాక సకార సంఘాల్లో ఉన్న మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉచితంగా విడుదల చేసిన చేపలతో అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఇందులో భాగంగా దేవతల చెరువులో. మూడు లక్షల 70 వేల ఐదువందల చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు. అలాగే కుడి చెరువులో మూడు లక్షల 70 వేల చేప పిల్లలను వదలడం జరిగిందని ఆయన తెలిపారు. చేప పిల్లల రకాలు. బొచ్చ..మృగాల. రాహు. చేప పిల్లను ఉచితంగా వివిధ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఎఫ్ఓ. శేఖర్ ఫీల్డ్ మెన్. గంగపుత్ర సంఘం అధ్యక్షులు బాలరాజ్. కార్యదర్శి అశోక్. కోశాధికారి శ్రీనివాస్. డైరెక్టర్ మల్లేష్. మధు. లతోపాటు సురేష్. రాజు. కృష్ణ. అశోక్. ఆంజనేయులు. సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## వేల్జిపూర్‌లో వరుసగా రాగి వైరు చోరీలు

ఇల్లంతకుంట డిసెంబర్ 1 ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండలం వేల్జిపూర్ గ్రామంలో రాగి వైర్ల చోరీలు వరుస గా జరుగుతున్నాయి. గ్రామానికి చెందిన గుండా శ్రీనివాస్ వ్యవసాయ స్టార్టర్ నుండి బోర్ వరకు ఉన్న రాగి వైరు సుమారు 40 మీటర్లు దొంగలు కట్ చేసి ఎత్తుకెళ్లారు.అదే గ్రామానికి చెందిన గుండా వెంకటేష్ రైతు బోరుకు ఉన్న రాగి వైరును కూడా దొంగలు లక్ష్యంగా చేసుకుని సుమారు 30 మీటర్లు అపహరించారు.కొన్ని రోజుల క్రితం ఎల్లమ్మ గుడి బోర్డుకు ఉన్న రాగి వైరును గుర్తు తెలియని వ్యక్తులు కట్ చేసి దాదాపు 15 మీటర్లు తీసుకెళ్లారు. ఒకే గ్రామంలో వరుసగా ఇలా జరుగుతున్న చోరీలతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళ గస్తీ పెంచి దొంగలను పట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు జడ్పీహెచ్ఎస్ మార్చాల క్రీడాకారిణి ఎంపిక



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) డిసెంబర్ 01

గత నెలలో నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో యం జె పి జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి జూనియర్ కబడ్డీ బాలికల సెలక్షన్స్ లో డి. మౌనిక పదవ తరగతి జెడ్పిహెచ్ఎస్ మార్చాలా క్రీడాకారిని పాల్గొని ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగినది ఈ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలు డిసెంబర్ 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు నల్గొండ జిల్లాలోని హాలియా లో జరుగుతున్న 51వ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా జట్టు తరఫున ప్రాతినిథ్యం వహిస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య గౌడ్ తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారిణి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియ జేశారు.

## పంచాయతి ఎన్నికలు -2025 మండలం లోని మూడవ విడతలో 6 నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో తేది 3 నుండి 5 వరకు సర్పంచి మరియు వార్డు సభ్యులకు 6 స్థానాలకు కేంద్రాలు ఏర్పాటు

గొల్లపల్లి డిసెంబర్ 01 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండలంలోని 27 గ్రామాలను ఆరు క్లస్టర్లుగా 6 కేంద్రాలు విభజించారు 1.గొల్లపల్లి క్లస్టర్ గొల్లపల్లి,గోవిందుపల్లి, రాపల్లి మరియు వార్డు నామినేషన్లు స్వీకరించబడతాయి. 2.రాఘవపట్నం క్లస్టర్ రాఘవ పట్నం, గంగదేవిపల్లి, అగ్గిమల్ల, గుంజపడుగు 3 తిరుమలాపూర్ (పిడి) క్లస్టర్ తిరుమలాపూర్(పిడి),ఆత్మకూర్, దమ్మన్నపేట, లక్ష్మీపూర్, రంగదా మునిపల్లి 4 చిల్వాకోడూర్ క్లస్టర్ చిల్వకోడూర్, చందోలి దట్నూర్, భీమ్రాజ్ పల్లి, అబ్బాపూర్ 5 వెనుగుమట్ల క్లస్టర్ వెనుగుమట్ల, బొంకూరు, లోత్తునుర్, ఇస్రాజపల్లి 6 ఇబ్రహీం నగర్ క్లస్టర్ ఇబ్రహీం నగర్, బీబీ రాజు పల్లి శంకర్రావుపేట తిర్మలాపూర్, వెంగలాపూర్ నందిపల్లి అసిస్టెంట్ ఎలక్షన్ ఆథారిటీ (మండల పరిషత్ అభివృద్ధి అధికారి) తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి, డిసెంబర్ 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబిక్కనూర్మండలంలోని అంతంపల్లి గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన సింగిల్ విండో సొసైటీ డైరక్టర్ స్వరూప సిద్దారాములుతో పాటు కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు కప్ప గోవర్ధన్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. పోచయ్య, లింబారెడ్డి, యాచాం సురేష్ గుప్తా,రాజిరెడ్డిలు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ చిట్టడి మధు మోహన్ రెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## సర్పంచ్ అభ్యర్థిగా మోదుగు రజితా రెడ్డి నామినేషన్

మాడుగులపల్లి/నల్గొండ/డిసెంబర్ 1:(తెలంగాణ పత్రిక):-



మాడుగుల పల్లి మండలం పాములపాడు గ్రామపంచాయతీ క్లస్టర్లు పరిధిలో చిరుమర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మోదుగు రజిత రెడ్డి భర్త లింగారెడ్డి సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో నా మీద ఎంతో నమ్మకంతో గ్రామ పంచాయతీని మరింత అభివృద్ధి చేసేందుకు గ్రామ ప్రజలు సహకారంతో నాకు ఈ టిక్కెట్ ఇవ్వటం ఎంతో ఆనందంగా ఉందని. కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ అండగా ఉంటానని కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి పథకాలే నన్ను వార్డు మెంబర్లను ఈ యొక్క గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా వార్డు మెంబర్లుగా నిలబెడతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, శ్రీశైలం, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ నియోజకవర్గంలో పలుచోట్ల సర్పంచ్ , వార్డు మెంబర్ల నామినేషన్లు

**- ఎన్నికలలో భాగంగా నామినేషన్ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**



మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 1:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో మిర్యాలగూడ మండలం మరియు దామరచర్ల మండలాలలో ఈరోజు రెండవ రోజు నామినేషన్ల ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు బా.రా.స పార్టీ మద్దతుదారుల తరపున వేసిన నామినేషన్ల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించి ఇంటింటికి పదేళ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి గ్రామాలలో గులాబీ జెండాలను ఎగర వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుందూరు వీర కోటిరెడ్డి, చౌగాని బిక్షం గౌడ్, కొనకంచి శేఖర్ రావు, మోహన్ గౌడ్, సోము సైదిరెడ్డి, నాగిరెడ్డి, బాల సత్యనారాయణ, కొండారపు బ్రదర్స్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి కి కర్మకాండ నిర్వహించిన కూతురు



కామారెడ్డి, డిసెంబర్ 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో ఈ హృదయ విదారక ఘటన కామారెడ్డి పట్టణం లో సోమవారం చోటుచేసుకుంది. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన లకుంట్ల సుదర్శన్ కుటుంబంతో సహా కామారెడ్డి పట్టణంలోని స్నేహపురి కాలనీలో అద్దెకు ఉంటున్నాడు. ఊర్లో ఉన్న ఎకరం భూమిలో వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. ఆయనకు ముగ్గురుకూతుర్లు పెద్ద కూతురు కర్మకాండ నిర్వహించారు ఈ సంఘటన అందరిని కంటతడి పెట్టించింది.

## కాంగ్రెస్ వామపక్షాల పొత్తు లో భాగంగా సర్పంచి అభ్యర్థి నామినేషన్

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 1:(తెలంగాణ పత్రిక):-



పంచాయతీ ఎన్నికలలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామం లో వామపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీతొ పొత్తులో భాగంగా కలిసి పోటీ చేస్తున్నారు. సర్పంచ్‌గా వామ పక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి 12 మంది వార్డ్ మెంబర్లు నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు గాయం ఉపేందర్రెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి పుష్పల రవి, మాజీ సర్పంచి తాళ్లపల్లి రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి మహబూబ్ అలీ, వెంకటయ్య, గాయం రజిత, జొన్నలగడ్డ అరుంధతి, కనకంటి రామకృష్ణ, పాక మధు, గువ్వల నాగమణి, గువ్వల శేఖర్, చీమటి అంజి, నక్క శ్రీను, మూసి పుల్లయ్య, వెంకన్న, లక్ష్మమ్మ, ఎల్లయ్య, పుల్లమ్మ, నాగమణి, దేవకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 01,( తెలంగాణ పత్రిక )




సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో రానున్న నూతన సంవత్సరం వేడుకలను -2026ను పురస్కరించుకొని, డిసెంబర్ 31న వివిధ ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ ఈవెంట్లకు సంబంధించి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తెలిపారు. ఈవెంట్లు నిర్వహించదలచిన నిర్వాహకులు 21.12.2025 లోపు తప్పనిసరిగా cybpms.telangana.gov.in వెబ్ పోర్టల్ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి. టికెట్‌తో జరిగే న్యూ ఇయర్ ఈవెంట్లకు కమర్షియల్,టికెటెడ్ ఈవెంట్స్ ఫారం, టికెట్ లేని ఈవెంట్లకు నాన్ కమర్షియల్, నాన్ టికెటెడ్ ఈవెంట్స్ ఫారంను ఎంపిక చేసుకోవాలి. ఫిజికల్/ నేరుగా సమర్పించిన దరఖాస్తులు, అలాగే 21.12.2025 తర్వాత సమర్పించిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోరు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ నుంచి 100 మంది సిపిఎంలో చేరిక

**- పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరిక : ఆలేటి బిందు**

మిర్యాలగూడ ప్రతినిధి డిసెంబర్ 1:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ మండలంలోని ఆలగడప గ్రామం లోని కాంగ్రెస్, బిఆర్ఎస్ కు చెందిన 100 మంది సోమవారం రాత్రి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సిపిఎం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం పార్టీకి పేద ప్రజలు అండగా నిలవాలని కోరారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం రాజులేని పోరాటాలు నిర్వహిస్తుందని ఏనాడు పదవుల కోసం ఆశించ కుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు. పేద ప్రజలు సిపిఎం పార్టీకి అండగా నిలిచి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపు నిచ్చారు. సిపిఎం పార్టీ సిద్ధాంతాలను యువత మహిళలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజా మానవాళికి ఎర్రజెండనే ప్రత్యామ్యామని యువకులు చైతన్యవంతులై సిపిఎం పార్టీని బలపర చాలని కోరారు. సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరా అని ఆలేటి బిందు అన్నారు. పేద ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ సిద్ధాంతాలను నచ్చి తనతోపాటు తన కుటుంబం బంధువులు గ్రామంలోని యువకులు మహిళలు వందమందికి పైగా సిపిఎం పార్టీలో చేరినట్లు బీటెక్ చదివిన విద్యార్థి ఆలేటి బిందు తెలిపారు. సమాజ శ్రేయస్సు కొరకు సిపిఎం పార్టీ చేస్తున్న ఉద్యమాలు ఎంతో గొప్పవి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం పేద ప్రజలపై ఉందని చెప్పారు. ఆలగడప గ్రామ సర్పంచ్గా తాను బరిలో నిలుస్తున్నానని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఆమె తో పాటు పూసపాటి నాగేందర్, పెద్ద పంగ మహేష్, మంద మహేష్, కొత్తపల్లి ఎల్లయ్య, కొత్తపల్లి శ్రీను, తోకల కోటయ్య, యార సుందరి, ఇంద్రపల్లి మధు, మీసాల వినోద్, యారం నాగరాజు మరి కొంతమంది చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పట్టిం రామచంద్రయ్య, పట్టేటి వెంకటయ్య, భాషబోయిన పాపయ్య, పి వెంకటయ్య, గండెల శ్రీను, నాగేందర్, రామదాసు, వెంకట నారాయణ,సైదాచారి,ఇంద్రపల్లి సీమోను తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమిటిరెడ్డిని భర్తరఫ్ చేయాలి

**-అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం ప్రతినిధులు**

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్01 ( తెలంగాణ పత్రిక )



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రివర్గం నుంచి భర్తరాఫ్ చేయాలని అఖిల భారత యాదవ యువజన సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని యాదవ భవన్లో జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన పత్రిక సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీలారపు పర్వతాలు యాదవ్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవులు మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో యాదవ కుటుంబంకు చెందిన మామిడి లక్ష్మి, మామిడి గిరి యాదవులపై మంత్రి అనుచరుడు ఉట్కూరి సందీప్ ప్రవర్తించిన అనాగరిక ఘటనను ముక్తకంఠంతో ఖండిస్తున్నా మన్నారు. నిందితుల పై కఠినమైన చర్యలు తీసు కోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే యాదవుల తరపున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి, వారికీ బుద్ధి చెప్తామని హెచ్చరి ంచారు. ఇట్టి సంఘటనలను ప్రోత్సహిస్తున్న ఆ జిల్లా మంత్రి కోమిటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఏ సంఘటనలకు పాల్పడతారో ఆ సంఘటనలతోటే వారికి ప్రతి చర్యగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ అవమాన సంఘటనకు బాధ్యత వహించి ఆ అభ్యర్థిని ఏకగ్రీవంగా సర్పంచ్ గా ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా యాదవులు ఎదుగుతున్న క్రమాన్ని తట్టుకోలేక ఇలాంటి చిల్లర ఘటనలకు పాల్పడుతున్నారని ఇకముందు ఏ సందర్భంలో అయినా ఎవరైనా ఇలాంటి దాడులకు పాల్పడితే అదే దాడితో వారికి బుద్ధి చెప్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోసాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి దారవేణి పోచం యాదవ్, మంద భాస్కర్ యాదవ్, రామగుండం యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మినవేని కుమార్ యాదవ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, జిల్లా నాయకులు దారవేణి రాజు యాదవ్, గట్టయ్య యాదవ్, కేశవులు యాదవ్, సత్యం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ వ్యవస్థను కాపాడే బాధ్యత ఇంటి మహిళలదే

**- శిశుమందిరాలు సంస్కార కేంద్రాలు..**
**- మాతృశక్తి ప్రాంత సహసంయోజక్ శ్రీవాణి.**

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 1 ( తెలంగాణ పత్రిక )




శిశుమందిరాలు విద్యార్థుల్లో సంస్కారాన్ని నింపే కేంద్రాలని విశ్వహిందూ పరిషత్ మత్యశక్తి ప్రాంత సహ సంయోజక్ శ్రీవాణి ఉద్ఘాటించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వందేళ్ళ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శ్రీసరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యాభారతి అఖిల భారతీయ శిక్షాసంస్థ ఆధ్వర్యంలో సప్తశక్తి సంఘం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ, మహిళలో దాగివున్న సప్తశక్తులు, కుటుంబ ప్రభోదన్, పర్యావరణంపై భారతీయ దృష్టికోణాన్ని వివరించారు. భారతీయ సనాతన ధర్మ ఆచారాలను మహిళలు ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కుటుంబ వ్యవస్థను కాపాడే బాధ్యతను ఆదర్శవంతమైన ఇంటి మహిళగా స్వీకరించాలన్నారు. పిల్లలు సక్రమమార్గంలో పెరగాలన్నా, వారిని ఆదిపరాశక్తులుగా తీర్చిదిద్దాలన్న ఇంట్లో మహిళలదే కీలకపాత్ర అన్నారు. విద్యాభారతి పేరున దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్యాసంస్థలను నెలకొల్పి భావిభారత పౌరులుగా పిల్లలను తయారు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం మాతృశక్తి జిల్లా కార్యవాహ తారాబాయి మాట్లాడుతూ, దేశంలో ఉన్నతిలో మహిళల పాత్రపై అభిప్రాయాలను మహిళలతో పంచుకున్నారు. అనంతరం కుటుంబ ప్రభోదనులో భాగంగా ఉమ్మడి కుటుంబాలన్ని నడిపిస్తున్న సత్తెమ్మను, స్వయంఉపాధితో రాణిస్తున్న లహరి బోటిక్స్ సంధ్య, తోడుపునూరి కమలకు సన్మానం చేశారు. ఈ సమ్మేళనానికి గండు స్రవంతి అధ్యక్షత వహించగా, పాఠశాల ప్రధానాచారిణి మోర మంజుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా నాగిరెడ్డి వెంకటరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

తెలంగాణ పత్రిక. డిసెంబర్ 1 నడిగూడెం



మండలం లోని నారాయణ పురం (కేపీ గూడెం )గ్రామం లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా నాగిరెడ్డి వెంకట్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకం తో పార్టీ అధ్యక్షుడు గా నన్ను ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్య ల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించు కోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ఈ సమావేశం లో మాజీ సర్పంచ్ వెంకన్న, శీను, శ్రీనివాస్ రెడ్డి దాసరి శీను,నాగేందర్ రెడ్డి, సతీష్, లింగారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకట్రామిరెడ్డి,నర్సిరెడ్డి సుధీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# 1 కోటి 29 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల**

**- ఒక యజ్ఞం లాగా చేపడుతున్న చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి కార్పొరేటర్ బన్నాల**

**- అభివృద్ధిలో నంబర్ 1 చిల్కానగర్ డివిజన్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 1 తెలంగాణ పత్రిక

చిల్కానగర్ డివిజన్ లో 1 కోటి 29 లక్షల రూపాయల వ్యయంతో పలు కాలనీలో బస్తీల్లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు బాలాజీ ఎంక్లేవ్ నార్త్ కళ్యాణ పురిలో నీ ఉద్యానవనాలలో వాకింగ్ ట్రాక్, వాచ్మెన్ రూమ్ చైన్ లింక్ ఫెన్సింగ్ సీసీ కెమెరాలు, గజబు, బెంచీలు గ్రీనరీ తో కూడిన చెట్ల మొక్కలు గార్డెనింగ్ మొదలగు వాటికి శంకుస్థాపన బీరప్ప గడ్డ ప్రాంతంలో పలు వీధుల్లో లైబ్రరీ ఎదురుగా గల్లీలో తులసి డాక్టర్ గల్లీలు సిసి రోడ్ల కు శంకుస్థాపన బీరప్ప గడ్డ బస్తీ దావఖాన గల్లీలో మరియు బుచ్చిరెడ్డి ఇంటి ఎదురుగా గల్లి లో నూతన డ్రైనేజీ పైప్లైన్ ఏర్పాటుకు శంకుస్థాపన సాయిరాం నగర్ కాలనీలో బాక్స్ డ్రీమ్ మరమ్మతుకు శంకుస్థాపన చిల్కానగర్ బొడ్రాయి వెనకాల గల్లీలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఎమ్మెల్యే ఎలక్షన్ లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని కొనియాడారు అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో అభివృద్ధి పనులు ఒక యజ్ఞం లాగా చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, చిల్కానగర్ డివిజన్ కి అత్యధికంగా అభివృద్ధి పనులకు నిధులు సేకరించామని ఇప్పటికీ 105 కోట్ల రూపాయలు దాటాయని చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని పెద్ద ఎత్తున నిధులు సేకరించే విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీ ఈ వెన్నెల గౌడ్ ఏ ఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు మహిళా నాయకురాలు, బస్తీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్

కామారెడ్డి, డిసెంబర్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో బ్యాలెట్ బాక్స్‌ల వినియోగం – సంసిద్ధత – భద్రత పై కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి తో కలసి సోమవారం నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయితీ సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, పోలింగ్ లో వినియోగించే బ్యాలెట్ బాక్సుల పంపిణీ, భద్రత, నిల్వ, రవాణా, సీలింగ్ వంటి అన్ని అంశాల పై గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తు ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండ పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని ఎన్నికల సాదారణ పరిశీలకులు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమావేశ నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తీసుకున్న చర్యలు, ఎన్నికల పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలు, రెండవ విడత నామినేషన్ ప్రక్రియ రేపటితో ముగియనున్నందున చేపడుతున్న చర్యలు పై నోడల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్ ,ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం, ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి ప్రతిరోజు నివేదికలు పంపే విధంగా ఎం సి సి నోడల్ అధికారి, అభ్యర్థులు ఖరారు అయిన తర్వాత అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన వివరాలు రిపోర్టులను ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి ,బ్యాలెట్ పేపర్లను బ్యాలెట్ అధికారి చూడాలని, రాజకీయ ప్రకటనలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా ద్వారా నిర్వర్తించే విధులు సంబంధిత అధికారి పర్యవేక్షించాలని నోడల్ అధికారులు మరోసారి వారికి కేటాయించిన విధులను పై అవగాహన చేసుకోని ఎన్నికల నియమ ,నిబంధనలను క్షుణ్ణంగా చదివి ఎక్కడ తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలని, అధికారులు, టెక్నికల్ టీములు, రవాణా విభాగం, ఎన్నికల శాఖ సిబ్బందికి తమ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఎన్నికల నియమ. నిబంధనలు పాటించాలని ఆన్నారు. బ్యాలెట్ బాక్స్‌ల సంఖ్య – అందుబాటు నాణ్యత తనిఖీ ప్రతి మండలానికి అవసరమైన బ్యాలెట్ బాక్స్ లను లెక్కించి జాబితా ఖరారు చేయాలి. పాడైపోయిన, వినియోగయోగ్యం కాని బాక్స్ లను వెంటనే మార్చాలి. బాక్స్ ల లాక్‌లు, స్లాట్‌లు, సీల్ పాయింట్లు సక్రమంగా పనిచేస్తున్నాయా నిర్ధారించాలి. భద్రత, నిల్వ బ్యాలెట్ బాక్స్‌లు డిపాజిట్ కేంద్రాలలో 24ఐ7 భద్రతతో భద్రపరచాలి. సీసీ కెమెరా పోలీసు పహారా తప్పనిసరి. ఏ విధమైన అనధికార ప్రవేశం ఉండకూడదు. రవాణా సన్నాహాలు పోలింగ్ రోజు బాక్స్‌లను సురక్షితంగా పోలింగ్ స్టేషన్లకు తరలించడానికి ప్రత్యేక రవాణా ప్రణాళిక సిద్ధం చేయాలి, రవాణా వాహనాలకు జిపిఎస్, సెక్యూరిటీ సిబ్బంది, సీల్డ్ వాహనాల వినియోగం పరిశీలించాలి. పోలింగ్ అనంతరం బాక్సుల రిసీవ్ ,స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు పోలింగ్ ముగిసిన తర్వాత ప్రిసైడింగ్ ఆఫీసర్స్ నుండి బాక్సులను స్వీకరించే కౌంటర్లు సిద్ధం చేయాలి, పార్టీ ఏజెంట్లు సమక్షంలో సీలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి. శిక్షణ , అవగాహన పిఓలు, ఏపీఓలు, పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్స్ వినియోగం, సీలింగ్, ప్యాకింగ్ విధానం పై ఇస్తున్న ప్రత్యేక శిక్షణ లో అన్ని అంశాల పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ స్థాయి అధికారులందరూ బ్యాలెట్ పేపర్లు , బాక్స్ హ్యాండ్లింగ్‌లో ఏ తప్పిదం జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు . ఈ సమావేశం లో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, సీఈఓ చందర్, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మరో భారీ స్కాంకు తెరదీసిన రేవంత్ సర్కార్ హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, డిసెంబరు 01 ( తెలంగాణ పత్రిక )



థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ రూ. 50వేల కోట్ల స్కాంకు తెరలేపిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. థర్మల్ విద్యుత్‌ను తగ్గిస్తామన్న ప్రభుత్వం.. కొత్త ప్లాంట్లు ఎందుకు నిర్మిస్తోందని ప్రశ్నించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అధికారులను అవమానించిన కుమార్ రాజాను వెంటనే తరిమికొట్టాలని హెచ్చరించారు. విద్యుత్ శాఖలో తెలంగాణ ప్రాంత అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంపై అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. కమీషన్ల కోసమే కొత్త విద్యుత్ ప్లాంట్లు నిర్మిస్తున్నారని ఆరోపణలు చేశారు. ఎన్టీపీసీ రూ. 4.12పైసల్లకు యూనిట్ విద్యుత్ ఇస్తామంటే తీసుకోవడానికి కాంగ్రెస్ సర్కార్ ఎందుకు ముందుకు రావట్లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్టీపీసీ 2,400 మెగావాట్ల విద్యుత్ ఇస్తామంటే ఎందుకు ముందుకు రాలేదు? అని నిలదీశారు హరీశ్‌రావు. ఎన్టీపీసీ ఇచ్చే తక్కువ ధర కరెంటును కాదని.. సొంతంగా విద్యుత్ ప్లాంట్లు ఎందుకు ఏర్పాటు చేస్తామని అంటున్నారని ప్రశ్నించారు. రామగుండం విద్యుత్ ప్రాజెక్టుతో ప్రజలపై రోజుకు రూ. 9కోట్లు భారం పడుతోందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే విద్యుత్ రంగంలో ఈ దుస్థితి నెలకొందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 50వేల కోట్ల స్కాం బయట పెట్టినందుకే తనను కాంగ్రెస్ నేతలు టార్గెట్ చేశారని ఆరోపణలు చేశారు. కమీషన్లు తీసుకోవటంలో మాత్రమే తాను అనిఫిట్ అని చెప్పుకొచ్చారు హరీశ్‌రావు. విద్యుత్ శాఖను తెలంగాణ ప్రభుత్వం నడుపుతుందా..? లేదా ఏపీ ప్రభుత్వం నడుపుతుందా? అని ఎద్దేవా చేశారు. విద్యుత్ శాఖలో తిష్టవేసుకుని కూర్చున్న ఆంధ్ర ప్రాంత అధికారులను వెంటనే సాగనంపాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్పంచ్ ఎన్నికలను ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. ఓటర్లను సీఎం పరోక్షంగా ప్రభావితం చేస్తుంటే.. ఎన్నికల సంఘం ఏం చేస్తోంది..? అని ప్రశ్నించారు. గ్రామాల్లో ఎన్నికలు జరుగుతుంటే.. పట్టణాల్లో సీఎం తిరుగుతానంటే ఎలా అని నిలదీశారు హరీశ్‌రావు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 1: (తెలంగాణ పత్రిక): –

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి అన్నారు. సోమవారం నాగార్జునసాగర్ పరిధిలోని పెద్దవుర, మిర్యాలగూడ నియోజకవర్గం పరిధి లోని దామరచర్ల మండల కేంద్రాలను గ్రామపంచాయతీలలో నామినేషన్ ప్రక్రియను సబ్ కలెక్టర్ అమిత్ నారాయన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ఎటువంటి పొరపాటులు జరగకుండా అధికారులు విధులు నిర్వహించాలని నామినేషన్లు ఉపసంహరణ ఎన్నికలు జరిగే వరకూ పటిష్ట బందోబస్తునిగా ఉంచాలని ఎన్నికల్లో రెండు స్థానాలు లోనే వారికి ఎన్నికల నియోజకవర్గంలో ఉంచాలని అధికారులు సూచించారు. వారి వెంట తహసిల్దార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినికి అభినందనలు




ఓదెల డిసెంబర్ 01 (తెలంగాణ పత్రిక )

ఓదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని మేకల భాగ్యలక్ష్మి రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక కావడంతో అభినందించిన ప్రధాన ఉపాధ్యాయురాలు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిని చదువుతోపాటు ఆటల్లో కూడా ఎంతో శ్రద్ధగా ఆడుతూ రాష్ట్రస్థాయికి ఎదగడం చాలా అభినందనీయమని ప్రతి విద్యార్థికి పట్టుదలతో చదివిన ఆటలు ఆడిన ఉన్నత స్థాయికి ఎదగడం పెద్ద కష్టమేమి కాదని దానికి నిదర్శనమే ఈ భాగ్యలక్ష్మి అని అన్నారు ఈ సందర్భంగా పిటి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 2 నుండి 5 తారీఖు వరకు నల్లగొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో భాగ్యలక్ష్మి పాల్గొంటుందని అన్నారు కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిటి రాజేందర్రెడ్డి పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి.

**- నాకులందరూ కలిసికట్టుగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి.**



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 1 ( తెలంగాణ పత్రిక )

డిసెంబర్ నెలలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు తన నివాసంలో సమీక్షా సమావేశం ఏర్పాటుచేసి ఎన్నికలకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. డిసెంబర్ మాసంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులందరూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని ప్రతీ ఒక్క కార్యకర్త సమన్వయంతో కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కష్టపడాలని అలాగే ప్రతిపక్షాలు అవలంబించే తీరును ప్రజలకు ఎప్పటికప్పుడు తెలుపుతూ చైతన్యంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కోసం కట్టుదిట్టంగా పని చేయాలని ఎమ్మెల్యే విజయరమణ రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మరియు మండల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ డైరక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.